ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
బుధవారం 23 ఆగస్టు 2017

పల్లె వైద్యానికి ప్రాణం

ఆర్ఎంపీ, పీఎంపీల సేవలకు గుర్తింపు



- ప్రభుత్వ చట్టబద్ధత నిర్ణయంపై హర్షం
- జిల్లాలో నాలుగు వేలకు పైగా ఆర్ఎంపీ, పీఎంపీలు



అది పల్లెటూరు. అర్ధరాత్రి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైతే.. ఆసుపత్రి వెళ్లే సమయం కూడా ఉండదు. ఆ సమయంలో వెంటనే గుర్తొచ్చేది.. ఆర్ఎంపీ డాక్టర్. ఫోన్ చేయగానే పరుగు పరుగున వచ్చి పేషెంట్ నాడి పట్టి ప్రాథమిక చికిత్స అందించి.. ప్రాణం నిలబెట్టే దేవుడు. పల్లె వైద్యానికి ప్రాణదాత. ఇటువంటి ఆర్ఎంపీ, పీఎంపీల సేవలకు ఇన్నాళ్లకు గుర్తింపు వచ్చింది. మధ్యపేజీల్లో..



సాంత్వన కావాలి !

నర్సుల్లో కొరవడుతున్న అంకితభావం.. అవగాహన లేమితో రోగులకు ప్రాణ సంకటం





ఐదు వేలకు ఆశపడితే..

- కాంట్రాక్టర్ నుంచి లంచం తీసుకున్న నిడదవోలు ఆర్టీసీ డీఎం
- ట్రాప్ చేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు..
- డీఎం ఇంటి వద్ద తనిఖీలు
- ఉద్యోగుల్లో కలకలం

ఆయన హోదా ఆర్టీసీలో డిపో మేనేజర్. కాని.. ఐదు వేల రూపాయల కోసం కక్కుర్తిపడి ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. నిడదవోలు డిపోలో పారిశుధ్య పనుల కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరైనా అవి ఇవ్వాలంటే ఐదు వేలు కావాల్సిందేనని పట్టుబట్టారు. దీంతో ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తే వలపన్ని పట్టుకున్నారు. 7లో

డిపో మేనేజర్ సుబ్బారావు





ఎంత పనిచేశాడు

చెరువు కాపలాదారుడిని హత్య చేసిన మతి స్థిమితం లేని వ్యక్తి

అతను చెరువుకు కాపలా కాసేందుకు రోజూలాగే వెళ్లాడు. కాని తిరిగి రాలేదు. మతిస్థిమితం లేని వ్యక్తి చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. కొవ్వూరు మండలం ఐ.పంగిడిలో మంగళవారం తెల్లవారు జామున స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్‌గా పనిచేస్తున్న ముప్పిడి చిననాగేశ్వరరావు(59)ను మెదడు బయటకి వచ్చేలా కర్రతో కొట్టి చంపేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. స్థానికులు అతన్ని స్తంభానికి కట్టేసి పోలీసులకు అప్పగించారు. - 7లో...



టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ముఖాముఖి తేలుద్దాం

- వచ్చే నెలలో అధికారులతో భేటీ
- సమస్యలకు తక్షణ పరిష్కారం
- గూడెం గొడవ తీరుస్తాం
- అభివృద్ధి, సంక్షేమం మన ధ్యేయం
- టీడీపీ జిల్లా సమన్వయ కమిటీలో మంత్రి ప్రత్తిపాటి

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'జిల్లా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తాజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ముఖాముఖి మాట్లాడుకుందాం. ఇది ఉభయతారకంగా ఉంటుంది. ఎమ్మెల్యేలు సైతం కొన్ని సమస్యలను పరిష్కరించడానికి ఇదే ఒక వేదిక అవుతుంది. వచ్చే నెలలోనే సమన్వయ కమిటీతోపాటు అధికారులతో కూడా భేటీ అవుదాం' అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కొయ్యలగూడెం - మిగతా 15లో..



కార్యకర్తల్లో అసంతృప్తి

కొయ్యలగూడెం : పాలకుల పట్ల కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని ఏలూరు ఎంపీ మాగంటి బాబు అన్నారు. మంగళవారం జరిగిన పోలవరం నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో ఆయన ఆవేదన పూరిత ప్రసంగాన్ని చేశారు. గ్రూపులు చేస్తే అభివృద్ధి ఉండదని, మనలో మనమే విమర్శించుకోవడం వల్ల పార్టీకి నష్టమన్నారు. కార్యకర్తల్లో పార్టీ పట్ల సంతృప్తి ఉన్నప్పటికీ - మిగతా 15లో..

రాత్రి బస ఎక్కడ?

- కదలని జిల్లా అధికారులు
- ఎదురుచూస్తున్న జనం
- పల్లెనిద్రలతో కొన్ని సమస్యలకు ఫుల్‌స్టాప్
- వెళ్లి తీరాల్సిందే : కలెక్టర్ ఆదేశాలు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి): 'పల్లెల్లో రాత్రి బస చేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోండి. పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టండి. కలెక్టర్ సహా అధికారులందరూ విధిగా దీనిని పాటించాలి'

- ఇదీ సీఎం చంద్రబాబు ఆదేశం.

కాని.. జిల్లాలో ఈ ఆదేశాలు ఇంకా అమలులోకి రాలేదు. ఒక నిర్దేశిత ప్రణాళిక ప్రకారం జిల్లా అధికారులంతా ఎంపిక చేసిన గ్రామాల్లో రాత్రి బస చేసి తీరాల్సి ఉంది. తగ్గట్టుగానే ప్రజల్లోనూ ప్రతిస్పందన - మిగతా 15లో..

వ్యర్థంపై ఆర్డీవో ఆగ్రహం

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన ■ నాలుగు రోజుల్లో నివేదికకు ఆదేశం

■16లో..



రూ.100 కోట్లు

- బ్యాంకుల సమ్మెతో నిలిచిన లావాదేవీలు
- డిమాండ్ల పరిష్కారానికి ఉద్యోగుల ధర్నాలు
- జిల్లావ్యాప్తంగా మూతపడిన బ్యాంకులు

ఏలూరులో బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

■3లో..

● ఈ బాలుడు ఎవరో తెలుసా..?



ఏలూరు అర్బన్ : మానసిక వైకల్యంతో పాటు మూగ, చెవిటి బాలుడికి ఏలూరు చైల్డ్‌లైన్ రెస్క్యూ హోమ్‌లో ఆశ్రయం కల్పించారు. ఏలూరు పెద్ద రైల్వేస్టేషన్‌లో సుమారు 12ఏళ్ల వయస్సుగల బాలుడు ఉన్నట్టు సమాచారం అందడంతో మంగళ వారం వారు అక్కడకు వెళ్లారు. బాలుడిని తీసుకొచ్చి రెస్క్యూహోంకు తరలించినట్టు చైల్డ్‌లైన్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ అద్దంకి రాజు, కోఆర్డినేటర్ సిహెచ్ ఆల్‌ఫ్రెడ్ గ్లేవియర్ తెలిపారు.బాలుడి ఆచూకి తెలిస్తే 1098, 08812-221052 నెంబర్‌లో తెలియజేయాలని కోరారు.

● వైకల్యాన్ని జయించి..

కుటుంబానికి చేదోడు వాదోడు..

తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన నందిగం వెంకటలక్ష్మి వైకల్యంతోనే జన్మించింది. తండ్రి చిన్నతనంలోనే కుటుంబాన్ని విడిచి వెళ్లిపోయాడు. తమ్ముడు చిన్నవాడు.. తల్లే పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఈ సమయంలో తల్లి చేయూతతో వెంకటలక్ష్మి బీకాం వరకు చదివింది. కుటుంబానికి తన వంతు సాయపడాలనే ఉద్దేశంతో తాడేపల్లిగూడెంలోని ఓ ఫిల్మ్ ల్యాబ్‌లో ఐదేళ్ల కంప్యూటర్ డిజైన్‌లో శిక్షణ తీసుకుంది. ఫిల్మ్ ల్యాబ్ యాజమాన్యం ఆమెను ల్యాబ్‌లోనే ఉద్యోగం కల్పించారు. దీంతో ఆమె ఇప్పుడు డిజైనర్‌గా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తోంది. కంప్యూటర్‌కు సంబంధించిన ఏ పనైనా వేగంగా చేస్తోంది. వైకల్యాన్ని జయించిన వెంకటలక్ష్మి తోటివారికి మార్గదర్శిగా నిలిచింది.

- తాడేపల్లిగూడెం అర్బన్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

సహస్ర అష్టావధానమే లక్ష్యం..

బులుసు అపర్ణ, అష్టావధాని, శ్రీవెంకటేశ్వర సంస్కృత పాఠశాల ఉపాధ్యాయురాలు, ద్వారకాతిరుమల



110 అష్టావధానాలు, మూడు శతావధానాలు పిన్న వయస్సులో రచించిన బొలుసు అపర్ణ జిల్లాలోనే తొలి మహిళ.. భాషా పద్యం చిరకాలం బతుకుతుందని నమ్మేవారిలో అపర్ణ ఒకరు. గురువు ప్రేరణ, తల్లి దండ్రుల ప్రోత్సాహం అష్టావధానాలు రచించడానికి కారణం.. రామాయణం, భాగవతం, భగవద్గీతల్లో దైవత్వంతో పాటు మానవ విలువలకు సంబంధించి ఎన్నో అంశాలున్నాయంటున్న ద్వారకా తిరుమల వేంకటేశ్వర సంస్కృత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బులుసు అపర్ణతో ముఖాముఖీ..

అష్టావధానం, శతావధానం అంటే ఏమిటి?

ఎనిమిది అంశాలపై ఎనిమిదిమంది ఒకే సమయంలో అడిగిన ప్రశ్నలకు ఏకాగ్రతతో ఆసువుగా పద్యరూపంలో సమాధానం చెప్పడమే అష్టావధానం.. శతావధానం అంటే వంద అంశాలపై వందమంది ఒకే సమయంలో అడిగే ప్రశ్నలకు పద్యరూపంలో సమాధానం చెప్పడం..

వీటి వల్ల ఉపయోగాలేమిటి?

మానవుని మేథస్సుకు అవధానం ఒక తార్కాణం. మన తెలుగు భాషలో విశేష ప్రాచుర్యం పొందిందినదే ఈ అవధానం. తెలుగు భాష అజంత భాషగా ఉండడం వల్ల అజంతభాష అచ్చుతో పూర్తవుతుంది. అంత ప్రాచుర్యం ఉంది. ఇటువంటి ప్రాచుర్యం ఇతర ఏ భాషకూ లేదు. తిరుపతి వేంకట కవులు, తదితరులు అష్టావధానాల ద్వారానే ప్రక్రియలు కొనసాగించారు. ప్రస్తుతం ఆంధ్రా యూనివర్సిటీలో అవధానం ఒక కోర్సుగా ఉంది. దానికి సంబంధించి కొంతమేర అవధానానికి సంబంధించిన విషయాలను అందజేస్తున్నారు..

అష్టావధానాలు రచించడానికి ప్రేరణ ఎవరు?

అష్టవధానం రచించడానికి ధూళిపాల మహాదేవమణి నా గురువు. నా గురువు ప్రేరణతోనే ఈ అష్టావధానాలు రచించా.

ఇప్పటివరకు ఎన్ని రచనలు చేశారు..?

110 అష్టావధానాలు, 3 శతావధానాలు రచించా.. నా లక్ష్యం సహస్ర (వెయ్యి)అవధానమే.. ఆ దిశగా కృషి చేస్తున్నా..

విద్యాభ్యాసం ఎక్కడెక్కడ జరిగింది?

రాజమండ్రి ఆంధ్రా యువత సంస్కృత కళాశాల, పెద్దతిరుపతి రాష్ట్ర సంస్కృత విద్యాపీఠంలో విద్యాభ్యాసం జరిగింది.

అవధానాలపై మీ అభిప్రాయం ఏమిటి?

కళాశాలలో అవధానాన్ని ఒక కోర్సుగా ప్రవేశపెట్టాలని ఆంధ్రాయూనివర్సిటీతో మాట్లాడాను. వీటి వల్ల మానవ మేథస్సు పెంపొందుతుంది.. ఇది ఒక సాధన. నిరంతర కృషి వల్లే వీలవుతుంది.. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలి.

- ద్వారకా తిరుమల

చైనా ఉత్పత్తులతో పర్యావరణ కాలుష్యం..



యువత ఎక్కువగా చైనా ఉత్పత్తులపై మక్కువ పెంచుకుంటోంది. ఇది భారతీయ ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదు. చైనా పరికరాల వినియోగం వల్ల పరోక్షంగా ఆ దేశానికి ఉపకారం చేసినవారమవుతాం. చైనా ఫోన్‌లు, టీవీలు, ఎలక్ట్రానిక్ పరికరాల వల్ల రేడియేషన్ ప్రభావం ఎక్కువవుతోంది.. ముఖ్యంగా చెవి పోటు వచ్చే అవకాశాలు ఎక్కువ.. ఈ ఫోన్‌లు ఎక్కువగా పేలిపోతుంటాయి.. అలాగే చైనా దీపావళి సామగ్రి వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. మేడిన్ చైనా బదులు ఇపుడు యునైటెడ్, రిపబ్లికన్ చైనా అనే పేరుమీద వస్తున్నాయి. వాటిపై యువత దృష్టి పెట్టాలి.

ఎస్.రాకేష్, వైద్యుడు, ఇరగవరం

దేశ ఆర్థికాభివృద్ధికి సహకరించాలి : డీఎస్పీ రవికుమార్



చైనా వస్తువుల బహిష్కరణపై నేను స్పందించలేను.. స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల మన దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.. మన ప్రాంతంలో తయారయ్యే వస్తువులకు ప్రాధాన్యం ఇస్తే దేశ ప్రజలందరికీ ఉపాధి దొరుకుతుంది. పేదరికం దరిచేరదు.. తద్వారా మన కుటుంబాలు ఆర్థికంగా మెరుగ్గా ఉంటాయి. స్వదేశీ వస్తువులను వాడటం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చినవాళ్లం అవుతాం.. ఇప్పటికే అంతరిక్ష రంగాల్లో అగ్రదేశాలతో సమానంగా రాణిస్తున్నాం.. ఇదే స్ఫూర్తితో మనదేశం అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెందే అవకాశం ఎక్కువగా ఉంది. ఆ దిశగా దేశ పౌరులు సహకరించాలి..

- పోలవరం

Y.U.V.A యువ

చైనో..



చైనా వస్తువుల కొనుగోళ్లు వద్దంటూ యువతలో వ్యతిరేకత - ఆ దిశగా ప్రయత్నాలు - నాణ్యమైన వస్తువులే మేలంటూ కొత్త ఆలోచన

భారత దేశ సరిహద్దులో చైనా సైన్యాన్ని మోహరించి యుద్ధానికి కాలుదువ్వుతున్న తరుణంలో అందరిలోనూ ఇదే అంశం చర్చకొస్తోంది. ఏటా వేల కోట్ల రూపాయల విలువైన చైనా వస్తువులను మనం దిగుమతి చేసుకుంటున్నాం. ఇటు వంటి తరుణంలో చైనా యుద్ధానికి సిద్ధపడటం ఏమిటన్న ప్రశ్న ప్రతి ఒక్కరిలోనూ వ్యక్తమవుతోంది. అంతర్జాతీయ వ్యాపార ఒప్పందం మేరకు మనం చైనా వస్తువులను దిగుమతి చేసుకుంటున్నాం. సుమారు 200రకాల ఎలక్ట్రానిక్ వస్తువులు దిగుమతి అవుతున్నాయి.. నాణ్యత మాట ఎలా ఉన్నా అత్యాధునిక టెక్నాలజీతో తక్కువ ధరకు ఆకర్షణీయంగా ఉండటంతో పిల్లల ఆటబొమ్మల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే వస్తువులను తయారు చేస్తోంది.. చైనా ఆహార పదార్థాలు సైతం ఇప్పుడు మార్కెట్లో లభిస్తున్నాయి. ఇప్పటికే వివిధ రకాల పండ్లను ఆ దేశం నుంచి పెద్దఎత్తున దిగుమతి అవుతున్నాయి. ఇంత మార్కెట్ ఉన్న తరుణంలో మనతో యుద్ధానికి సిద్ధపడుతున్న చైనా వస్తువులను కొనుగోలు చేయవద్దనేది పౌరుల్లో వచ్చిన కొత్త ఆలోచన. ఇప్పటికే బీహార్ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. చైనా ఉత్పత్తులను అమ్మిని వారికి రూ.2వేలు, కొన్నవారికి రూ.1000 జరిమానా ప్రకటించింది. పాకిస్థాన్ లాంటి తీవ్రవాద దేశానికి చైనా మద్దతు ఇస్తున్న పరిస్థితుల్లో బీహార్ రాష్ట్రం కోర్టు ఇటువంటి గొప్ప నిర్ణయం తీసుకోవడంతో అందరిలో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి నోట చైనా వస్తువుల నిషేధం మాట వినపడుతోంది. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత, మేధావుల్లో మనస్సులో మాటలు ఇలా ఉన్నాయి..

- భీమవరం

స్వదేశీ వస్తువులే వాడాలి : ఆర్డీవో బి.శ్రీనివాసరావు

స్వదేశీ వస్తువుల వినియోగం వల్ల దేశ సంపద పెరుగుతుంది. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంపొందుతాయి. ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ప్రపంచ దేశాల్లో భారత దేశానిదే అతి పెద్ద మార్కెట్. జనాభా ఎక్కువ కావడంతో అన్ని దేశాలు ఇటువైపే చూస్తున్నాయి. ఈ సందర్భంలో దేశీయ వస్తువుల వినియోగం వల్ల స్థానికంగా ఉన్న వనరుల వినియోగం పెరిగి సంపద సృష్టించబడుతుంది.. అందుకే దేశ పౌరులు స్వదేశీ వస్తువులనే వినియోగించాలి..

- కొవ్వూరు

నిరుద్యోగ సమస్య పెరిగింది : బాలం గణేష్



చైనా వస్తువులను దిగుమతి చేసుకోవడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగింది. మన దేశంలో ఆ వస్తువులు ఉత్పత్తి చేస్తే యువతకు పని దొరుకుతుంది. అందుకే చైనా వస్తువుల నిషేధించాలి.

దేశీయ వస్తువులనే వాడాలి : ఉషారాణి



చైనా లాభం పొందుతూ తిరిగి మన పైనే కుట్రపూరితంగా వ్యవహరించడం దారుణం. దీనిని గమనించి యువత చైనా ఉత్పత్తుల బదులు స్వదేశీ వస్తువులనే వినియోగించాలి.

చైనా వస్తువులను నిషేధించండి..

వి.హరికృష్ణ, స్వదేశీ జాగరణ్ మంచ్ జిల్లా కో కన్వీనర్



చైనా దేశం మన ద్వారా లబ్ధిపొందుతూనే మరో వైపు నష్టం కలిగిస్తోంది. భారత్‌ను మార్కెట్‌గా చేసుకుని సొమ్ము చేసుకుంటోంది. అంతర్జాతీయ ఒప్పందాల్లో భాగంగా ఇక్కడ చైనా వస్తువులను అమ్ముకుంటోంది. దీనిని ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలంటే చైనా వస్తువులను నిషేధించాల్సిందే.

విద్యార్థులు, యువత ఆలోచించాలి

కె.అనూరాధ, ప్రిన్సిపాల్, బ్లూమ్ హైస్కూల్

ప్రతి ఇంటికీ చైనా వస్తువులు చేరుతున్నాయి. విద్యార్థులు, యువకుల్లో ఈ వస్తువుల పట్ల మోజు పెరిగింది. ఇప్పుడు ఆ దేశం మనపైనే కాలు దువ్వుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో యువత ఆలోచించి అందరిలో మార్పు తెస్తే నిషేధించవచ్చు. కాబట్టి విద్యార్థులు తల్లిదండ్రుల్లో చైనా వస్తువులపై అవగాహన కల్పించాలి.

నాణ్యమైనవే వాడాలి : ప్రాజెక్టు ఈఈ రత్నకుమార్

అగ్రదేశాలతో సమానంగా భారత్ కూడా నాణ్యమైన వస్తువులను తయారు చేయాలి. విదేశీ వస్తువులను బహిరంగంగా బహిష్కరిస్తే పొరుగు దేశాల్లో కూడా మన వస్తువులను బహిష్కరించే అవకాశం ఉంది. నాణ్యమైన వాటిని పొరుగుదేశాలకు ఎగుమతి చేసేలా మనం మరింత బలపడాలి.

చైనాకు వ్యతిరేకమే : బి.శిరీష



దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా చైనా ప్రవర్తిస్తోంది. ఆ దేశానికి మేమంతా వ్యతిరేకమే. ఇక ఆ దేశ వస్తువులను కొనుగోలు చేయం. విద్యార్థులంతా చైనా వస్తువుల నిషేధంపై అవగాహన కల్పించాలి..

స్వచ్ఛందంగా బహిష్కరిస్తాం : పవన్‌కుమార్



చైనా వస్తువుల వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోంది. యువత గ్రహించి చైనా ఉత్పత్తుల వినియోగాన్ని నిషేధించాలి. మేమందరం స్వచ్ఛందంగా చైనా వస్తువులను బహిష్కరిస్తాం.

యువతలో మార్పు రావాలి

జుత్తిగ శిరోమణి, ఎంబీఏ, పెన్నాడ



చైనా మనకు ప్రమాదకరంగా మారింది. ఆ దేశ వస్తువులను ఇబ్బడిముబ్బడిగా మన దేశంలో విక్రయిస్తూనే ఎదురుతిరుగుతోంది.. ఆకర్షణీయమైన వస్తువులు, టెక్నాలజీ వాడటం వల్ల యువత ఆకర్షణకు గురవుతోంది. ఇప్పుడు ఆ వస్తువులను నిలుపుదల చేయడం ద్వారా ఆ దేశం మన పై దాడికి రాకుండా బుద్ధి చెప్పే అవకాశం ఉంది. కాబట్టి యువతలో చైనా వస్తువుల కొనుగోళ్లను వ్యతిరేకించాలి.

మూతపడిన బ్యాంకులు

◆ ఉద్యోగుల సమ్మె ◆ జిల్లాలో నిలిచిపోయిన రూ.100 కోట్ల లావాదేవీలు ◆ ఖాతాదార్లకు తప్పనితిప్పలు

ఏలూరు సిటీ: జిల్లాలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె విజయవంతమైంది. బ్యాంకు ఉద్యోగుల దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా యుఎఫ్‌బియు ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని యూనియన్ల బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మె చేశారు. జిల్లాలో రూ.100 కోట్లపైగా లావాదేవీలు నిలిచిపోయాయి. జిల్లాలో 41 బ్యాంకులకు 605 శాఖలు ఉండగా, కొన్ని ప్రైవేటు బ్యాంకులు మినహా అన్ని బ్యాంకుల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనం విరమించాలని, కార్పొరేట్ బాకీలను రద్దు చేయవద్దని, కార్పొరేట్ బాకీల భారాన్ని ఖాతాదారులపై రుద్దవద్దని, పెద్దనోట్ల రద్దు, కొన్ని పథకాల ఖర్చును ప్రభుత్వం బ్యాంకులకు ఇవ్వాలని, గ్రాడ్యుటీ, పెన్షన్ రిక్రూట్‌మెంట్, తదితర సమస్యలు పరిష్కరించాలని బ్యాంక్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక సంస్కరణలను నిరసిస్తూ ప్రభుత్వరంగ బ్యాంకుల ఉనికిని కాపాడేందుకు సమ్మె నిర్వహించినట్లు బ్యాంకు ఉద్యోగులు తెలిపారు. ప్రభుత్వరంగ బ్యాంకులను నిర్వీర్యంచేసి వాటిని ప్రైవేటీకరించేందుకే ప్రభుత్వం సంస్కరణలను చేపట్టిందని ఉద్యోగుల సంఘం నాయకులు విమర్శించారు. బ్యాంకు పీఎస్‌బీల మొండిబకాయిలకు బ్యాంకుల అధికారులు, సిబ్బంది బాధ్యులుకారని పేర్కొన్నారు. మొండిబకాయిల వసూళ్లకు పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, ఎఫ్ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రస్తుతం సజావుగా నడుస్తున్న బ్యాంకింగ్ రంగం కార్పొరేట్ కంపెనీల నుంచి రావాల్సిన బాకీల భారంతో కుదేలవుతుందని వారు పేర్కొన్నారు.



ఏలూరులో మూతపడిన ఎస్‌బీఐ ప్రధాన శాఖ

ర్యాలీ, ధర్నాలు

ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం, తణుకు, జంగారెడ్డిగూడెం, తదితర ప్రాంతాల్లో బ్యాంకు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ర్యాలీ, ధర్నాలు చేపట్టారు. యుఎఫ్‌బియు కన్వీనర్ కాలే శ్రీనివాసరావు, ఎస్‌బీఐ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎన్.జోషి, నాయకులు తిలక్, జె.పి.మధుబాబు, పవన్, తదితరులు పాల్గొన్నారు. సమ్మెకు సీఐటీయూ, ఏఐటీయూసీ, సీపీఐ మద్దతు ప్రకటించాయి.

నిలిచిపోయిన లావాదేవీలు

బ్యాంకు ఉద్యోగుల సమ్మె వల్ల జిల్లావ్యాప్తంగా 100 కోట్ల రూపాయలకు పైగా లావాదేవీలు నిలిచిపోయాయని బ్యాంకు ఉన్నతాధికారులే చెబుతున్నారు. 41 బ్యాంకులకు సంబంధించి జిల్లాలో 605 బ్యాంకు శాఖలు ఉన్నాయి. కొన్ని ప్రైవేటు బ్యాంకులు మినహాయిస్తే మెజార్టీ బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు.

ఖాతాదారులకు తిప్పలు

ఖాతాదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికే ఈ నెలలో 12 నుంచి 15 వరకు వరస సెలవులతో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ఉద్యోగుల సమ్మెతో మంగళవారం బ్యాంకు కార్యకలాపాలు నిలిచిపోగా 25, 26, 27 (వినాయకచవితి, 4వ శనివారం, ఆదివారం) మళ్ళీ సెలవులు రావడంతో ఖాతాదారులకు మరిన్ని కష్టాలు తప్పవు. వరుస సెలవుల కారణంగా ఏటీఎంల్లో కూడా నగదు నిండుకుంటోంది. ఇది వ్యవసాయ సీజన్ కావడంతో బ్యాంకు రుణాల కోసం రైతులు, కౌలు రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే వారికి పూర్తిస్థాయిలో రుణాలు అందకపోవడం, దీనికితోడు బ్యాంకులకు సెలవులు రావడంతో పంట పెట్టుబడులకు కష్టతరంగా ఉందని పలువురు రైతులు వాపోతున్నారు.



ర్యాలీలో పాల్గొన్న డీఈవో, ఓపెన్‌స్కూల్స్ రాష్ట్ర, జిల్లా కోఆర్డినేటర్లు

సార్వత్రిక టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు పెంచండి

ఏలూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీవోఎస్ఎస్) దూరవిద్యావిధానం కేంద్రాల ఏఐ కోఆర్డినేటర్లకు మంగళవారం ఒక్కరోజు పునశ్చరణ, శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. డీఈవో ఆర్ఎస్.గంగాభవాని మాట్లాడుతూ దూరవిద్యా విధానం ద్వారా ఇంటర్, టెన్త్ ప్రవేశానికి ఈ నెల 31 వరకు అవకాశం ఉందన్నారు. గత ఏడాది కంటే అడ్మిషన్లు ఎక్కువ చేయడానికి ఏఐ కోఆర్డినేటర్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. స్టడీసెంటర్లలో తరగతులు నిర్వహించాలని సూచించారు. ఏపీవోఎస్ఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ అడ్మిషన్ల విధివిధానాలను వివరించారు. ముఖ్యంగా మధ్యలో చదువు మానేసినవారికి దూరవిద్య వల్ల ప్రయోజనాలు ఉంటాయన్నారు. జిల్లా కోఆర్డినేటర్ డి.పుష్పావతి మాట్లాడుతూ దూరవిద్య వల్ల అనేకమంది విద్యను అభ్యసించి ఉద్యోగ నియామకాలతోపాటు, పలువురు పదోన్నతులు కూడా పొందారని వివరించారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి దూరవిద్యావిధానం తోడ్పాటును ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా అందరికీ విద్య-అందరికోసం విద్య నినాదంతో డీఈవో కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు.

రేపు ప్రైవేటు విద్యాసంస్థల బంద్

ఏలూరు అర్బన్: విద్యార్థి నాయకుల దాడికి నిరసనగా గురువారం రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థల బంద్ పాటించాలని అపుస్మా నిర్ణయించింది. ప్రైవేటు పాఠశాలల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని ఆంధ్రప్రదేశ్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోనేరు సురేష్‌బాబు, ఇఎస్‌సిహెచ్ శ్రీనివాస్, కోశాధికారి జి.బుల్లబ్బాయ్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు పలు సందర్భాల్లో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని, వారిని ప్రభుత్వమే కట్టడి చేయాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలకు చర్యలు చేపట్టాలని అపుస్మా తీర్మానించిందన్నారు. కర్నూలు జిల్లాలో విద్యాసంస్థల అధిపతులపై విద్యార్థిసంఘాల పేరిట ముసుగు ధరించి చేసిన దాడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా కామేష్

ఏలూరు అర్బన్: అఖిలభారత బ్రాహ్మణ ఫెడరేషన్ యువజన విభాగం జాతీయ ఉపాధ్యక్షుడిగా సూరంపూడి కామేష్ ఎన్నికయ్యారు. హరిద్వార్ (ఉత్తరాఖండ్)లో రెండురోజులపాటు జరిగిన జాతీయ సదస్సు వివరాలను, జాతీయ కార్యవర్గ వివరాలను మంగళవారం ఇక్కడ పత్రికలకు విడుదల చేశాయి. కామేష్ మాట్లాడుతూ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా అందరిని కలుపుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

ఏలూరు టూటౌన్: అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో అగ్రిగోల్డ్ పరివార్ ఏజెంట్ల అసోసియేషన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ ఎనిమిది రాష్ట్రాలకు చెందిన 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు 7,600 కోట్ల రూపాయలు నష్టపోయారన్నారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం ఈ మొత్తాన్ని డిపాజిట్‌లుగా స్వీకరించి సంస్థ దివాళా తీసినట్టు ప్రకటించారన్నారు. బాధితులకు న్యాయం చేయాలన్నారు.


రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భాస్కర్, ఎస్పీ రవిప్రకాష్

ఇసుక ధరల నియంత్రణ : కలెక్టర్ భాస్కర్

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఇష్టానుసారం ఇసుకను అధిక ధలకు విక్రయించేవారిపై కఠిన చర్యలు చేపడతామని కలెక్టర్ కె.భాస్కర్ హెచ్చరించారు. కలెక్టరేట్‌లో మంగళవారం పోలీస్, మైనింగ్, రవాణా, పంచాయతీ, తదితర శాఖాధికారులతో ఇసుక ధరలపై సమీక్షించారు. జిల్లాలో ఎనిమిది ప్రధాన ప్రాంతాలకు ఆయా ర్యాంపుల నుంచి ఇసుక రవాణాకు ధరలు నిర్దేశించామని, వాటికి రెట్టింపు ధరలతో వినియోగదారులకు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకన్నా అధికంగా విక్రయించే వారిపై వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. వారిని ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు యూనిట్లు ఇసుక రవాణాకు ర్యాంపు నుంచి ఏలూరుకు 5,200, భీమవరానికి 4,400, జంగారెడ్డిగూడెంకు 4,400, చింతలపూడికి 5,200, తణుకు, నల్లజర్ల, తాడేపల్లిగూడెం ప్రాంతాలకు మూడు వేలు, హనుమాన్‌జంక్షన్ వరకు 5,400 రూపాయలు నిర్దేశించామన్నారు. దీనికంటె అధిక ధరలకు రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతీరోజూ విజిలెన్స్, మైనింగ్, ఆయా నిర్మాణ సంస్థల నుంచి ఇసుక రవాణా ధరలను సేకరించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ఆరు మైనింగ్ ప్లాన్‌లు రూపొందించాలని మైనింగ్ శాఖ ఎడిని కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ఏలూరు క్రైం: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ భాస్కర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో ఎస్పీ ఎం.రవిప్రకాష్‌తో కలిసి ఆర్‌అండ్ బి, రవాణా, పంచాయతీరాజ్, పోలీస్, జాతీయ రహదారుల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేయాలని రవాణా, పోలీస్ అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిపై 45 బ్లాక్ స్పాట్స్, 204 పాట్ హోల్స్‌ను గుర్తించామని అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

గుండుగొలను నుంచి కొవ్వూరు వైపు భారీ వాహనాలు రాకపోకలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారిపై అవసరమైన ప్రాంతాల్లో లేజర్ గన్స్‌తో కెమెరాలను ఏర్పాటు చేసి అతివేగంగా వెళ్ళే వాహనాలను గుర్తించి అపరాధ రుసుం విధించాలన్నారు. జాతీయ రహదారుల్లో రంబెల్ స్ట్రిప్స్, స్టడ్స్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ రవిప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి రోడ్డు ప్రమాదాలు లేని జిల్లాగా పశ్చిమను ఉంచేందుకు సంబంధిత అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేయడంతోపాటు కోర్టుకు హాజరుపరుస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఉప రవాణా కమిషనర్ సత్యనారాయణ మూర్తి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఎస్‌ఈలు నిర్మల, మాణిక్యం, ట్రాఫిక్ డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటేశ్వరి, డీఈవో గంగాభవాని, ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్లు వై.శ్రీనివాసచౌదరి, డాక్టర్ కె.శ్రీనివాసులు, జాతీయ రహదారి అధికారులు వెంకట రామారావు, జె.వెంకటరత్నం, ఎంఎస్.చింతయ్య, మునిసిపల్ కమిషనర్లు వై.సాయిశ్రీకాంత్, నాగ నరసింహారావు, బి.వి.రమణ, వెంకటేశ్వరరావు, సి.హెచ్.శేఖర్, బి.నరసింహరావు, నిమ్మలగడ్డ బాలాజీ పాల్గొన్నారు.

కార్యసిద్ధి హనుమాన్‌కు ప్రత్యేక పూజలు

ఏలూరు రూరల్: దొండపాడు దత్తనాథ క్షేత్రంలో కార్యసిద్ధి హనుమాన్‌కు మంగళవారం తమలపాకుల పూజ, సప్తవర్ణ పుష్పాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, భక్తులచే 108సార్లు హనుమాన్‌చాలీసా పారాయణ చేశారు. తమలపాకులు, గంధ సింధూరంతో విశేష అర్చనలు చేశారు. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి దివ్య నీరాజనాలు సమర్పించారు.



విశేష అలంకారంలో కార్యసిద్ధి హనుమాన్

నగరంలో చవితి సందడి

◆ భారీ విగ్రహాల ఏర్పాటు ◆ మట్టి ప్రతిమలకే ప్రాధాన్యం ◆ స్వచ్ఛంద సంస్థల ప్రచారం

ఏలూరు రూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పేరయ్య కోనేరులో గణేష్ ఉత్సవ కమిటీ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. దీనిలో భాగంగా 22 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహాన్ని తయారు చేయించారు. దీంతోపాటుగా క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామి, రాధాకృష్ణుల మట్టి విగ్రహాలను కూడా అద్భుతంగా తయారు చేయించారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మట్టి విగ్రహాన్ని తయారు చేయించి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 25 నుండి గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

24న గణపతి మట్టి ప్రతిమలు పంపిణీ

పర్యావరణ పరిరక్షణకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 24న సెయింట్ థెరిస్సా డిగ్రీ కళాశాల వద్ద గణపతి మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్టు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి కె.జయశ్రీ, డి.హేమసుందర్ తెలిపారు. పర్యావరణహితులు, భక్తులు ప్రతిమలను తీసుకువెళ్ళాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. జిల్లా మర్చంట్ చాంబర్, చామర్తి కృష్ణారావు, సూర్యగ్రూపు సౌజన్యంతో వినాయకచవితి పురస్కరించుకుని అగ్రహారంలోని మర్చంట్ చాంబర్ విశ్వనాథ భర్తియా కళ్యాణ మండపం వద్ద ఐదు వేలు గణేష్ ప్రతిమలు, వెయ్యి తులసి మొక్కలు, వెయ్యి పూల మొక్కలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు అధ్యక్షుడు నేరెళ్ళ రాజేంద్ర తెలిపారు.

విద్యార్థుల ర్యాలీ

పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలకు పూజలు చేయాలని టీచర్స్ ఎమ్మెల్సీ రాము సూర్యారావు పిలుపునిచ్చారు. బ్రాహ్మణ కార్పొరేషన్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మైలవరపు గురుశర్మ ఆధ్వర్యంలో 13వ డివిజన్‌లో మంగళవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ ఆయన మాట్లాడుతూ స్వచమైన మట్టితో తయారుచేసిన గణేష్ ప్రతిమలను పూజించాలని కోరారు. కార్యక్రమంలో ఆ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ రామచంద్రకిషోర్, అన్నాప్రగడ భాస్కరరావు, రాజేష్, రమాదేవి, అంజన పాల్గొన్నారు.



మట్టి అభయాంజనేయుడు, 22 అడుగుల మట్టి గణపతి

మూతపడిన బ్యాంకులు



ఆందోళన నిర్వహిస్తున్న బ్యాంకు ఉద్యోగులు

ఏలూరు రూరల్: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్(యుఎఫ్‌డియు) పిలుపులో భాగంగా ఏలూరులో జాతీయ బ్యాంకుల ఉద్యోగులు, అధికారులు మంగళవారం సమ్మె నిర్వహించారు. బ్యాంకుల ప్రైవేటీకరణను నిరసిస్తూ, బ్యాంకుల్లో పేరుకుపోయిన మొండి బకాయిలు వసూలుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. రామచంద్రరావుపేట ఆంధ్రాబ్యాంకులో ఆందోళన నిర్వహించి నినాదాలు చేశారు. ఏలూరు బ్యాంక్ ఎంప్లాయిస్ కో-ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, యూఎఫ్‌డీయూ నాయకుడు జోషి మాట్లాడుతూ ఎన్‌డీఏ ప్రభుత్వం బ్యాంకుల విలీనానికి పూనుకుంటుందని, బ్యాంకింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీపీఐ నాయకులు మద్దతు తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి వెంకటేశ్వరరావు, కె.కృష్ణమాచార్యులు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ వలన పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. దానిని విచ్ఛిన్నం చేయడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు మధుబాబు, కె.బి.జి.తిలక్, అర్జునుడు, విశ్వేశ్వరరావు, శంకరరావు, ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు. తొలుత బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించి ర్యాలీగా స్థానిక నరసింహారావుపేటలోని ఎస్‌బీఐ వద్దకు చేరుకుని నిరసన తెలియజేశారు.

జీఎస్టీతో వ్యాపారులకు మేలు



సదస్సులో ప్రసంగిస్తున్న ఆడిటర్ శ్రీకాంత్

ఏలూరు రూరల్: జీఎస్టీ వలన వ్యాపారులకు మేలు జరుగుతుందని, అపోహలు విడనాడి జీఎస్టీ విధానాన్ని స్వాగతించాలని ప్రముఖ ఆడిటర్ గురజాడ శ్రీకాంత్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ ఒకే పన్ను విధానం అమలు వలన మంచి ఫలితాలు చేకూరుతాయన్నారు. మారుతున్న వ్యాపారాలకు అనుగుణంగా ఒకే పన్ను విధానం అమలు చేయడం వలన వినియోగదారులు ఇబ్బంది పడకుండా, పన్ను భారం లేకుండా స్వేచ్ఛగా కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకోగలుగుతారన్నారు. క్లబ్ సభ్యుడు గోపీనాథ్ మాట్లాడుతూ జీఎస్టీ వలన వ్యాపారుల్లోనే కాకుండా, సామాన్యుల్లోను అనుమానాలున్నాయన్నారు. అవగాహన సదస్సుల వలన జీఎస్టీపై వాస్తవాన్ని తెలుసుకుని మరోమారు పన్ను దోపిడీకి గురికాకుండా వీలు కలుగుతుందన్నారు. పీవీవీ.మంగాకుమారి, లయన్స్ అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి నాగసాయిబాబు, సురేష్, జోన్ ఛైర్‌పర్సన్ విజయ్, క్లబ్ సభ్యులు మల్లికార్జునరావు, వి.సత్యనారాయణ, కుటుంబరావు, లక్ష్మణరావు, చిరంజీవి, ఆనంద్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ దాడులు : తొమ్మిది మంది అరెస్ట్

ఏలూరు క్రైం: మద్యం అక్రమంగా విక్రయిస్తున్న తొమ్మిది మందిని అరెస్టు చేసినట్టు ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ వై.బి.భాస్కరరావు తెలిపారు. ఎక్సైజ్‌శాఖ అధికారులతో మండల, గ్రామ కమిటీలు కూడా నియమించి నిఘా ఏర్పాటు చేశామన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలు, తయారీకి అవసమైన ముడి పదార్థాలు విక్రయించేవారిపై కూడా నిఘా ఏర్పాటు చేశామన్నారు. మద్యం అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వేలేరుపాడుకు చెందిన ఊకా సీతారాములు, ఏలూరు సమీపంలోని కొత్త ముప్పర్రుకు చెందిన మట్టా శ్రీనివాసరావు, ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతానికి చెందిన పిల్లా లక్ష్మణరావు, ఏలూరు రూరల్ మండలం పాలగూడెంకు చెందిన వీరవల్లి జోగేశ్వరరావు, చింతలపూడి మండలంలోని పతంగులగూడెంకు చెందిన బానావతి లక్ష్మి, మల్లికుంటకు చెందిన వేముల ధర్మరాజు, జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కన్నాపురానికి చెందిన యడ్ల మోజేసు, తాడేపల్లిగూడెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురానికి చెందిన ఉలుసు రామకృష్ణ, పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పొంజేటి కేశవరావులను అరెస్టు చేశారు. వారు అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా వారిని ఎక్సైజ్ అధికారులు దాడిచేసి 160 లీటర్ల మద్యం, 16 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నారు. రెండు లీట్ల నాటుసారా, 50 లీటర్ల బెల్లపు ఊట స్వాధీనం చేసుకున్నారు.

మందు బాబులకు జరిమానా

మద్యం తాగి వాహనాలు నడిపిన వారిని కోర్టుకు హాజరుపర్చగా వారికి కోర్టు జరిమానా విధించింది. ఏలూరు నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో త్రీటౌన్ ఎస్‌ఐ ఎ.పైడిబాబు తన సిబ్బందితో ఏలూరు కొత్తబస్టాండ్ వద్ద ఈనెల 21న అర్ధరాత్రి డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన 12 మందిని అరెస్టు చేశారు. వారిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

డాక్టర్ సలహా



వర్షాకాలం గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి

ఎం.పద్మ, చీఫ్ గైనకాలజిస్ట్, జిల్లా ఆస్పత్రి

‘ వర్షాకాలంలో గర్భిణులు, బాలింతలు జాగ్రత్తలు పాటించాలి. కాచిన నీరు తాగాలి. వేడి పదార్థాలను తీసుకోవాలి. గర్భిణులు మొదటి మూడు నెలలు ఎంత జాగ్రత్తగా ఉంటారో ఆఖరు మూడు నెలల్లో కూడా అంతే జాగ్రత్తలు తీసుకోవాలి. నిల్వ పదార్థాలు తినడం వలన గ్యాస్ సమస్య వచ్చే ప్రమాదం ఉంది. క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి మందులను వాడాలి. బాలింతలు కూడా వైద్యులు సూచించిన జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలం ఇన్ఫెక్షన్స్, వైరల్ ఫీవర్స్ వచ్చే ప్రమాదం ఉంది. జాగ్రత్తలతోనే దూరం చేయవచ్చు. ’

● ఏలూరు క్రైం

ఏబీవీపీ సభ్యత్వ నమోదు

ఏలూరు అర్బన్: అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) సభ్యత్వ నమోదు కార్యక్రమం సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగింది. సంఘ కార్యదర్శి ఎ.శ్రీకాంత్ మాట్లాడుతూ ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 1949 జూలై 9న ప్రారంభమైన ఏబీవీపీ నేడు దేశవ్యాప్తంగా 35 లక్షల మందికి పైగా సభ్యత్వం కలిగి ఉందన్నారు. విద్యారంగ సమస్యలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో జాతీయ భావాలు పెంపొందించే విధంగా తమ సంఘం కృషి చేస్తుందన్నారు. రక్తదాన శిబిరాలు, ఉచిత మోడల్‌టెస్టులు, ఉచిత శిక్షణ తరగతులు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపీనాథ్, సాయి, సుమంత్, శ్రీధర్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు రూరల్: ప్రభుత్వ రుణాలు పొందిన లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు రుణ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. చాటపర్రు సిండికేట్ బ్యాంకు మేనేజర్, ఎంపీటీసీ ఆళ్ళ మోహన్‌రావు పాల్గొన్నారు.

ఆంజనేయుడికి తమలపాకు పూజలు

ఏలూరు రూరల్: ఇంటర్నేషనల్ వాసవీ వనిత క్లబ్ నగరశాఖ అధ్యక్షురాలు కొణిజేటి రమాదేవి ఆధ్వర్యంలో మంగళ వారం ఆంజనేయ స్వామికి తమలపాకుల పూజలు, 108సార్లు హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కాశీ అన్నపూర్ణ, ట్రెజరర్ ప్రసన్న, మోతే త్రిపుర సుందరి, కనిగొళ్ళ కస్తూరి, నంబూరి సులోచన, వనిత సభ్యులు పాల్గొన్నారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

26న హ్యాండ్ బాల్ జట్టు ఎంపికలు

ఏలూరు రూరల్: జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలుర జట్టు ఎంపిక ఈనెల 26న తాడేపల్లిగూడెంలో నిర్వహిస్తున్నట్టు అధ్యక్ష, కార్యదర్శులు పీఆర్‌ఎం.లెనిన్, టి.కొండలరావు తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 2002 జనవరి 1 తరువాత పుట్టినవారై ఉండాలన్నారు. ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఫ్యాన్సీ నంబర్ల వేలం

బీఎస్ఎన్ఎల్ ప్రీమియం (ఫ్యాన్సీ) మొబైల్ నెంబర్ల కోసం ఈనెల 23 నుంచి 31 వరకు 36వ విడత వేలం నిర్వహించనున్నట్టు ఆ శాఖ అధికారి కె.ఎస్.వరప్రసాద్ తెలిపారు. వివరాలకు సమీప కస్టమర్ సరీస్ సెంటర్‌లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల రక్తదానం

ఏలూరు అర్బన్: తంగెళ్ళమూడిలోని నోవా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రభుత్వ బ్లడ్‌బ్యాంకులో స్వచ్ఛంద రక్తదానం చేశారు. నోవా విద్యాసంస్థల వ్యవస్థాపక కార్యదర్శి ముత్తంశెట్టి కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ ఎస్.రవిధర్మరాజు, వైస్ ప్రిన్సిపాల్ పి.వి.సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో తనిఖీలు

డివిజన్ పరిధిలోని పలు హైస్కూళ్లలో డీవైఈవో డి.ఉదయకుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముండూరు, తడికలపూడి, ఆడమిల్లి, కామవరపుకోటలలోని జడ్పీ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, మధ్యాహ్న భోజన పథకం అమలు, ఆట స్థలాలు, కిచెన్ గార్డెన్లను తనిఖీ చేశారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో మంగళవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	42-00
వంగ	20-00
బెండ	18-00
మిర్చి	18-00
కాకర	16-00
బీర	16-00
క్యాబేజి	20-00
క్యారెట్	32-00
దొండ	20-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	12-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	30-00
గోరుచిక్కుడు	20-00
చామదుంపలు	18-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	22-00
బీట్‌రూట్	26-00
కీరదోస	24-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	72-00
పెసరపప్పు	74-00
చింతపండు	100-00
ఆయిల్	60-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ	: 99854 01668
ఏలూరు అర్బన్	: 9848220735
ఏలూరు క్రైం	: 9848238482
ఏలూరు రూరల్	: 9441556656
ఏలూరు టూటౌన్	: 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయిలెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	ఆనందోబ్రహ్మ
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం

పిల్లల భవిష్యత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి : జడ్జి శైలజ

ఏలూరు క్రైం: పిల్లల భవిష్యత్‌కు తల్లిదండ్రులు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శైలజ అన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రి ఆవరణలో సఖి కౌన్సిలింగ్ సెంటర్‌ను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. లీగల్ కౌన్సిలర్ వీరరాఘవమ్మ, సోషల్ కౌన్సిలర్ దాసరి రాధ నుంచి వివరాలు తెలుసుకున్నారు. కౌన్సెలింగ్‌కు వచ్చిన పలువురు భార్యభర్తలు, వారి పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ ఇంట్లో సమస్యలు తలెత్తినప్పుడు మగవారు ఇల్లు విడిచిపోవడం, ఆడవారు ఏడవడంతోనే కాలం గడిపేస్తున్నారని, పిల్లల భవిష్యత్ చీకటిమయం అవుతుందని గుర్తెరగకపోవడం దారుణమన్నారు. పిల్లల కోసమైనా కోపాన్ని తగ్గించుకుని ప్రేమ, ఆప్యాయలతో కలిసి జీవించాలని సూచించారు. ఒకరికి కోపం వచ్చినప్పుడు మరొకరు తగ్గి ఉండాలన్నారు. భార్యభర్తలు కలిసి ఉండలేకపోతే విడిపోయి అయినా జీవించాలే తప్ప తరచూ గొడవలు పడుతూ వారితోపాటు పిల్లలను కూడా కౌన్సెలింగ్ సెంటర్లు, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పడం మంచిపద్ధతికాదన్నారు.

మహిళల రక్షణ చట్టం 2005లో ప్రవేశపెట్టారని, ఈ చట్టాన్ని సవ్యంగా వినియోగించుకున్నప్పుడే ప్రతీ ఒక్కరికి గౌరవం ఉంటుందన్నారు. ఒకే కుటుంబంలో భార్య ఒక మతం, భర్త ఒక మతం ఉన్నప్పటికి దానిని అడ్డం పెట్టుకుని వారు కలహాలు పెంచుకుని విడిపోవడం భావ్యంకాదన్నారు. కౌన్సిలింగ్ సెంటర్‌లో పలు కేసుల వివరాలను జడ్జి శైలజ అడిగి తెలుసుకున్నారు. లీగల్ కౌన్సిలర్ వీరరాఘవమ్మ, సోషల్ కౌన్సిలర్ దాసరి రాధ మాట్లాడుతూ కౌన్సిలింగ్ సెంటర్‌కు వస్తున్న ఫిర్యాదులపై వెంటనే స్పందించి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి వారిలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. కౌన్సిలింగ్ సెంటర్‌లో సఖ్యతకాని కేసులను తిరిగి పోలీస్‌స్టేషన్లకు పంపిస్తున్నామని సూచించారు. కౌన్సిలింగ్ సెంటర్ పనితీరుపై జడ్జి శైలజ సంతృప్తి వ్యక్తం చేశారు. జడ్జితోపాటు న్యాయవాదులు చోడే శ్రీనివాసరావు, పుచ్చల వెంకట్ పాల్గొన్నారు.



చిన్నారుల నుంచి తల్లిదండ్రుల ప్రవర్తన తెలుసుకుంటున్న జడ్జి



మనో వికలాంగుల మధ్య చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న చిరంజీవి అభిమానులు

చిరంజీవి అభిమానుల సేవా కార్యక్రమాలు

ఏలూరు రూరల్: సినీ నటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. సిటీవైడ్ చిరంజీవి అభిమానులు, మెగా ఫ్యామిలీ అభిమానుల అధ్యక్షుడు పెన్మత్స సుబ్బరాజు ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. భారీ కేక్ కట్‌చేసి అభిమానులకు పంపిణీ చేశారు. సుబ్బరాజు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి పిలుపు మేరకు అభిమానులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. తొలుత ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో అభిమానులు రక్తదానం చేశారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారా శేషు, కట్టా ఆది, పండు, శానం శ్రీరామకృష్ణ, అభిమానులు, విజయలక్ష్మి థియేటర్ మేనేజర్ పాల్గొన్నారు.

అశోక్‌నగర్‌లోని కరుణోదయ మానసిక వికలాంగుల పాఠశాలలో చిరంజీవి, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహించారు. చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నగరంలో అభిమానులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కరుణోదయ మానసిక వికలాంగుల పాఠశాలలో ఏఎంసీ మాజీ చైర్మన్ కురెళ్ళ రాంప్రసాద్ కేట్ చేశారు. చిన్నారులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. రామిశెట్టి ప్రభాకర్, కొప్పిశెట్టి వీరబాబు, జల్లా హరికృష్ణ, తోట రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ఏలూరు అర్బన్: కంప్యూటర్ సైన్సు, మ్యాథ్స్‌లో నూతన ఆవిష్కరణలు-సవాళ్లు (ఐసిఆర్‌ఏఎఫ్‌సిఎం-2017) అంశంపై సెయింట్‌థెరిస్సా మహిళా కళాశాలలో రెండురోజులుగా జరిగిన సదస్సు మంగళవారం ముగిసింది. ఇథియోపియా బ్లూహోరా యూనివర్సిటీ ప్రొఫెసర్ జె.శరవణన్ మాట్లాడుతూ జెయింట్ మ్యాగ్నెటో రెసిస్టెన్స్ గురించి విద్యార్థినులకు వివరించారు. సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్సు విభాగాధిపతి ప్రొఫెసర్ ఎ.ఏసుబాబు జీపీఎస్, బిగ్ డేటా, జినోమ్ డేటా గురించి తెలియజేశారు. పరిశోధనాపత్రాలపై చర్చ జరిగింది. ముగింపు కార్యక్రమంలో స్పెక్ట్రమ్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ రోషన్‌కుమార్ సింగ్, ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ, డాక్టర్ కెవెల్ సరస్వతి, సీఎస్‌ఈ విభాగాధిపతి జి.అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

రోజూ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ

ఏలూరు అర్బన్: జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం డివిజనల్ వైద్యాధికారుల సమావేశం జరిగింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జయశ్రీ మాట్లాడుతూ బుధ, శనివారాల్లో రొటీన్‌గా నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మినహాయించి మిగతారోజుల్లో మీజిల్స్, రుబెల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీరోజూ అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాల కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను పీహెచ్‌సీ సబ్‌సెంటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ల సహాయంతో వేయించాలన్నారు. సమావేశంలో డీఎం హెచ్‌వో డాక్టర్ కె.కోటేశ్వరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మోహనకృష్ణ, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రతినిధి డాక్టర్ తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.



భారీ వర్షంతో జలమయమైన రహదారి

నగరంలో భారీ వర్షం

ఏలూరు రూరల్: ఉరుములతో కూడిన భారీ వర్షంతో నగరం తడిసి ముద్దయింది. మంగళవారం రాత్రి ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. పాదచారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డ్రెయిన్‌లో మురుగు, వర్షం నీరు కలిసి రోడ్లపై ప్రవహించింది. రహదారులు కాల్వలను తలపించాయి.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

ఏలూరు క్రైం: శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని నగర సీఐ ఎన్.రాజశేఖర్ స్పష్టం చేశారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శనివారపుపేట పంచాయతీ వద్ద మంగళవారం రాత్రి గ్రామసభ నిర్వహించారు. సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. రౌడీ కార్యకలాపాలు, సివిల్ సెటిల్‌మెంట్లు చేస్తే సహించేదిలేదన్నారు. చట్టప్రకారం ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని, చట్టాన్ని ధిక్కరిస్తే తగిన శిక్ష అనుభవించకతప్పదని హెచ్చరించారు.

సంక్షిప్తంగా..

◆ 1న సీపీఎస్ ఉద్యోగుల మిలియన్ మార్చ్

ఏలూరు అర్బన్: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్‌స్కీమ్ (సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబరు 1న విజయవాడలో మిలియన్ మార్చ్ కార్యక్రమం జరగనుంది. విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ నేత పి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో టీచర్లు, అన్ని ఉపాధ్యాయసంఘాల నాయకులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

◆ ఏపీటీఎఫ్ నగర సమావేశం

ఏపీటీఎఫ్ నగరశాఖ సమావేశం మంగళవారం సుబ్బమ్మదేవి హైస్కూలులో జరిగింది. సంఘ నగర అధ్యక్షుడు ఎన్.కామేశ్వరరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థలోని టీచర్ల సీనియార్టీ జాబితా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కమిషనర్ పూల్‌లో ఉన్న టీచర్లతో భర్తీ చేయాలన్నారు. సమావేశంలో శ్రీను, ఆది సత్యనారాయణ, రాజారావు, టి.రామారావు, శాంతకుమార్, మూర్తి, ఆనంద్‌లు పాల్గొన్నారు.

◆ షుగర్ ఫ్యాక్టరీ తెరవాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: చాగల్లు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. జనవరి 20 నుంచి ఫ్యాక్టరీని మూసివేశారని, కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మికులతో చర్చలు జరిపి వెంటనే ఫ్యాక్టరీ తెరవాలని డిమాండ్ చేశారు.

బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ చేస్తున్న ఆందోళనకు సీపీఎం మద్దతు ఇస్తున్నట్టు జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. ప్రభుత్వ బ్యాంకుల విలీనాలు, ప్రైవేటీకరణ చర్యలపై నిరసన వ్యక్తం చేశారు.

◆ ముస్లిం మహిళల సమానత్వంపై హర్షం

తీన్ తలాక్ విడాకుల విధానాన్ని సుప్రీంకోర్టు తీర్పుతో రద్దు కావడంతో ముస్లిం మహిళల సమానత్వాన్ని కాపాడినట్లయ్యిందని బీజేపీ రాష్ట్ర సమితి సభ్యులు చలమల సత్యనారాయణ అన్నారు. ఇతర మహిళల్లాగానే జన జీవన స్రవంతిలోకి వచ్చేందుకు సమాన హక్కులు లభించాయన్నారు.

పశువులను రోడ్లపై విడిచిపెడితే చర్యలు

పశువులను రోడ్లపై విడిచిపెట్టినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ హెచ్చరించారు. పశువులను రోడ్లపై విడిచిపెట్టడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కొన్ని పశువులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. రోడ్లపై ఉన్న పశువులను గోసరక్షణ సమితులకు, సుదూర ప్రాంతాలకు తరలిస్తామన్నారు.

◆ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్య

ఏలూరు రూరల్: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్య అందిస్తున్నారని నగరపాలక కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు చెప్పారు. మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. టీచర్లైన ఆర్‌వీ.సత్యనారాయణ దంపతులు వారి కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చదివించడం అభినందనీయమన్నారు. డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కార్పొరేటర్లు హనుమంతరావు, మధుసూదనరావు, వేణుగోపాలరావు పాల్గొన్నారు.

మినీ లోకం



సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	35	25
భీమవరం	33	24
తణుకు	33	25
తాడేపల్లిగూడెం	33	25
నరసాపురం	32	25
పాలకొల్లు	33	25
నిడదవోలు	34	25
కొవ్వూరు	34	25
జంగారెడ్డిగూడెం	33	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	12
రాణి చిన్నయమ్మారావు సదనం	25
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	4
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పారాయ సదనం	106
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ రిటైల్	99.00
విత్ స్కిన్	139.00
స్కిన్ లెస్	163.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	29,590
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	27,227
వెండి (కేజీ)	40,129

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

పిల్ల చేపకు పెద్ద రేటు!

రూప్‌చంద్ చేప పిల్లకు పెరిగిన డిమాండ్

రొయ్యకు వైరస్‌తో చేపల సాగుకు పెరిగిన ఆసక్తి



రూప్‌చంద్ పిల్లలు

నిడమర్రు: దశాబ్దకాలంలో ఎన్నడూ లేనంతగా రూప్‌చంద్‌చేప పిల్ల ధర ఆకాశాన్ని అంటింది. నిడమర్రు, గణపవరం మండలాల్లో ఇటీవల చెరువు తవ్వకాలు పెరిగి వ్యవసాయ పొలాలు చేపలచెరువులుగా మారడంతో చేప పిల్లకు డిమాండ్ పెరిగింది. గతంలో ఒక అంగుళం చేప పిల్ల రూపాయిగా ఉంటూ నాలుగు అంగుళాల రూప్‌చంద్ పిల్ల రూ.4లుగా విక్రయించేవారు. అయితే ఎకరం నుంచి 5 ఎకరాల రైతులు పిల్ల వైపు మొగ్గుచూపడంతో చేప పిల్ల పెంచే నాధుడే కరువయ్యాడు. దీంతో చేప పెంపకం దారులకు రూప్‌చంద్ పిల్ల విక్రయించేవారు కరువవుతున్నారు. ఉన్నకొద్దిమంది రైతులు చేపపిల్లకు డిమాండ్ పెరగడంతో నాలుగు అంగుళాల రూప్‌చంద్ చేప పిల్ల రూ.10ల వరకు డిమాండ్‌ను బట్టి విక్రయిస్తున్నారు.

రొయ్యల చెరువులపై వైరస్ ప్రభావం

నెలరోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల రొయ్య చెరువులు వైరస్ ప్రభావంతో అర్ధంతరంగా పట్టుబడులు పడుతున్నారు. ప్రతీ గ్రామంలో రొయ్య చెరువులపై వైరస్, వైట్‌స్పాట్ వంటి రోగాల వల్ల పిల్ల వేసిన నెలరోజులకే పట్టుబడులు పట్టడంతో వాతావరణం అనుకూలించని పరిస్థితుల్లో రొయ్య రైతులు తమ చెరువుల్లో రూప్‌చంద్ చేప పెంచడానికి ఆసక్తిచూపుతున్నారు. దీంతో రూప్‌చంద్ చేపపిల్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. అసలే రూప్‌చంద్ చేపపిల్లను పెంచే నాధుడు లేకపోవడంతో ఉన్న కొద్దిమంది వ్యాపారస్తులు పెంచే రూప్‌చంద్ చేపపిల్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అయితే ప్రస్తుత మార్కెట్‌లో 5 అంగుళాల రూప్‌చంద్ పిల్ల రూ.13లు పలుకుతుందంటే డిమాండ్ ఏవిధంగా ఉందో అర్థంచేసుకోవచ్చు.

కనిపించని కాటా సైజు

ఆక్వా రంగంలో ఇటీవల నూతన ఒరవడిగా చేపల రైతులు కాటా సైజు చేపపిల్లను కొనుగోలు చేసి పెంచుతున్నారు. ఒక కేజీకి 10నుంచి 4 వరకు తూగే పిల్లలను కేజీ లెక్కన కొని చెరువుల్లో పెంచుతున్నారు. అయితే ఇటీవల కాలంలో రొయ్యల వైరస్ ప్రభావం వల్ల దెబ్బతిన్న రైతులు మార్కెట్‌లో అందుబాటులో ఉన్న కాటా సైజు రూప్‌చంద్ చేప పిల్లను అధిక ధర చెల్లించి మరీ తమ చెరువుల్లో వేసుకుంటున్నారు. కాటాసైజు రూప్‌చంద్ పిల్ల నాలుగైదు నెల్లో పట్టుబడులకు వచ్చి జనవరిలో తిరిగి తమ చెరువుల్లో రొయ్య వేసుకునే అవకాశం ఉంటుందని భావించి రైతులు కాటాసైజుపై మొగ్గుచూపుతున్నారు. దీంతో కాటా సైజు చేపపిల్లకు డిమాండ్ పెరిగి మార్కెట్‌లో అందుబాటులో లేకుండా పోయింది. ప్రస్తుతం రూప్‌చంద్ ఐస్‌చేప కేజీ ధర రూ.82లు పలుకుతుండగా కాటాసైజు రూప్‌చంద్ చేప ధర రూ.86లు పలుకుతుందంటే డిమాండ్ ఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. డిమాండ్ ఒక్కసారిగా రావడంతో చేపపిల్ల పెంపకందారులకు పంట పండినట్లు అయ్యింది.

జేసీకి ఐటీడీఏ ఇన్‌చార్జి బాధ్యతలు

రిలీవ్ అయిన షణ్మోహన్



బుట్టాయగూడెం: కోటరామచంద్రపురం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్, కుక్కునూరు సబ్ కలెక్టర్‌గా పనిచేసిన ఎస్.షణ్మోహన్ బదిలీ అయ్యారు. ఇన్‌చార్జి పీవో బాధ్యతలను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.కోటేశ్వరరావుకు ప్రభుత్వం అప్పగించింది. గతంలోనే షణ్మోహన్ బదిలీ అయినా చాలాకాలం ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. శనివారం బదిలీ అయిన పీవో మంగళవారం అమరావతి అదనపు కమిషనర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఐటీడీఏలో పనిచేసిన ఏ ఐఏఎస్ ఆఫీసర్ కూడా ఎక్కువ రోజులు పనిచేయలేదు. షణ్మోహన్ మాత్రం రెండున్నర సంవత్సరాలపాటు సేవలు అందించారు. ఐటీడీఏకు ఎవరిని పీవోగా నియమిస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఐఏఎస్‌నా? లేక నాన్ ఐఏఎస్‌నా? అనే చర్చ ముమ్మరంగా సాగుతుంది. నాన్ ఐఏఎస్ అయితే పీవోగా వచ్చేందుకు చాలామంది అధికారులు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది.

పంపుల చెరువు రోడ్డు తనిఖీ

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

భీమవరం: భీమవరం పురపాలక సంఘంలో నెలకొన్న పరిస్థితులపై నిఘా అధికారులు ఆరా తీశారు. విజిలెన్స్ అధికారులు స్వయంగా వచ్చి పరిశీలించారు. 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల ప్రచురితమైన 'ఇక్కడంతా సీతయ్యలే' శీర్షికన వచ్చిన కథనానికి ఉన్నతాధికార యంత్రాంగం స్పందించింది. ప్రజాప్రతినిధుల మాటను పెడచెవిన పెడుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరించే కొంతమంది అధికారులు, వివిధ శాఖలకు చెందిన పరిస్థితులపై ఇంటెలిజెన్స్ శాఖకు చెందిన వారు పరిశీలించారు. ఎలాగున్నాయో వాస్తవాలు ఆరా తీసుకుని నివేదించారు. ఇక ఏడాది కాకుండానే రూ.1.50కోట్లతో నిర్మించిన పంపుల చెరువు రోడ్డును తిరిగి ఇప్పుడు అమృత్ పథకంలో పైపులైన్ల కోసం తవ్వేస్తున్న పరిస్థితిని కూడా ఇదే కథనంలో ప్రస్తావించడం తెలిసిన సంగతే. దానిపైన విజిలెన్స్ అధికారుల బృందం స్వయంగా వచ్చింది. రోడ్డును పరిశీలించింది. నిధులు వ్యయం వృధా అయిన అంశంపై ఆరా తీశారు. మునిసిపల్ ఛైర్మన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు), కమిషనర్ నరసింహారావులతో ఈ అధికార బృందం మాట్లాడింది. దీనికి ప్రత్యామ్నాయంగా రోడ్డును నిర్మించే అంశాలను చర్చించారు.



సమస్యలపై చర్చిస్తున్న పొగాకు రైతులు

పొగాకు రైతుల డిమాండ్లు పరిష్కరించాలి

జంగారెడ్డిగూడెంలో పొగాకు రైతుల సమావేశం

జంగారెడ్డిగూడెం: ఎన్ఎల్ఎస్ ఏరియా పొగాకు రైతుల డిమాండ్‌లను పరిష్కరించాలని రైతులు కోరారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం బోర్డులో జిల్లాలోని 5వేలం కేంద్రాల పరిధిలోని రైతులు, రైతు సంఘం నాయకులు సమావేశం అయ్యి పలు తీర్మానాలు చేశారు. 2017-18 సంవత్సరానికి ఎన్ఎల్ఎస్‌కు 50 మిలియన్ల పంటను పండించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు. ప్రస్తుత సంవత్సర కొనుగోలులో ఇప్పటి వరకు 36 మిలియన్ కేజీల పొగాకు అమ్మకాలు జరిగాయని సరాసరి కేజీ పొగాకు రూ.157లు ఉన్నాయన్నారు. సరాసరి ధర తగ్గకుండా చూడాలన్నారు. ఈనెల 23వ తేదీన హైదరాబాద్‌లో జరిగే పుట్‌బోర్డ్ సమావేశంలో ఈ తీర్మానాలను ప్రవేశపెట్టాలని కోరారు. పరిమితికి మించి పండిన పొగాకునకు అపరాధ రుసుము లేకుండా కొనుగోలు జరపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వచ్చే సీజన్‌కు నారుమళ్ళు ప్రారంభమయ్యే దశలో అదనపు పొగాకును కొనుగోలు విషయంలో రైతుల డిమాండ్‌ను అంగీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల సరఫరా విషయంలో పూర్తి పారదర్శకత నిమిత్తం కంపెనీలను పిలిచి నాణ్యత, ధరల విషయంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బోర్డు మెంబర్ గడ్డమణుగు సత్యనారాయణ, పరిమి రాంబాబు, సత్తం వెంకట్రావు, ఆచంట గోపాలకృష్ణ, అన్నమరెడ్డి ఈశ్వరుడు, కరుటూరి శ్రీనివాసరావు, కాకర్ల నంది, కరాటం రెడ్డినాయుడు, గద్దె లక్ష్మణరావు, గద్దె శేషగిరిరావుతో పాటు రైతులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. +

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు వట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీసోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త అసౌకర్యానికి గురవుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వృత్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్కరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్కరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వెళ్లమని అదిలిస్తే.. చంపేశాడు!

కొవ్వూరు : మతిస్థిమితం లేని వ్యక్తి పంచాయతీ ఉద్యోగిని కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కొవ్వూరు మండలం ఐ పండిగి గ్రామానికి చెందిన ముప్పిడి చిన నాగేశ్వరరావు (59) తూర్పు చేపల చెరువు వద్ద స్వచ్ఛ భారత్ ఉద్యోగిగా కాపలా కాస్తుంటాడు. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో చెరువు కాపలాకు వెళ్లాడు. అదే సమయంలో చెరువు వద్ద సంచరిస్తున్న మతిస్థిమితం లేని వ్యక్తిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని కర్రతో బెదిరించాడు.అయితే మతిస్థిమితంలేని వ్యక్తి నాగేశ్వ రరావు చేతిలోని కర్రను తీసుకుని తలపై గట్టిగా కొట్టాడు. దీంతో తల పగిలి మెదడు చెల్లాచెదురుగా పడి నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందాడు. ఆ సమయంలో అటుగా వస్తున్న అదే గ్రామానికి చెందిన వీరవల్లి జ్యోతి చూసి మార్నింగ్ వాక్‌కు వెళుతున్న మాజీ ఎంపీపీ పీకే రంగారావు,రత్నకు మార్‌కు సమాచారం అందించింది.దీంతో రంగారావు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మతి స్థిమితం లేని వ్యక్తిని గ్రామస్తుల సహకారంతో పట్టుకుని పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి కట్టివేశారు. అనంతరం రూరల్ పోలీసులకు సమాచారం అందించారు.ఎస్ఐ మద్దుకూరి సోమసుందరరావు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. దాడికి పాల్పడిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.అయితే అతను ఉదయం నుంచి రాత్రి వరకూ ఒక్కమాట కూడా మాట్లాడలేదు ..పోలీసులు మతిస్థిమితం లేని వ్యక్తి నుంచి వివరాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.ఇంత వరకూ ఆ వ్యక్తికి సంబంధించిన వివరాలేవీ తెలియలేదు. దీంతో ఐ.పండిగి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చెరువు వద్దకు కాపలాకు వెళ్లిన కొద్ది సేపట్లోనే హత్యకు గురయ్యాడనే వార్తవినడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇక మాకు దిక్కెవరంటూ భార్య వెంకాయమ్మ, కుమార్తె మరియమ్మ బోరున విలపించారు.మాజీ ఎంపీపీ రంగారావు ఫిర్యాదు మేరకు పోలీసులు మతిస్థిమితం లేని వ్యకి హత్య చేసినట్టు కేసు నమోదు చేశామని రూరల్ ఎస్ఐ మద్దుకూరి సోమసుందరరావు తెలిపారు.


మృతుడు నాగేశ్వరరావు

- పంగిడిలో పంచాయతీ చెరువు కాపాలదారుడు హత్య
- చెరువు వద్ద నుంచి వెళ్లమన్నందుకు కర్రతో దాడి
- కరెంట్ స్తంభానికి కట్టేసిన గ్రామస్థులు
- మతిస్థిమితంలేని వ్యక్తిగా నిర్ధారించి స్టేషన్‌కు తరలింపు


మతిస్థిమితంలేని వ్యక్తి

కాటేసిన 'కంఠసర్పి'

- తల్లిదండ్రులకు తీరని కడుపుకోత
- వారంలో ఇద్దరు పిల్లలు మృతి
- సుభద్రపాలెంలో ఘటన

నల్లజర్ల : తల్లిదండ్రులకు తీరని దుంఖః మిగిలింది. ఒకే రోజు ఇద్దరు పిల్లలు మృతిచెందడంతో తీవ్ర విషాదంలో మునిగిపోయారు.ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న పిల్లలను "కంఠసర్పి" కబళించడంతో ఇలా చేశావేంటి దేవుడా అంటూ కన్నీటి పర్యంతమవు తున్నారు.వాళ్ల లేని జీవితం మాకొద్దు.. మమ్మల్ని కూడా వాళ్ల దగ్గరకు తీసుకుపోమంటూ లబోదిబోమంటున్నారు. నల్లజర్ల మండలం సుభద్రపాలెం గ్రామానికి చెందిన కూన పాము భూషణంకు కుమార్తె మల్ల(11),కుమారుడు మధు(6) ఉన్నారు..ఈ ఇద్దరు పిల్లలను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారు.తల్లిదండ్రులిద్దరూ వాళ్లే జీవితంగా బతుకుతున్నారు.అయితే ఇటీవల పిల్లలిద్దరికీ ఒకరి తరువాత మరొకరికి గుర్తుతెలియని వ్యాధి సోకింది. దీంతో ఆరంభంలో ఆర్ఎంపీకి చూపించారు. అయినా లాభం లేకపోవడంతో పెద్దాసుపత్రికి తీసుకెళ్లారు.ఇదిలా ఉండగా కుమార్తె మల్ల వారం రోజుల కిందట విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో మృతిచెందింది.ఆ బాధను దిగమింగుతుండగానే కుమారుడు మధు తాడేపల్లిగూడెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో సోమవారం రాత్రి మృతి చెందాడు.గొంతు వద్ద వాపు వచ్చి మృతిచెందినట్టు తల్లిదండ్రులు కన్నీటిపర్యంతమవుతున్నారు.మాకు ఇక దిక్కెవరంటూ లబోదిబోమంటున్నారు.అయితే పిల్లలిద్దరికి ఒకే వ్యాధి సోకి మృతిచెందడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

కంఠసర్పితోనే మృతి : సుధీర్, పీహెచ్‌సీ డాక్టర్

చిన్నారులు ఇద్దరూ డిప్తీరియా(కంఠసర్పి) వ్యాధితో మృతిచెందారు.చిన్నతనంలో వ్యాక్సిన్ వేయించకపోవడం వల్ల ఈ వ్యాధి సోకుతుంది.ప్రతీ వెయ్యి మందిలో ఒకరికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది.ఆ వ్యాధి తోనే చిన్నా రులు ఇద్దరూ మృతిచెందారు.

తల్లి కళ్లెదుటే.. కుమారుడి మృతి

కుంచనపల్లిలో ఘటన - వైజాగ్ నుంచి తిరిగివస్తుండగా ప్రమాదం

తాడేపల్లిగూడెం రూరల్ : తల్లి కళ్లెదుటే కుమారుడు మృత్యువాత పడిన విషాద సంఘటన కుంచనపల్లిలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. కృష్ణా జిల్లా తూర్పులంకపల్లికి చెందిన టి.కృపాసాగర్ (23) రెండు రోజుల కిందట ఇటీవలే పెళ్లయిన అక్కా బావను దించడానికి తల్లి రోశమ్మను తీసుకుని కారులో వైజాగ్ వెళ్లాడు.సోమవారం ఉదయం వైజాగ్‌లో పనులన్నీ ముగించుకుని సాయంత్రానికి తల్లిని,మరో మహిళను తీసుకుని స్వగ్రామానికి బయలుదేరాడు.అయితే తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి వద్దకు వచ్చేసరికి కారులో డీజిల్ అయిపోయింది.దీంతో కారును రోడ్డు పక్కగా నిలిపి ఉంచి అమ్మా..వెళ్లి డీజిల్ తెస్తానని కారులో ఉండాలని చెప్పి కిందకు దిగాడు.కారు ముందు ఉండి లిఫ్ట్ అడుగుతుండగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం నిలిచి ఉంచి కారును ఢీకొట్టి..ఆ తరువాత లిఫ్ట్ అడుగుతున్న సాగర్ పైకి దూసుకొచ్చింది.కారు పంటచేలోకి వెళ్లిపోగా..సాగర్ పైనుంచి గుర్తుతెలియని వాహనం వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.కారులో ఉన్న తల్లి తేరుకుని చూసే సరికి అప్పటి వరకూ తమతో ఉన్న కుమారుడు రక్తపు మడుగులో రోడ్డుపై విగతజీవిగా పడిఉన్నాడు. వెంటనే కార్ డోర్ తీసుకుని తల్లి దగ్గరకు వెళ్లి లెగు నాన్నా లెగు నాన్నా అంటూనే ఉంది.అయినా కదల్లేదు..ఇక నాకు దిక్కెవరు దేవుడా అంటూ బోరున విలపిస్తూ రోడ్డుపై కూలబడిపోయింది.తల్లి రోశమ్మ కళ్లెదుటే కుమారుడు మృత్యువాత పడడంతో కన్నీటి పర్యంతమైంది.తల్లి ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు .మృతదేహానికి తాడేపల్లిగూడెం ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధు లకు అప్పగించారు.

యువకుడి మృతదేహం లభ్యం



కొవ్వూరు : కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో స్నానానికి దిగి గల్లంతైన యువకుడి మృతదేహం మంగళవారం ఉదయం లభ్యమైంది. గుంటూరు జిల్లా తిరంగిపురం మండలం ఉద్యా నపురం గ్రామానికి చెందిన కనపర్తి సురేంద్ర ఈ నెల 20 వ తేదీన గ్రామస్థులతో కలిసి దేవరపల్లి మండలం గౌరీపట్టణం విచ్చేశాడు. మేరీమాత దర్శనం చేసుకున్న అనంతరం కొవ్వూరు గోష్పాదక్షేత్రానికి వచ్చాడు. క్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టంలో స్నానానికి దిగిన సురేంద్ర(20) గోదావరిలో గల్లంతయ్యాడు. గత మూడు రోజులుగా కొవ్వూరు ఫైర్ అధికారి కౌరు సత్యా నందం,పట్టణ ఎస్ఐ జానా సతీష్ ఆధ్వర్యంలో గోదావరి నది లో మృతదేహం కోసం గాలింపు చేపట్టారు. మంగళవారం ఆంధ్రాసుగర్స్ ప్యాక్టరీ ఇసుక ర్యాంపు వద్ద మృతదేహాన్ని గుర్తించారు. బయటకు తీసి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సతీష్ తెలిపారు.

భీమవరంలో.. రెండిళ్లు దోచేశారు

భీమవరంక్రైం : ఇంటికి తాళం వేసి ఊరెళ్లి వచ్చేసిరి దొంగలు బంగారం, నగదు దోచుకెళ్లిపోయిన ఘటన భీమవరంలో జరిగింది. నండూరి వారి వీధికి చెందిన సిద్ధిరెడ్డి శ్రీనివాస్ ఈ నెల 21వ తేదీన తన భార్య హైదరాబాద్ నుంచి వస్తుందని ఇంటికి తాళం వేసి తాడేపల్లిగూడెం అత్తగారి ఇంటికి వెళ్లి ఉండిపోయాడు. మంగళవారం ఉదయం ఇంటికి వచ్చేసరికి తలుపులు బద్దలు కొట్టి ఉన్నాయి. ఇంట్లో ఉన్న నాలుగు కాసుల బంగారం, రూ. 25 వేలు నగదు దోచుకెళ్ళారు. దీనిపై అతను వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రైటర్ వైవి సత్యనారాయణ తెలిపారు.

బందరుపుంతలో...

బందరుపుంతకు చెందిన నీలాపు పూర్ణచంద్రరావు 15రోజుల కిందట తన అక్క ఊరైన కుటుంబంతో సహా రాజమహేంద్రవరం వెళ్ళారు. అయితే ఈ నెల 21వ తేదీన ఇంటి పక్కన ఉన్నవారు ఫోన్ చేసి ఇంటి తాళాలు బద్దలు కొట్టి ఉన్నాయని చెప్పడంతో అతను పట్టణానికి చేరుకున్నాడు. ఇంట్లో ఉన్న బంగారం, రూ.15 వేలు నగదు చోరీకి గురైనట్టు గుర్తించారు.ఈ మేరకు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హెచ్‌సీ వై వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గల్లంతైన మత్స్యకారుడి మృతదేహం వెలికితీత



చింతలపూడి : తమ్మిలేరు రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుడు సత్య నారాయణ మృతదేహం మంగళవారం లభ్యమైంది. ప్రగడవరం గ్రామానికి చెందిన మత్స్యకారుడు రెండు రోజుల కిందట వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. దీంతో గత రెండు రోజులుగా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు మంగళవారం మృతదేహాన్ని వెలికి తీశారు. ఇతనికి ఒక భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఇతనికి చంద్రన్న బీమా తరపున రూ. 5 లక్షల నష్టపరిహారం వస్తుందని చింతలపూడి మత్స్యశాఖ సహాయాధికారి బి.వి.సుబ్బారావు తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.రాజేష్, వీఆర్‌వో శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు తాళ్ళూరి చంద్రశేఖర్‌రెడ్డి రెండురోజులుగా రిజర్వాయర్ వద్దే గాలింపు చర్యల్లో సహాయం అందించారు. మంగళవారం పోస్టుమార్టం జరిపి కేసు నమోదు చేశారు.

సిమెంట్ లిఫ్ట్ పడి తాపీ కూలీ మృతి

భీమవరంక్రైం : సిమెంట్‌తో స్లాబ్ వేస్తుండగా పైకి వెళ్ళే లిఫ్ట్ జారి పడి కింద పనిచేస్తున్న కూలి మృతిచెందాడు. అత్తిలి గ్రామానికి చెందిన బాలి లక్ష్మీనారాయణ(60) తోటి కూలీలతో కలిసి మంగళవారం భారతీయ విద్యాభవన్స్ స్కూల్ ఆవరణలో స్లాబ్‌లో పనికి వెళ్లాడు. మంగళవారం ఉదయం స్లాబ్ వేస్తున్న సమయంలో పై నుంచి వైరు తెగి లిఫ్ట్ కింద పనిచేస్తున్న లక్ష్మీనారాయణపై పడింది. దీంతో అతను తీవ్ర గాయాల పాలయ్యాడు.వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా మధ్యాహ్న సమయంలో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు.అతని కుమారుడు రామారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ స్టేషన్ రైటర్ సత్యనారాయణ కేసు నమోదు చేశారు.పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ మేరకు వివరాలు సేకరిస్తున్నామన్నారు.

ఆర్‌టీసీ డీఎం కక్కుర్తి

పారిశుధ్య కాంట్రాక్టర్ నుంచి రూ. 5 వేల లంచం డిమాండ్

ఏసీబీకి చిక్కిన నిడదవోలు డీఎం

నిడదవోలు రూరల్ : పారిశుధ్య కాంట్రాక్టర్ నుంచి రూ.5 వేలు లంచం తీసుకుంటూ మంగళవారం నిడదవోలు ఆర్‌టీసీ డీఎం ఏసీబీ చిక్కారు.జిల్లాలోని పలు ఆర్టీసీ డిపోల్లో స్వీపర్ పనులు నిర్వహణకు కైలా రామకృష్ణారావు పదేళ్లగా కాంట్రాక్టరుగా వ్యవహరిస్తున్నారు.నిడదవోలు ఆర్టీసీ డిపోలో స్వీపర్, క్లీనింగ్ తదితర పనులు నిర్వహించేందుకు 2018 వరకు కాంట్రాక్టరు హక్కులు కలిగిఉన్నాడు. ఈ నేపథ్యంలోనే అవుట్ సోర్సింగ్‌పై నిడదవోలు ఆర్టీసీ డిపోలో నిర్వహించిన పనులకు జూన్,జూలై నెలలకు బిల్లులు రావాల్సి ఉంది.ఈ మేరకు చాలా కాలంగా తిరుగుతున్నాయి. అయితే ఇటీవల బిల్లులు ఏలూరులో ఆడిట్ పూర్తి చేసుకుని ఈ నెల 3వ తేదీన నిడదవోలు డిపోకు మంజూరు నిమిత్తం వచ్చాయి. అయినా కాంట్రాక్టర్‌కు చెక్ ఇచ్చేందుకు డిపో మేనేజరు జిఎల్‌విపి సుబ్బారావు రూ.5 వేలు డిమాండ్ చేశారు.కాంట్రాక్టరు ఇవ్వలేనని చెప్పడంతో ఎంతకీ చెక్కు ఇవ్వడం లేదు. దీంతో విసుగుచెందిన రామకృష్ణారావు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.దాంతో మంగళవారం మధ్యాహ్నం 3.30 నిమిషాలకు ఇంటి నుంచి సుబ్బారావు డిపో కార్యాలయానికి రాగా కాంట్రాక్టరు రామకృష్ణారావు డిపో మేనేజరు సుబ్బారావుకు రూ.5వేలు లంచం ఇచ్చారు.అప్పటికే మాటేసిన ఏసీబీ అధికారులు సుబ్బారావును నగదుతో సహా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం మేనేజరు ఇంటివద్ద అధికారులు రాత్రి వరకు సోదాలు చేసి పలు కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. సోదాల్లో ఏసీబీ డీఎస్పీ వి గోపాలకృష్ణ , సీఐలు యుజె విల్సన్, శ్రీనివాస్, మరో పది మంది ఏసీబీ అధికారులు పాల్గొన్నారు.



డీఎం సుబ్బారావును విచారిస్తున్న ఏసీబీ అధికారులు, డీఎం నివాసంలో సోదాలు

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_8	M_6	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) abababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమ వైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాఠ్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెక్రటానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా

2. ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం

3. ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా

4. ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్

5. ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు

6. ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ

7. మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ

8. మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

9. సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు

10. ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

11. ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ

12. ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

13. ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్

14. భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్

15. బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ

16. ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచా యతీల ఏర్పాటును సూచిస్తుంది?
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

17. స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)

18. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సాం

19. గోవధను నిషేధించిన రాష్ట్రాలు?
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ

20. గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ

22. సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్

23. ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ

24. కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

25. మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ

26. దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు

27. ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

28. చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ

29. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

30. యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ

31. రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

32. వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ

33. ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు

34. ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు

35. ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు

36. పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)

37. యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ

38. వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976

39. నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్

40. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500

41. వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానా
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ

42. నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటివి అని అన్న దొత్తవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు

43. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

44. యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)

45. ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు

46. అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50

47. వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ

48. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి	22) డి	31) బి	40) డి
2) బి	9) డి	16) ఎ	23) సి	32) బి	41) ఎ
3) సి	10) డి	17) సి	24) సి	33) డి	42) ఎ
4) సి	11) ఎ	18) ఎ	25) ఎ	34) ఎ	43) బి
5) సి	12) సి	19) ఎ	26) బి	35) బి	44) సి
6) బి	13) డి	20) సి	27) డి	36) సి	45) సి
7) ఎ	14) బి	21) బి	28) బి	37) ఎ	46) సి
			29) ఎ	38) సి	47) ఎ
			30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

JOBS ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్వర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేయాలి

కామవరపు కోట : ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం ఎంఈవో కార్యాలయం వద్ద గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబరు 1వ తేదీన నిర్వహించే శాంతి ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. ఎంఈవో సుబ్బారావు, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం.శివప్రసాద్, జి.వెంకట్రావు, కస్సే శ్రీను పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



వాతావరణ మార్పుల పట్ల

జాగ్రత్తలు పాటించాలి

మేడూరి సత్యం బాబు
వైద్యుడు, కామవరపుకోట

వాతావరణంలో మార్పుల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. పరిసరాల అపరిశుభ్రత వల్ల దోమలు చేరి అంటువ్యాధులు సోకుతాయి. ఇళ్ల మధ్య నీటి నిల్వలు లేకుండా చూడాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. ఇళ్ల పరిసరాలలో నీటి నిల్వలు ఉంటే మలాథియన్ స్ప్రే చేయడం ద్వారా దోమలను అరికట్టవచ్చు. బంతిపూల మొక్కలు పెంపకం వల్ల దోమల నివారణకు ఉపయుక్తంగా ఉంటుంది. జ్వరాలు వస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలో ఉన్న ఆసుపత్రులలో పరీక్షలు చేయించి మందులు వాడాలి.

● కామవరపుకోట



గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ బుధవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

వెలగలపల్లి, పాతిమాపురం, ప్రగడవరం, శంఖుచక్రపురం, దేవశవారం, తెడ్డం, జీలకర్రగూడెం, అన్నపనేనివారిగూడెం, కంఠమనేనివారిగూడెం, ఆసన్నగూడెం, కళ్ళచెరువు, బాదరాల, ముడిచర్ల, తడికలపూడి, వీరిశెట్టిగూడెం, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు
08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	ఆనందో బ్రహ్మ
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

బ్యాంకు ఉద్యోగుల సమ్మె సక్సెస్

చింతలపూడి : ఆలిండియా బ్యాంకు యూనియన్ల పిలుపుమేరకు చింతలపూడిలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె మంగళవారం విజయవంతమైంది. ఈ సందర్భంగా జేసీసీ యూనియన్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకుల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, బ్యాంకుల విలీనం తగదని చెప్పారు. రుణాల ఎగవేతదారులు శిక్షార్హులుగా ప్రకటించాలని, జీఎస్టీ పేరుతో బ్యాంకు చార్జీల భారం పెరిగిందన్నారు. నోట్ల రద్దుతో పెరిగిన బ్యాంకు ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, తదితర 10 డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే సమ్మె ఉద్దేశ్యమని తెలిపారు. ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, పరిసరాల్లోని బ్రాంచిలు మూతపడ్డాయి. ఏటీఎంలు కూడా పని చేయలేదు. చాలామంది ఖాతాదారులు సమ్మె విషయం తెలియక బ్యాంకుల వద్దకు వచ్చి నిరాశగా వెనుదిరిగారు. ఆర్థిక లావాదేవీలు నిలిచిపోయాయి.



చింతలపూడిలో మూసి ఉన్న ఎస్‌బీఐ బ్యాంకు



చింతలపూడిలో కేక్ కట్ చేస్తున్న చిరంజీవి అభిమానులు



కామవరపుకోటలో కేక్ కట్ చేస్తున్న నిర్వహిస్తున్న అభిమానులు

ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

చింతలపూడి : మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మెగా ఫ్యామిలీ మండల ఫ్యాన్స్ ఆధ్వర్యంలో చిరంజీవి పుట్టినరోజు వేడుకలు స్థానిక పాతబస్టాండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు కొప్పెర్ల నాగరాజు, మక్కార్తి రమేష్ కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ జిల్లా ఉపాధ్యక్షుడు టీఎన్‌వీ కుమార్ మాట్లాడుతూ చిరంజీవి సినీరంగ ప్రవేశం చేసి 40 ఏళ్ల పూర్తయిందని, ఆయన నటనలో తిరుగులేని నాయకుడే కాక మెగా అభిమానులను సామాజిక సేవా కార్యక్రమాల వైపు నడిపించిన మనత చిరంజీవికే దక్కుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రి ఆవరణలో మదర్ థెరిస్సా విగ్రహానికి డాక్టర్ రసూల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆసుపత్రిలోని రోగులకు డాక్టర్ కళ్యాణ్ బాబు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జి.ముత్తయ్య, డాక్టర్ పాషా, కంభంపాటి శ్రీను, కొప్పుల నాని, దిలీప్, శరత్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కామవరపుకోట మండలంలో..

కామవరపుకోట : మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలు మంగళవారం ముదిరాజుల రామాలయం వద్ద అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐబ్యాంక్‌ల సేవలను వివరించారు. కార్యక్రమంలో బండారు ప్రసాద్, ఫౌండ్రీ అప్పారావు, వీరబాబు, సీహెచ్ రమేష్, కళ్యాణ్, ప్రసాద్, శేఖర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల ఖర్చును

సేవలకు వినియోగించాలి

చింతలపూడి : పుట్టినరోజు వేడుకలకు ఖర్చు చేసే నగదును పేదలకు సేవలు అందించేందుకు వినియోగించాలని స్థానిక లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్ఎస్ఎన్ గాంధీ అన్నారు. మంగళవారం వెంకటాద్రిగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా 32 మంది పేదలకు సుమారు 15 వేలు విలువచేసే దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాంధీ మాట్లాడుతూ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ కె.వి.కిషోర్‌కుమార్ పుట్టినరోజు కూడా మంగళవారం కావడంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కృష్ణకుమారి, సీహెచ్ అబ్బయ్య, సుధాకర్, పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

'చంద్రన్న రైతు క్షేత్రం' పట్ల

అవగాహన సదస్సు

చింతలపూడి : 'చంద్రన్న రైతుక్షేత్రం'పై యర్రగుంటపల్లిలో శిక్షణ, అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు పీజే బుజ్జిబాబు మాట్లాడుతూ భూసారపరీక్షల ఫలితాల రైతులకు అవసరమైన జింకును నూరుశాతం ఉచితంగా అందిస్తామన్నారు. ఖరీఫ్‌లో గట్లను వృథా చేయకుండా కంది పంట వేసుకోవాలని సూచించారు. సేంద్రియ విధానం వల్ల దిగుబడి పెరిగి సత్ఫలితాలు ఇస్తున్నాయని, భూసార పరీక్షలు ప్రతీ ఒక్కరూ చేయించుకోవాలని సూచించారు. సర్పంచ్ ఎస్.వరలక్ష్మి, ఏవో వి.ప్రదీప్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.



తహసీల్దార్ సోమశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సంఘ నేతలు

ప్రైవేట్ విద్యాసంస్థల సంఘ నేతలపై

దాడులు అమానుషం

లింగపాలెం : ప్రైవేటు విద్యాసంస్థల సంఘ నేతలపై దాడులు చేయడం ఆమానుషం అని చింతలపూడి జోన్ ప్రైవేటు విద్యా సంస్థల అధ్యక్షుడు తోట పాపారావు ఆరోపించారు. మంగళవారం పలు విద్యా సంస్థల అధినేతలు ప్రదర్శనగా వెళ్లి తహసీల్దార్ బి. సోమశేఖర్‌కు, ఎంఈవో కె. రామారావులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో బాలిక ఆత్మహత్య విచారకరమన్నారు. ఆ బాలిక తల్లిదండ్రులను పరామర్శించడానికి వెళ్లిన ప్రైవేటు విద్యా సంస్థల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరెడ్డి, పుల్లయలను కొట్టి వారి వాహనాలను ధ్వంసం చేయడం సమంజసం కాదన్నారు. గురువారం చేపట్టే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో అందరూ పాల్గొనాలన్నారు. సాయి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జె.సాంబశివరావు, శ్రీవిద్యా సంస్థ డైరెక్టర్ చెలసాని రత్నాకర్, అనన్య విద్యాసంస్థ డైరెక్టర్ బి.రాంబాబు, విజ్ఞాన భారతి స్కూల్ కరస్పాండెంట్ సీహెచ్ సత్యనారాయణ, చైతన్య స్కూల్ కరస్పాండెంట్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీదే విజయం

ఎంపీ మాగంటి బాబు

చింతలపూడి/లింగపాలెం : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) అన్నారు. మంగళవారం లింగపాలెం గ్రామ సర్పంచ్ కుమారుడు యుగంధర్ ప్రసాద్ ఇటీవల మృతి చెందడంతో ఎంపీ పరామర్శించారు. అనంతరం ఎంపీకి స్థానిక నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా ఆయా శాఖాధికారులతో మాట్లాడిపరిష్కరించాలన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు మోరంపూడి రంగారావు, జడ్పీటీసీ గుత్తి సాయి సత్యవరప్రసాదు, ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పరసా రాజారావు, టీడీపీ మండల అధ్యక్షుడు ముసునూరి రాము, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : మాగంటి బాబు

చింతలపూడి : నియోజకవర్గంలో తరచూ కార్యకర్తలను కలుసుకుని అండగా ఉంటానని ఎంపీ మాగంటి బాబు అన్నారు. మంగళవారం యర్రగుంటపల్లి గ్రామంలో కొడాలి వరలక్ష్మి మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం పలువురు గ్రామస్థులు కొత్త పెన్షన్ల నమోదుపై ఆయన దృష్టికి తీసుకురాగా మాగంటి బాబు ఎంపీడీవో తోను, డీఆర్‌డీఏ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఊటసముద్రం ఎంపీటీసీ నాగిరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందడంతో ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, జడ్పీటీసీ రాధారాణి, సయ్యద్‌బాబు, కొడాలి శివనాగేశ్వరరావు, ఎం.ఈశ్వర్ కుమార్, తదితరులు ఉన్నారు.



పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికుల ఆందోళన

వేతన బకాయిలు చెల్లించాలి

పారిశుధ్య కార్మికుల డిమాండ్

చింతలపూడి : చింతలపూడి గ్రామ పంచాయతీలో నాలుగు నెలల వేతన బకాయిలు చెల్లించాలని పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో నినాదాలు చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని ఈ కుటుంబాలు పస్తులు ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం నాయకుడు సూర్యకుమార్ మాట్లాడుతూ ఈనెల 28లోపు జీతాల బకాయిలు పూర్తిగా చెల్లించకపోతే కార్మికులకు మద్దతుగా ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని సమర్పించారు. కలెక్టర్, పంచాయతీ అధికారులకు వినతిపత్రం పంపినట్టు తెలిపారు. ఆందోళనలో నాగమణి, ఎల్.వెంకటేశ్వరమ్మ, బి.సంజీవిని, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'మానవత' ఆవిర్భావ వేడుకలు

కామవరపుకోట : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావం పురస్కరించుకుని మంగళవారం తడికలపూడి హోమియో ఆసుపత్రి వద్ద రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవత ప్రెసిడెంట్ ఉమాశంకర్ సంస్థ మాట్లాడుతూ సంస్థను స్థాపించి 13 ఏళ్లు పూర్తయిందన్నారు. ఈ గడిచిన కాలంలో మార్చురీ ఫ్రీజర్, శాంతి రథం ఏర్పాటు, ఉచిత వైద్య శిబిరాలతో సేవలు అందించామన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్.మాధవి, గంగాధర ప్రసాద్, మద్ది సుధాకర్, కోలా శ్రీను, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మానవత ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

పెదపాడు : పెదపాడు మండల మానవత సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులు,వికలాంగులకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. పెదపాడు విఘ్నేశ్వరస్వామి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొప్పన బాజ్జి, మానవత సంస్థ సభ్యులు కుకునూరి సీతారాంప్రసాద్ (రాంబాబు), గారపాటి మోహన్‌రావు, భోగరాజు రామ్మోహనరావు, లంక లక్ష్మణరావు తదితరుల ఆధ్వర్యంలో పండ్లు, బిస్కెట్లను పలువురు వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ మానవత సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో గారపాటి శ్రీహరిన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



వ్యాధి నిరోధక
టీకాలు వేయించాలి

టివిఎల్.ప్రసన్నకుమార్,
ప్రభుత్వ వైద్యుడు, గోపన్నపాలెం

ప్రభుత్వం గర్భిణులు, బాలింతలతో పాటు చిన్నారులకు సైతం ఉచితంగా అన్ని రకాల వ్యాధులను నిరోధించేందుకు ఉచిత వ్యాధి నిరోధక టీకాలను అందిస్తుంది. పుట్టిన బిడ్డకు వెంటనే జీరో డోస్ వ్యాక్సిన్‌లు వేయించాలి. దీనివల్ల పోలియో, టిబి, తదితర వ్యాధులు రావు. దీంతో పాటు 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ తట్టు, పొంగు వ్యాధులు రాకుండా రుబెల్లా వ్యాక్సిన్‌ను వేయించాలి. గర్భంతో ఉన్నప్పుడు రూబెల్లా సోకిన మహిళలకు, పుట్టబోయే శిశువుకు జనన లోపాలు ఉంటాయి. దాని వల్ల అంధత్వం, వినికిడి లోపం, గుండె, తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున సమయానికి వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి.

● దెందులూరు

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

పెదపాడు ఎంపీపీ మోరు శ్రావణి

పెదపాడు : జాతీయ పౌర సరఫరాల కేంద్రాల ద్వారా రేషన్ కార్డులపై లబ్ధిదారులకు అందజేసే నిత్యావసర సరుకులు ప్రతినెలా సక్రమంగా పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉందని పెదపాడు ఎంపీపీ మోరు శ్రావణి అన్నారు. మంగళవారం పెదపాడు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల ఆహార సలహా సంఘ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా, నాణ్యమైన సరుకులు అందించాలన్నారు. ప్రతి గ్రామంలోనూ డిపో పరిధిలో గ్యాస్ కనెక్షన్లు లేని వారిని, రేషన్ కార్డులు లేనివారిని గుర్తించి వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంలో కొన్నిసార్లు సరఫరా అయ్యే బియ్యం నాణ్యత సరిగా లేదని, నాసిరకం గుడ్లు వస్తున్నాయని వట్లూరుకు చెందిన ఉపాధ్యాయులు మునునూరి రాంబాబు తెలిపారు. డిపోలకు సరఫరా అయ్యే బస్తాల తూకంలో తేడాలుంటున్నాయని అప్పనవీడు వీఆర్వో నూలు జయపాల్ తెలిపారు. వేలిముద్రల పడని వారికి సరుకుల పంపిణీలో ఉండే ఇబ్బందులను నివారించాలని ఆహార సలహా సంఘం సభ్యుడు ఖండవల్లి జరహా సూచించారు. సభ్యులు సూచనలు ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎస్ డీటీ ఎ.ప్రసాద్ తెలిపారు. ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం, ఆర్ఐ గాయత్రి, ఏలూరు ఏఎస్‌వో ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మోరు శ్రావణి


ఆర్టీసీ బస్సు నిలుపుదల చేసి, నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ఆర్టీసీ నిర్లక్ష్యంపై విద్యార్థుల నిరసన

దెందులూరు : ఆర్టీసీ బస్సు సమయానికి సక్రమంగా తిప్పకపోవడం వల్ల విద్యార్థులు ఆగ్రహానికి లోనయ్యారు. మంగళవారం ఆర్టీసీ బస్సును దెందులూరు మండలం మేదినరావుపాలెం, రామారావుగూడెం, శ్రీరామవరం, చల్లచింతలపూడికి చెందిన విద్యార్థులు నిలుపుదల చేశారు. 7.30 గంటలకు రావాల్సిన దెందులూరు, ద్వారకాతిరుమల బస్సు ఆర్టీసీ రద్దు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నామంటూ నిరసనకు దిగారు. దీంతో బస్సును నిలుపుదల చేసి వెంటనే బస్సును 7.30గంటలకు తిప్పేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులంతా సబ్సిడీలను సద్వినియోగించుకోండి

దెందులూరు : ప్రభుత్వం వ్యవసాయ శాఖలో రైతుల అభివృద్ధి, సంక్షేమానికి పలు పథకాల పథకాల అమలుతోపాటు సబ్సిడీపై విత్తనాలను అందిస్తుందని, రైతులు చక్కటి యాజమాన్య పద్ధతులను పాటించి అభివృద్ధి చెందాలని జిల్లా వ్యవసాయ శాఖ ఏడీ నరేంద్ర అన్నారు. మంగళవారం దెందులూరు మండలం సీతంపేటలో చంద్రన్న రైతుక్షేత్రం అనే కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ విస్తరణాధికారులు నాయుడు, షాబాజ్ ఆధ్వర్యంలో చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ చక్కటి యాజమాన్య పద్ధతులు పాటించి, ప్రభుత్వం అందించే పథకాలను, సబ్సిడీలను వినియోగించుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలన్నారు. రైతు నాయకులు రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

పెదపాడు : పంటల సాగులో రైతులకు సహాయకారిగా, వారికి అవసరమైన మెలకువలు, సాగులో సూచనలతో పాటుగా కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేసేందుకు చంద్రన్న రైతు క్షేత్రం ఉపయోగపడుపడుతుందని పెదపాడు మండల వ్యవసాయాధికారి గద్దే రమేష్ తెలిపారు. మంగళవారం పెదపాడు మండల వ్యవసాయాధికారి కార్యాలయ ఆవరణలో చంద్రన్న రైతు క్షేత్రం అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు ఖండవల్లి జరహా, ఏఈవో వెదుళ్లపల్లి శేషగిరిరావు, మోహనరావు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ఏడీ నరేంద్ర

సెయింట్ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బహుమతులు

పెదవేగి : తిరుపతి పద్మావతి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఈనెల 17, 18తేదీల్లో జరిగిన స్టూడెంట్ నర్స్ అసోసియేషన్ 27వ బియన్నీయల్ కాన్ఫరెన్స్‌లో పెదవేగి మండలం దుగ్గిరాల సెయింట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాల నర్సింగ్ విద్యార్థులు బహుమతులను అందుకున్నారు. పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌లో 4వ సంవత్సరం నర్సింగ్ విద్యార్థి గౌతమ్ మిస్టర్ స్టూడెంట్‌గా మొదటి బహుమతి పొందాడు. 100 మీటర్ల పరుగు పందెంలో 4వ సంవత్సరం విద్యార్థి లక్ష్మణ్ రెండో స్థానంలో నిలిచాడు. జావెలిన్ త్రోలో దాసుకు ద్వితీయ స్థానం, డిస్కస్ త్రోలో 3వ సంవత్సరం విద్యార్థి నాగదుర్గారావు ద్వితీయ బహుమతి పొందాడు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు అందుకున్న విద్యార్థులను నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ పాదర్ అమృతరాజు, ప్రిన్సిపాల్ జి.దేవి, పీడీ ఎన్.నల్లయ్య, అధ్యాపకులు అభినందించారు.


విద్యార్థులతో కరస్పాండెంట్ పాదర్ అమృతరాజు

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి : ఎంఈవో

దెందులూరు : విద్యార్థులకు వారానికి తప్పనిసరిగా మూడు గుడ్లు పెట్టడంతోపాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల విద్యాశాఖాధికారి సింహాద్రి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ హైస్కూలులో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు ఉండేలా భోజన నిర్వాహకులు కృషి చేయాలని, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఉన్నారు.

నేడు ఆహార సలహా
కమిటీ సమావేశం

దెందులూరు : దెందులూరు మండలం ఆహార సలహా కమిటీ సమావేశం బుధవారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని దెందులూరు తహసీల్దార్ సింహాద్రి సత్యనారాయణ తెలిపారు. ఈ ఆహార సలహా సంఘ సమావేశానికి ఏలూరు ఆర్డీవో చక్రధరరావు హాజరవుతారని, ఆహార సలహా కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

దెందులూరు :	9912392539
పెదపాడు :	9491555163
పెదవేగి :	9440614633

● టీడీపీ అభివృద్ధికి కృషి చేయాలి

దెందులూరు : టీడీపీ అభివృద్ధికి ప్రతీ కార్యకర్త పూర్తిస్థాయిలో పని చేయాలని టీడీపీ దెందులూరు మండలాధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్ (మిల్లుబాబు) అన్నారు. మంగళవారం పార్టీ మండల కార్యదర్శి నాగనబోయిన సత్యనారాయణ, పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు దూళిపాల నాగేంద్రవరప్రసాద్‌తో కలిసి మండలంలోని పలు గ్రామాల్లో బూత్ కమిటీల ఎంపిక నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నేత పప్పల జనార్ధనరావు, బీసీ సెల్ మండలాధ్యక్షుడు నున్న లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

● మోటార్ సైకిళ్లు ఢీకొని ఇరువురికి గాయాలు

పాతముప్పర్రు(పెదపాడు) :ఎదురెదురుగారెండు మోటారు సైకిళ్లు ఢీకొనడంతో ఇరువురికి గాయాలైన ఘటనపై పెదపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పాతముప్పర్రు గ్రామానికి చెందిన రుంజుల ప్రవీణ్‌కుమార్ ఈనెల 20న ఏలూరు నుంచి మోటారుసైకిల్‌పై వెళుతుండగా పెదవేగి మండలం ముండూరు గ్రామానికి చెందిన మాగంటి శ్రీనివాసరావు ఎదురుగా మోటారుసైకిల్‌పై రావడంతో ఇరువురికి గాయాలయ్యాయి. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పెదపాడు ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

● కారు ఢీకొని ఆటో డ్రైవర్‌కు గాయాలు

కలపర్రు (పెదపాడు) : వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీకొనడంతో ఆటో డ్రైవర్ గాయాలపాలైన ఘటనపై కేసు నమోదైంది. కలపర్రుకు చెందిన ఆటో డ్రైవర్ కాటూరి చంటిబాబు ఆటో కిరాయికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా కలపర్రు జాతీయ రహదారిపై బస్టాండ్ వద్ద ఆటోతో రోడ్డు దాటుతుండగా ఓ కారు అతివేగంగా వచ్చిన ఢీకొన్నట్టు చంటిబాబు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనలో చంటిబాబు తలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పెదపాడు పోలీసులు కేసు నమోదు చేసి, ఎస్ఐ కె.రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

● 'లయన్స్' ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

పెదవేగి : విజయవాడ కామినేని హాస్పటల్ సహకారంతో ఏలూరు దుర్గాతేజ లయన్స్ క్లబ్ పెదవేగి మండలం విజయరాయిలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. చక్కెర వ్యాధి, బీపీ, గుండె జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు జరిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించారు. విజయరాయితోపాటు రాయన్నపాలెం, రాట్నాలకుంట, కొండలరావుపాలెం, నడిపల్లి జగన్నాథపురం, జానంపేట గ్రామాలకు చెందిన ప్రజలు ఈ వైద్యశిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ దుక్కిపాటి సరోజిని, ఉప సర్పంచ్ ఈడ్పుగంటి నాగభూషణం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అనంత రాముమ్, కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పీవీఎస్.కృష్ణ, సభ్యులు బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

● ఉచిత కంది విత్తనాలు పంపిణీ

పెదపాడు : రైతులు తమ పంటల మధ్య, గట్ల మీద, ఖాళీ స్థలాల్లో వివిధ రకాల పంటలను వేసి ఆర్థికంగా లబ్ధిపొందాలని, ఇందుకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం ఉచితంగా రైతులకు అందజేస్తోందని పెదపాడు మండల వ్యవసాయాధికారి గద్దే రమేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం ఉచితంగా పంపిణీ చేసిన కంది విత్తనాలను మంగళవారం రైతులకు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకుడు ఖండవల్లి జరహా మాట్లాడుతూ కంది విత్తనాలను గట్ల మీద చల్లు కోవడం ద్వారా కొంత మేర ఆదాయాన్ని పొందవచ్చున్నారు. అనంతరం రైతులకు కంది విత్తనాలను, జింకును అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో శేషగిరిరావు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

● విద్యా ప్రమాణాల మెరుగునకు కృషి చేయాలి

దెందులూరు : విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రతీ ఉపాధ్యాయుడు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని ఎస్ఎస్ఏ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాస్, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాజ్యలక్ష్మి టెలీ కాన్ఫరెన్స్‌లో అన్నారు. మంగళవారం దెందులూరు మండలం కొవ్వలి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో మండల విద్యాశాఖాధికారి సింహాద్రి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో 3వ తరగతి నుంచి 8వ తరగతి వరకు 2017 సంవత్సరంలో అభ్యసన సామర్థ్యాలపై విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూక్తి

మనకోసం చేసే పని మనతోనే అంతరించిపోతుంది. పరుల కోసం చేసేది శాశ్వతంగా నిలుస్తుంది.

జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.





పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.


- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- ❖ పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- ❖ వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ❖ ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- ❖ పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ❖ ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడి పైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ మందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహారా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? :
మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు దిద్దండి



ఇరుకునపడ్డ ఇనామ్ భూములు

అన్యాక్రాంతమైనా ఉదాశీనతే

ఆలస్యంగా కళ్లు తెరిచిన అధికారులు

కొత్త చట్టం ద్వారా భూమిని రాబట్టేందుకు చర్యలు

తణుకు: తణుకు మండలం దువ్వ గ్రామంలోని గ్రూపు దేవాలయాలకు సంబంధించిన ఇనామ్ భూములు పరుల పాలయ్యాయి. సంవత్సరాలు క్రితం దేవాలయాలకు దాతలు ఇచ్చిన భూములు ఇతరులకు ధారాదత్తం అయినా పట్టించుకునే వారు కరువయ్యారు. దువ్వలోని గ్రూపు దేవాలయాలు కేశవస్వామి ఆలయం, వేణుగోపాలస్వామి, సీతారామస్వామి, నాగేశ్వరస్వామి, ముడియమ్మ అమ్మవార్లకు సంబంధించిన 28.34 సెంట్లు భూమి ఇతరుల చేతుల్లో ఉంది. దీనిని కట్టడి చేయాల్సిన దేవాదాయశాఖ , రెవెన్యూశాఖల అధికారులు చూసిచూడనట్లువ్యవహరించడం వల్లనే ఇదంతా జరుగుతుంది.

మూడు వందల సంవత్సరాలు క్రితం...

గ్రూపు దేవాలయాలకు సంబంధించి భూములను బోగం సర్వీసులకు మద్దెల సర్వీసులకు సంబంధించి అప్పట్లో ఈ భూమిని వారికి కేటాయించారు. అప్పట్లో ఆయా ఆలయాల్లో జరుగుతున్న ఉత్సవాలకు బోగం సేవలు, మద్దెల సేవలు చేసే వారికి జీవనోపాధి కోసం ఈ భూములు ఇచ్చారు. ఆలయాల్లో సేవలు చేసుకుంటూ భూమి వచ్చే ఫలసాయం మాత్రమే అనుభవించే అవకాశం ఉంది. అయితే ఆయా సేవలు కోసం ఇచ్చిన భూములను వారు కాలక్రమంలో విక్రయించుకున్నారు.

నిలిచిపోయిన సేవలు...

సంవత్సరాలు తరబడి ఉత్సవాల్లో బోగం సేవలు, మద్దెలు సేవలు ఆగిపోయాయి. ప్రస్తుతం ఉత్సవాలు సమయంలో మద్దెలువాయించడానికి వచ్చే వారికి రోజూ వారి చొప్పున జీతాలను చెల్లిస్తున్నారు. దీని వల్ల గతంలో ఇచ్చిన భూములు విక్రయాలు చేసుకోవడం వల్ల ఆలయాలకు నష్టం వాటిల్లింది.

2013లో కొత్తచట్టం...

జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో కూడా ఇలాంటి ఇనాం భూములు అన్యాక్రాంతం అయ్యాయి. దీంతో ప్రభుత్వం 2013 డిసెంబర్‌లో కొత్తచట్టం తీసుకువచ్చింది. ఈచట్టం వల్ల ఇప్పటికే పలు సేవలు కోసం భూములు కేటాయించి దేవస్థానాలకు సేవలందించని పక్షంలో ఆయా భూములను దేవస్థానంకు అప్పగించాలని చట్టంలో పేర్కొన్నారు. అయితే అప్పటికే భూములు ఇతరుల చేతుల్లోకి వెళ్లిపోయాయి.

క్రయవిక్రయాలు నిలుపుదల కోసం లేఖలు...

దేవస్థానానికి సంబంధించిన భూములకు క్రయవిక్రయాలు జరపకూడదని తణుకులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు దేవాదాయ శాఖ లేఖలు రాసింది. దీంతోఅప్పటి నుంచి రిజిస్ట్రేషన్‌లు నిలుపుదల చేయగలిగారు. అయితే ఆ భూములు ఇప్పటికి ఇతరుల చేతుల్లోనే ఉన్నాయి. దాతలు ఇచ్చిన భూములు ఇటు దేవస్థానాలకు గాని, అటు సేవలుచేసే వారికిగాని లేకుండా ఇతరుల చేతుల్లో ఉన్నాయి.

భూములను స్వాధీనం చేసుకుంటాం...

వి.హరిసూర్యప్రకాష్, గ్రూపుదేవాలయాల ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారి

ఇప్పటికే ఆయాభూములకు సంబంధించి రిజిస్ట్రేషన్‌లు ఇతర లావాదేవీలు జరపవద్దని రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు దరఖాస్తులు చేశాం. ప్రస్తుతం కొత్త చట్టం ద్వారా వచ్చిన అధికారాలు ద్వారా భూములు స్వాధీనం చేసుకుంటాం. ఆర్‌ఎస్‌ఆర్‌లో దేవస్థానం ఉమ్మడి ఇనాంగా నమోదు చేసి ఉంది. సంవత్సరకాలంలో భూమి నమోదు చేసుకోవడం జరుగుతుంది.

ముఖాముఖి తేల్చుదాం

(1వ పేజీ తరువాయి)

మండలం నరసన్నపాలెంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. కీలక అంశాలు ఏవీ చర్చకు రాకుండానే సమావేశం ముగిసింది. అత్యధిక సంఖ్యలో ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. కొందరు నంద్యాల ఎన్నికల పర్యటనలో ఉండడం, మరికొందరికి వ్యక్తిగత పనులు ఉండడమే దీనికి ప్రధానకారణం. అర గంటకుపైగా సాగిన ఈ భేటీలో కొన్నింటిపై చర్చించారు. 'ప్రత్యేకంగా గ్రామ పంచాయతీలు విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నాయి. వాటిని విస్మరిస్తున్నారు. ఫలితంగా బిల్లులు చెల్లించని పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. ఇది కరెక్ట్ కాదు. మైనర్ పంచాయతీలకు బాసటగా నిలవాలి' అని ఎమ్మెల్యేలు పట్టుపట్టారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళడం ద్వారా సమస్య పరిష్కారానికి ప్రయత్నిద్దామంటూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే వైద్యుల కష్టాలు చర్చకు వచ్చాయి. చాలామంది సుదీర్ఘకాలంపాటు ఇదే పద్ధతిలో పనిచేసినప్పటికి వారి గురించి కనీస చర్చ జరగడం లేదని, ఇప్పుడున్న పరిస్థితిలో వైద్యుల అవసరాల దృష్ట్యా ఎవరైతే కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారో వారిని పర్మినెంట్ చేయాలని మరో తీర్మానాన్ని ఆమోదించారు. ద్వారకా తిరుమల ట్రస్టుబోర్డు ఏర్పాటు మరోసారి ప్రస్తావనకు వచ్చింది. కొత్త ట్రస్టుబోర్డు ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని నిర్ణయించారు. పొగాకు రైతుల సమస్యలు మరింత పెరుగుతున్నాయని, ఈ కారణంగా కొన్నింటి పరిష్కారం ప్రభుత్వం చేతిలోనే ఉందని, ఎంఎల్ఎస్ టుబాకో 50 మిలియన్ల పంట పండించేలా రైతులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులకు ఎంజాయ్‌మెంట్ పట్టాలు ఇవ్వాలని, ఇళ్ళు మంజూరు చేయమని ఎమ్మెల్యేలు కోరారు.

గూడెం గొడవ

తాడేపల్లిగూడెంలో టీడీపీ-బీజేపీ మధ్య ఉన్న అంతరంపై, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలు, పార్టీ కార్యకర్తల ఇబ్బందులపై జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు ప్రస్తావించారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. 'ఈ అంశం సమన్వయ కమిటీలో చర్చించాల్సింది కాదు. త్వరలోనే ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. దానిలోనే తాడేపల్లిగూడెం తగాదా తీర్చే బాధ్యత మాది' అని ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కొన్నిసమస్యల విషయంలో వివిధ కోణాల్లో పరిష్కారం ఉంటుంది. ఆ దిశగానే మా ప్రయత్నం ఉందని తెగేసి చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు సీతారామలక్ష్మి సైతం దీనికి మద్దతు తెలిపారు.

కష్టపడి పనిచేద్దాం

పార్టీ కోసం కష్టపడేతత్వం మరింత అలవాటు చేసుకోవాలని మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, కె.ఎస్.జవహర్ కోరారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీకి తిరుగులేని శక్తి ఉందని, కాని దీనిని కాపాడేందుకు మరింత కష్టపడాల్సిన అవసరాన్ని కార్యకర్తలు నేరుగా క్షేత్రస్థాయికి చేర్చాలన్నారు. ఉన్న దానితో సరిపెట్టుకోకుండా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వచ్చే నెల నుంచి రేషన్ షాపుల నుంచి పంచదార సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ప్రత్తిపాటి వెల్లడించారు.

సమావేశంలో పాల్గొన్న వారు

ఎమ్మెల్యేలు ముప్పిడి వెంకటేశ్వరరావు, మొడియం శ్రీనివాసరావు, గన్ని వీరాంజనేయులు, పీతల సుజాత, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పాలి ప్రసాద్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, జగదీష్‌బాబు, బోళ్ళ రాజీవ్, ఈలి నాని, మునిసిపల్ చైర్మన్ బోలిశెట్టి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు రుణం తీర్చుకోండి

అభివృద్ధిని అడ్డుకుంటున్న జగన్‌కు బుద్ధిచెప్పాలి

పోలవరం నియోజకవర్గ టీడీపీ సమావేశంలో మంత్రి ప్రత్తిపాటి



సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

కొయ్యలగూడెం : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న చంద్రబాబు రుణాన్ని ప్రజలంతా తీర్చుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. ఎమ్మెల్యే మొడియం వెంకటేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం నరసన్నపాలెంలోని దండమూడి కల్యాణ మండపంలో జరిగిన పోలవరం నియోజకవర్గ టీడీపీ సర్వసభ్య సమావేశంలో మంత్రి మాట్లాడారు. కాపులకు రిజర్వేషన్లు అమలు చేయడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు విభేదాలు విడనాడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అభివృద్ధిని అడ్డుకుంటున్న జగన్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నంద్యాల, కాకినాడలలో భారీ మెజారిటీతో టీడీపీ గెలుస్తుందన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విభజన తర్వాత రాష్ట్రం అప్పుల్లోవున్నా.. అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు ఎక్కడా వెనుకబడలేదన్నారు. అన్ని కార్పొరేషన్‌ల ద్వారా పేదలకు రుణాలు ఇస్తున్నారని, ఇంత అభివృద్ధి చేస్తున్నా జగన్ కులాల్లో చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్‌లు తగ్గించే ప్రసక్తే లేదన్నారు. జగన్ ముద్రగడను రెచ్చగొడుతూ కుల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మంత్రి జవహర్ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి అండని అటువంటి కార్యకర్తలను ఎవరు విస్మరించినా చర్యలు తప్పవన్నారు. జగన్ ఒక విలన్‌లా ప్రవర్తిస్తున్నారే తప్ప ప్రతిపక్ష నేతగా పనిచేయడం లేదన్నారు. జిల్లాలో ఎక్కడా గ్రూపు రాజకీయాలు చేయవద్దని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ తోట సీతారామలక్ష్మి హెచ్చరించారు. కష్టపడ్డ నాయకులకు గుర్తింపు ఎప్పుడూ ఉంటుందన్నారు. జిల్లాకు అదనంగా 15 వేల పింఛన్లు ఇచ్చి ముఖ్యమంత్రి పేద ప్రజలను ఆదుకున్నారని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు అన్నారు. నియోజవర్గంలో ప్రతీ ఒక్కరూ అభివృద్ధే ధ్యేయంగా కష్టపడుతున్నారని ఎమ్మెల్యే మొడియం అన్నారు. ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, వైస్ చైర్మన్ నందిన సతీష్, జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, ఎంపీపీ అయినపర్తి చందన, టి.నరసాపురం ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాత్రి బస ఎక్కడ?

(1వ పేజీ తరువాయి)

లభిస్తుంది. అధికారులే తమ చెంతకు వచ్చి మాట్లాడుతున్నారు కాబట్టి సమస్య ఏదైనా నిర్భయంగా చెప్పుకోవడానికి వీలు ఉంటుందనేదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం. మారుమూల పల్లెల్లో రాత్రి బస చేస్తే దీని ఫలితాలు పాలనపై ప్రభావితం చేస్తాయని, నమ్మకం పెంచుతాయనేది మరో ఉద్దేశం. కాని జిల్లావ్యాప్తంగా ఏ అధికారి ఇప్పటి వరకు రాత్రి బసపై దృష్టి పెట్టలేదు. దీనికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించలేదు. ప్రభుత్వ ఆదేశాలను పాటించి తీరాల్సిందేనని జిల్లాస్థాయి అధికారులంతా రాత్రి బసకు బయలు దేరాల్సిందేనని కలెక్టర్ భాస్కర్ తాజాగా మరోసారి ప్రభుత్వ ఉద్దేశాన్ని అధికారుల ముందు ఉంచారు. దీనికనుగుణంగా సర్వం సన్నద్ధం కావాల్సిందేనని సూచనలు జారీచేశారు. వాస్తవానికి ప్రతీ వారం జరిగే శాఖాపరమైన సమీక్షలకు జిల్లా శాఖాధిపతులు విధిగా హాజరు కావాలి. ఇలాంటి తరుణంలో ఆయా సమీక్షలకు వెళ్లే ముందు రెండు, మూడు రోజులు దీనికి సరిపడినన్ని నివేదికలు సిద్ధం చేసుకోవాలి. ఇప్పటి వరకు అధికారులందరూ దీనిపైనే దృష్టి పెట్టారు. రాత్రి బస విషయంలో తత్సారం జరగడానికి ఇదే కారణంగా భావిస్తున్నారు. చాన్నాళ్ల క్రితం ప్రభుత్వం ఇలాంటి విధానాన్నే తెరముందుకు తెచ్చింది. జిల్లా కలెక్టర్‌తోపాటు మిగతా వారు ఇలాంటి బస చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు లభించిన విషయాన్ని ప్రభుత్వం పదే పదే గుర్తు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే అధికారులంతా తీవ్ర పనిఒత్తిడిలో ఉన్నారు. దీనికితోడు రాత్రి బస చేయాలంటే కనీసం రెండు రోజులపాటు మిగతా సమీక్షలను మినహాయించాలి. ఇదంతా కలెక్టర్ చేతిలోనే ఉందనేదే వీరి భావన. ఒకవైపు గృహ నిర్మాణం, ఇంకోవైపు జల వనరుల పెండింగ్ పూర్తి చేయడం, తాజాగా రూపొందించిన కొన్ని కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం అమలు చేయాల్సి రావడం వంటి అనేక లక్ష్యాలు వీరి ముందు ఉన్నాయి. ఉదాహరణకు స్వయం ఉపాధి సోపానం కింద కొందరు అధికారులు, శాఖల వారీ నెలాఖరు నాటికి లక్ష్యాలను అందుకోవాలనే భావనలో మరికొందరు క్షణం తీరిక లేకుండా ఉన్నారు. వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, డీఈవో, డీఆర్‌డీఏ, హౌసింగ్, ఉపాధి హామీ పథకం పరిధిలో ఉన్న అధికారులు ఇప్పటికే తలకు మించిన భారం మోస్తున్నారు. అయినంత మాత్రాన ఒక్క రోజు రాత్రి బస అడ్డుకాదనేది సీనియర్ అధికారుల వాదన. ప్రభుత్వం ఆదేశించింది.. అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే అనేది ప్రజా ప్రతినిధుల వాదన. ఈ వాదనలు ఎలా ఉన్నా జిల్లా స్థాయి అధికారులు తమ ప్రాంతంలో పల్లె నిద్రకు వస్తే వారి దృష్టికి అనేక సమస్యలు తీసుకువెళ్ళడానికి స్థానికులు సిద్ధంగా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విధాన ప్రకటన అనంతరం చాలా పల్లెల్లో అధికారుల రాక కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య ఇప్పటికే పెరిగింది.

కార్యకర్తల్లో అసంతృప్తి

(1వ పేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధుల పట్ల అసంతృప్తితోనే రగిలిపోతున్నారన్నారు. కొంత మంది ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు అందుబాటులో ఉండటం లేదన్నారు. నియోజకవర్గ సమస్యల పట్ల మంత్రులు దృష్టి పెట్టాలన్నారు. గ్రూపులంటూ కార్యకర్తలను విస్మయానికి గురిచేస్తున్నారంటూ ఆవేదనతో ప్రసంగించారు. ప్రసంగం అనంతరం కొద్దిసేపు స్టేజ్ మీద ఉండి సమావేశం వేదిక నుంచి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన జిల్లా సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన హాజరు కాలేదు. దీనిపై చర్చనీయాంశమైంది.

వక్ఫ్ భూముల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

విజయవాడ వక్ఫ్‌బోర్డు సూపరింటెండెంట్ షేక్ నూర్ సాహెబ్

ఇరగవరం: వక్ఫ్‌భూముల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని విజయవాడ వక్ఫ్‌బోర్డు సూపరింటెండెంట్ షేక్ నూర్ సాహెబ్ అన్నారు. ఇరగవరంలో 33.67 ఎకరాల వక్ఫ్ భూములకు కౌలువేలం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా జిల్లాలో ఉన్న వక్ఫ్ భూములన్నింటికి జిల్లా కలెక్టర్ అధికారిగా ఉండగా మండల స్థాయిలో ఉన్న వక్ఫ్‌భూములకు తహసీల్దార్ అధికారిగా ఉంటారన్నారు. గతంలో ఈ భూములన్నీ కూడా వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కింద ఉండి చాలా మట్టుకు అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 968 ఎకరాలు వక్ఫ్‌భూములుండగా అందులో 500 ఎకరాలకు ఇప్పటికే వేలంపాటలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంకా 400 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్లు గుర్తించామన్నారు. ఆక్రమించుకున్న వారికి కోర్టు ద్వారా నోటీసులు ఇచ్చి సుమారు ఆరు నెలలు పాటు వారికి వెలుసుబాటు కల్పించి అంతిమంగా వేలంపాట నిర్వహిస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రస్తుత ప్రభుత్వంలో జిల్లాలో 127 మసీదులు ఉండగా ప్రతీ ఒక్క మసీదుకు ఒక ఇమామ్‌ను, ఒక మౌజన్‌ను ఏర్పాటు చేశామన్నారు.. ఇమామ్‌కి రూ.5 వేలు, మౌజన్‌కు 3 వేలు చొప్పున గౌరవ వేతనం ఇస్తున్నామన్నారు.

ABN ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



వ్యర్థ నీరు నిల్వ ఉన్న ప్రాంతాన్ని పరిశీలించిన ఆర్డీవో

'వ్యర్థం..'పై ఆర్డీవో ఆగ్రహం

జంగారెడ్డిగూడెంలో 'వ్యర్థం..అనర్థం..' కథనానికి స్పందన

నేరుగా పరిశీలించి, కర్మాగార ప్రతినిధులపై ఆగ్రహం

నాలుగు రోజుల్లో నివేదిక ఇవ్వాలంటూ అధికారులకు ఆదేశం

జంగారెడ్డిగూడెం టౌన్ : 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన వ్యర్థం అనర్థం కథనానికి అధికారులు స్పందించారు. జంగారెడ్డిగూడెంలో సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో ఎస్.లవన్న కర్మాగార సంస్థ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రంగు మారిన, దుర్గంధం వెదజల్లుతున్న నీరంతా ఎక్కడిది.. ఎక్కడి నుంచి ఇక్కడికి వచ్చిందని ఆర్డీవో ప్రతినిధులను ప్రశ్నించారు. ఇది తమ కర్మాగారానికి సంబంధించిన నీరు కాదని సమాధానం చెప్పడంతో ఆర్డీవో మరింత ఆగ్రహానికి లోనయ్యారు. తక్షణమే ఈ వ్యర్థ నీటిని ఇక్కడి నుంచి తరలించేలా ఏర్పాటు చేయాలని ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం తహసీల్దార్ జీవీవీ.సత్యనారాయణను కర్మాగారాన్ని నేరుగా సందర్శించాలని వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారో పరిశీలించాలని ఆదేశించారు. 4 రోజుల్లో ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక అందజేయాలని తహసీల్దార్‌కు తెలిపారు. తక్షణమే సమస్య పరిష్కారం కాని పక్షంలో తానే స్వయంగా చర్యలకు పూనుకుంటానని ఆర్డీవో తెలిపారు.

● పొల్యూషన్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు స్పందిస్తూ ఇటీవల కాలంలో అందిన ఫిర్యాదుపై స్పందిస్తూ ఘటనా స్థలాన్ని పరిశీలించి, శ్యాంపిల్స్ సేకరించామన్నారు. శ్యాంపిల్స్‌పై తుది నివేదిక అందిన తరువాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.

హోరా హోరీగా బ్యాడ్మింటన్ పోటీలు

పాలకొల్లు అర్బన్ : పాలకొల్లు కాస్మో కల్చరల్ క్లబ్‌లో రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా జరుగుతున్నాయి. మంగళవారం జరిగిన పోటీల్లో మెన్స్ సింగిల్స్ విభాగంలో విశాఖపట్టణానికి చెందిన జగదీష్ శ్రీకాకుళంకు చెందిన కెపి చైతన్య మీద 21-11, 21-07తో విజయం సాధించాడు. మహిళా సింగిల్స్‌లో కర్నూలుకు చెందిన జమునారాణి పశ్చిమ గోదావరి జిల్లా ఎస్ మేఘనపై 21-06, 21-03పాయింట్లతో విజయం సాదించింది. మరో పోటీల్లో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సుధాకళ్యాణి అదే జిల్లాకు చెందిన మహ్మద్ చాందినీఆషాద్‌పై 21-13, 21-07 పాయింట్లతోను, విశాఖకు చెందిన పి.నిషిత వర్మ పశ్చిమకు చెందిన ఐ.అకనాక్షపై 21-11, 21-11 పాయింట్లుతోను, తూర్పు గోదావరికి చెందిన ఎ.అక్షిత కడపకు చెందిన కె.లెర్నీపై 21-02, పశ్చిమకు చెందిన ఆర్ఎస్ హాస్సిని తూర్పు గోదావరికి చెందిన జి.మేఘనపై 21-18, 21-16తోను, కర్నూలుకు చెందిన డి.షభనాబేగం, కడపకు చెందిన ఎస్.దీపికపై 19-21, 21-14, 21-11పాయింట్లతో విజయం సాధించారు.



మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకల్లో భాగంగా మంగళవారం తాడేపల్లిగూడెంలో 62కేజీల కేక్‌ను కట్ చేశారు.. కార్యక్రమంలో మంత్రి మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, తదితరులు పాల్గొన్నారు.

45 మండలాల్లో మినీ రైతు బజార్‌లు

గూడెంలో రూ.3.25 కోట్లతో అతి పెద్ద మార్కెట్

అదనపు జాయింట్ కలెక్టర్ షరీఫ్

గణపవరం : జిల్లాలోని 45మండలాల్లో మినీ రైతు బజార్లు ఏర్పాటు చేసేందుకు పనులు చురుగ్గా సాగుతున్నాయని అదనపు జేసీ షరీఫ్ అన్నారు. మంగళవారం గణపవరంలో రైతు బజారు ఏర్పాటుకు గణపవరం బస్టాండ్, సంత మార్కెట్ స్థలాలను ఆయన పరిశీలించారు. అరంతకం మాట్లాడుతూ జిల్లాలోని 45 మండలాల్లో మినీ రైతు బజార్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కూడలిగా ఉన్న తాడేపల్లిగూడెంలో రూ.3.25 కోట్లతో అతి పెద్ద మార్కెట్‌ను నిర్మిస్తున్నామన్నారు. జంగారెడ్డిగూడెంలో రూ.70లక్షలతో నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలో 12 రైతు బజార్లు ఉన్నాయని, గత వారం మరో 12 రైతు బజార్లు నిర్మించేందుకు అనుమతులు లభించాయన్నారు. రైతు బజార్లకు స్థలాల సేకరణ చేసి ప్రభుత్వానికి అప్పగించినట్లు జేసీ వెల్లడించారు. మరో 16చోట్ల స్థలాలు సేకరించి ప్రభుత్వ అధీనంలోకి తెస్తామని ఆయన తెలిపారు. పట్టణాల్లో నడుస్తున్న సూపర్ బజార్లకు పోటీగా ఈ రైతు బజార్లను మినీ సూపర్ బజార్లుగా తీర్చిదిద్దుతామన్నారు. బహుళ అంతస్థులుగా నిర్మిస్తున్న ఈ రైతుబజార్ల భవనాల్లో కింద అంతస్థుల్లో కూరగాయలు, పై అంతస్థులో పప్పు దినుసులతో పాటు నిత్యావసర వస్తువులు విక్రయిస్తామన్నారు. వినియోగదారులకు అతి తక్కువ ధరకే నాణ్యమైన కూరగాయలు, అపరాలు అందిస్తామన్నారు. మినీ సూపర్ బజార్లకు వచ్చే వినియోగదారులకు విశ్రాంతి, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని షరీఫ్ తెలిపారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ తహసీల్దార్ దశక వంశీ, ఆర్ఐ సంధ్యాకుమారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వై.కిషోర్, వీఆర్వోలు కన్నబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.



గణపవరంలో సంత మార్కెట్‌ను పరిశీలిస్తున్న అదనపు జేసీ షరీఫ్

జేఎన్వీ పోటీల్లో రెండో రోజు విజేతలు



హైజంప్ చేస్తున్న విద్యార్థి

పెదవేగి : పెదవేగి జవహర్ నవోదయ విద్యాలయంలో క్లస్టర్ స్థాయి పోటీలు రెండో రోజు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. విజేతల వివరాలిలా ఉన్నాయి.. **3కిలో మీటర్ల నడక :** బాలికలు 17ఏళ్ళ విభాగంలో ఎం.హర్షిత(యానాం), రుచిక(పశ్చిమ గోదావరి), 19ఏళ్ళ విభాగంలో హేమసంజన(పశ్చిమ గోదావరి) వరుస స్థానాల్లో నిలిచారు. **5కిలో మీటర్ల నడక బాలురు :** 17ఏళ్ళ విభాగంలో వీరేష్(పశ్చిమ గోదావరి), సునంద్(పశ్చిమగోదావరి),19ఏళ్ళ విభాగంలో రతన్‌రాజు(గుంటూరు),వెంకటేశ్వర్లు(గుంటూరు) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. **3కిలోమీటర్ల బాలికల పరుగు :** 17ఏళ్ళ విభాగంలో లిఖిత(పశ్చిమ గోదావరి), సుస్మిత(పశ్చిమ గోదావరి), 19ఏళ్ళ విభాగంలో శ్రావణి(పశ్చిమ గోదావరి, రుచిక(పశ్చిమగోదావరి), **5కిలో మీటర్లు పరుగు :** 19ఏళ్ళ విభాగంల్లో ఎపిహరియమ్(గుంటూరు), వంశీకృష్ణ(విశాఖపట్నం) వరుస స్థానాల్లో నిలిచారు. **ట్రిపుల్ జంప్ :** 17ఏళ్ళ విభాగం బాలురలో బద్రీనాయక్(గుంటూరు), శ్రీను(విశాఖపట్నం),19ఏళ్ళ విభాగంలో బాలకృష్ణ(శ్రీకాకుళం), బాలికలు 17ఏళ్ళ విభాగంలో సాయి శివానీ(విశాఖపట్నం), 19ఏళ్ళ విభాగంలో యామిని(విశాఖపట్నం) వరుస స్థానాల్లో నిలిచారు. **జావెలిన్ త్రో :** బాలురు 17ఏళ్ళ విభాగంలో భరత్‌దేవ్(విశాఖపట్నం), సంజిత్‌కుమార్(శ్రీకాకుళం), 19ఏళ్ళ విభాగంలో రఘు(విశాఖపట్నం), బాలికల్లో పుష్పలత(విశాఖపట్నం) వరుస స్థానాల్లో నిలిచారు.

క్లస్టర్ స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులు ఈనెల 26, 27, 28 తేదీల్లో నెల్లూరులో జరిగే దక్షిణ భారత హైదరాబాద్ రీజియన్ పోటీల్లో పాల్గొంటారని పెదవేగి నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ జి.మల్లిఖార్జునబాబు, పీఈటీ కేవీపి.శివ తెలిపారు. క్లస్టర్ స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన విద్యార్థులకు మాత్రమే రీజియన్ స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

పోటీల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనల్లో బహుమతులు అందుకున్న విద్యార్థుల వివరాలను ప్రిన్సిపాల్ జి.మల్లిఖార్జునబాబు ప్రకటించారు. సైన్స్ ప్రదర్శనలో మెల్సీశిప్రా(గుంటూరు) ప్రథమస్థానం సాధించగా, కె.రేణుక(విజయనగరం) ద్వితీయస్థానం, కె.సుధీర్(శ్రీకాకుళం) తృతీయస్థానంలో నిలిచారు. సోషల్ సైన్స్‌లో కేవీఎన్.వెంకటగోపి(గుంటూరు)ప్రథమస్థానం, బి.భార్గవి(పశ్చిమ గోదావరి) ద్వితీయస్థానం, ఎం.వెంకటరమణ(శ్రీకాకుళం) తృతీయ స్థానాలు సాధించారు. గణితంలో వై.బాలవెంకట గణేష్(గుంటూరు), పి.లయ(పశ్చిమ గోదావరి)ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచారు. ఐఈటీలో పి.లోకేష్‌నాయుడు(విజయనగరం), ఎన్.విశ్వక్(కృష్ణ) ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఎస్‌యూపీడబ్ల్యూ విభాగంలో జి.పావని(తూర్పు గోదావరి), డి.ధరణీప్రకాష్(పశ్చిమ గోదావరి) ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచి బహుమతులు అందుకున్నారు.

యాంత్రీకరణతో ఆక్వా సాగుకు ప్రోత్సాహం

మొగల్తూరు : ఇకపై ఆక్వా సాగును యాంత్రీకరణతో చేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామని మత్స్యశాఖ జేడి డాక్టర్ అంజలి తెలిపారు. మంగళవారం మొగల్తూరు పాలకమ్మ చెరువులో రొయ్యల చెరువుకు సోలార్‌పై పని చేసే నీటి పరీక్షా యంత్రాన్ని అమె ప్రారంభించి మాట్లాడారు. జిల్లాకు ప్రయోగాత్మకంగా నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో ఒక్కొక్క చెరువు వద్ద ఈ పరీక్షా యంత్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ యంత్రం యాప్‌ను రైతు సెల్‌కు అనుసంధానం చేస్తామని ప్రతీ నిమిషానికి చెరువులో నీటి పరీక్ష ఫలితాన్ని అందిస్తుందన్నారు. చెరువు నీటిలో గల పిహెచ్, అమోనియా, డి.ఎ, ఉష్ణోగ్రతల వివరాలను ఏ నిమిషానికి ఆ నిమిషం సూచిస్తుందన్నారు. త్వరలో ఆక్వా రైతులకు చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేసి రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందించి యాంత్రీకరణతో సాగు చేపడం, సహజసిద్ధంగా మత్స్యసంపదను పెంచడం ద్వారా అంతర్గత ఖర్చులు తగ్గించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో తమ శాఖలో పని చేస్తున్న 42 మంది ఎంపీహెచ్‌ఏ సిబ్బందికి నీటి పరీక్షలు నిర్వహించడంపై శిక్షణ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల మత్స్యశాఖాధికారి కొత్త రమణకుమార్, సీఫాగ్ సంస్థ ప్రతినిధి పెరుమాళ్ళు, రిలయన్స్ కో-ఆర్డినేటర్ వరహాలు, రైతులు పాల్గొన్నారు.




చెరువు నీటి పరీక్షా యంత్రాన్ని పరిశీలిస్తున్న మత్స్యశాఖ జేడీ అంజలి

అగ్ని ప్రమాదాలు నివారించాం

కొవ్వూరు : జిల్లాలో గతంతో పోలిస్తే అగ్ని ప్రమాదాలు పూర్తిగా నివారించగలిగామని అగ్ని మాపకశాఖ జిల్లా అధికారి ఏవీ.శంకరరావు అన్నారు. మంగళవారం కొవ్వూరు అగ్నిమాపక శాఖా కార్యాలయాన్ని తనిఖీ చేసి, అనంతరం విలేకరులతో మాట్లాడారు. అగ్ని ప్రమాదాల నివారణపై నిరంతరంగా పాఠశాలలు, పరిశ్రమల్లోనూ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న 13 ఫైర్ స్టేషన్‌లతోపాటు కుక్కునూరులో తాత్కాలికంగా ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. నల్లజర్లలో కొత్త ఫైర్ స్టేషన్‌కు, కుక్కునూరులో శాశ్వత ఫైర్‌స్టేషన్‌కు ప్రతిపాదనలు అందించామన్నారు. నరసాపురం, తణుకు, భీమవరం ఫైర్ స్టేషన్‌ల మరమ్మతులకు ప్రతిపాదనలు అందించామన్నారు. విపత్తులు సంభవించినపుడు చర్యలు చేపట్టడానికి జిల్లాలో ఉన్న 14స్టేషన్‌లకు గాను 8 స్టేషన్‌లకే రిస్క్యూ బోట్‌లను అందించామన్నారు.రోడ్డు ప్రమాదాల్లో వాహనాల్లో చిక్కుకున్న క్షతగాత్రులను రక్షించడానికి ఏలూరు, భీమవరం వంటి స్టేషన్‌లకు మాత్రమే పవర్ కట్టర్స్ అందించామన్నారు.

గ్రామాలలో ఎవరికైనా అనారోగ్యం చేస్తే వెంటనే పరిగెత్తేది పీఎంపీలు లేదా ఆర్ఎంపీల వద్దకే.. ఇప్పటికీ గ్రామాలలో అందే ప్రాథమిక వైద్యసేవల్లో వారిదే పైచేయి.. చిన్నపాటి అనారోగ్య సమస్యలు తలెత్తితే ప్రజలు వారినే ఆశ్రయిస్తుంటారు..అయితే వారి సేవలకు చట్టబద్ధత కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు.. ఇప్పుడు దశాబ్దాల వారి పోరాటం ఫలించనుంది. ప్రజాసేవలో ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను గుర్తిస్తూ వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం అందించే వైద్య సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాలకు అందించడానికి చట్టబద్దత దోహదపడుతుందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గ్రామీణ వైద్యుల ఖుషీ

- పీఎంపీ, ఆర్ఎంపీల సేవలకు చట్టబద్ధత
- ప్రభుత్వ నిర్ణయంపై హర్షం
- జిల్లాలో సేవలందిస్తున్న నాలుగువేలకు పైగా వైద్యులు

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

పీఎంపీ, ఆర్ఎంపీల చట్టబద్ధత విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. జీవో విడుదల చేసేందుకు అంగీకరించారు. ఫలితంగా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో వైద్యసేవలు అందిస్తున్న పీఎంపీలకు చట్టబద్ధత రానుంది.అలాగే వైద్యసేవలు అందించడంతో పాటు మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు చేసే చట్టబద్దత ప్రైవేటు మెడికల్ ప్రాక్టిషనర్ (పీఎంపీ), రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్ఎంపీ)లకు లభించనుంది. జిల్లాలో దాదాపు రెండు వేల మంది పీఎంపీలు మరో రెండువేల మంది ఆర్ఎంపీలు వైద్యసేవలు అందిస్తున్నారు. వీరితో పాటు జిల్లాలో వివిధ రకాల సర్టిఫికెట్లు ఉండే మరో నాలుగువేల మంది పల్లెల్లో వైద్యసేవలు అందించడంలో కీలకంగా ఉంటున్నారు.

40 ఏళ్లుగా పోరాటం..

వాస్తవానికి 1962లో పీఎంపీ అసోసియేషన్ ఏర్పడింది. ఇప్పటిదాకా అసోసియేషన్ ఆధ్వర్యంలోనే వైద్యులు సేవలు అందిస్తూ వస్తున్నారు. అప్పటి నుంచి తమకు చట్టబద్దత కల్పించాలంటూ పోరాటాలు సాగుతున్నాయి. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యుల నుంచి అభ్యంత రాలు రావడంతో మరుగున పడుతున్నది. నిజానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పరిధిలో ఉండే వైద్యుల వద్ద సేవలు అందించి సర్టిఫికెట్ పొందినవారే పీఎంపీలుగా కొనసాగుతున్నారు. వీరికి చట్టబద్ధత కల్పించినట్లైతే వైద్యసేవల్లో ఇబ్బందులు తప్పవంటూ ఐఎంఎ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతూ వచ్చాయి. పదేళ్ళ క్రితం నుంచే పీఎంపీ,ఆర్ఎంపీలకు చట్టబద్దత కల్పించే విషయమై కసరత్తు వేగవంతమైంది. గత ప్రభుత్వ హయాంలోను పీఎంపీలకు చట్టబద్దతపై జీవో విడుదల చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులో శిక్షణ ఇప్పించారు. అయినా సరే చట్టబద్దత ఆచరణలో సాధ్యం కాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా చట్టబద్దత కల్పించేందుకు జీవో విడుదలచేయనున్నట్లు ప్రకటించారు. దాంతో పీఎంపీ, ఆర్ఎంపీల్లో హర్షం వ్యక్తమవుతోంది.

ప్రయోజనం చాలా ఉంది ..

పీఎంపీలకు చట్టబద్దత కల్పించడం వల్ల చాలా ప్రయోజనం ఉంటుంది. ఇప్పుడు అందిస్తున్న సేవలే కొనసాగుతాయి. అయినా సరే ఆసేవలకు గుర్తింపు లభించడం మంచి పరిణామం. ప్రభుత్వం జీవో విడుదల చేస్తే ఇంకా ఎటువంటి ప్రయోజనాలు పొందే అవకాశం ఉందో తెలుస్తుంది. గత ప్రభుత్వ హాయంలో పీఎంపీలకు గుర్తింపునిచ్చేందుకు శిక్షణ కూడా ఇచ్చారు. జిల్లాలో దాదాపు 1200 మంది పీఎంపీలు ఏలూరు, తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణ పొందారు. సర్టిఫికెట్‌లు మాత్రం ఇవ్వలేదు. తాజాగా సర్టిఫికెట్‌లు పొంది చట్టబద్దత కల్పించేందుకు అవకాశం ఉంటుంది.

- వీబీటీ రాజు, పీఎంపీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తాడేపల్లిగూడెం



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసిన పీఎంపీ అసోసియేషన్ సభ్యులు

పీఎంపీ, ఆర్ఎంపీలకు చట్టబద్దత నిర్ణయంపై హర్షం

కొవ్వూరు : పీఎంపీ, ఆర్ఎంపీ 40ఏళ్ల పోరాటానికి చట్టబద్దత హక్కులు కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పశ్చిమ గోదావరి జిల్లా పీఎంపీ, ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఏవీవీఎస్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, పీఎంపీ, ఆర్ఎంపీలకు శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రాలతోపాటు చట్టబద్ధమైన హక్కులు కల్పించడానికి మంగళవారం జీవో జారీ చేస్తామని ఈ నెల 21న రాష్ట్ర సచివాలయంలో ప్రకటించారన్నారు. శిక్షణలో భాగంగా ఆరు నెలల పాటు మెడికల్ కళాశాలల్లో మూడు నెలల పాటు ప్రభుత్వాసుపత్రుల్లో మరో మూడు నెలలు 104వాహనాల ద్వారా గ్రామాల్లో వైద్య సేవలందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణ అనంతరం వైద్య సేవలను గుర్తించి గ్రామాల్లో వైద్య సేవలందించేందుకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి కామినేని శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు పి.సత్తిరాజు, కార్యదర్శి ఎస్‌కె.మీరా సాహేబ్, సెక్రటరీ జ్యోతిర్మయి పాల్గొన్నారు.

చట్టబద్దతో ప్రయోజనమేంటి..

చట్టబద్దత కల్పిస్తే పీఎంపీలు,ఆర్ఎంపీలు పారామెడికల్ బోర్డు ఆధీనంలోకి వెళ్ళనున్నారు. ప్రస్తుతం నర్సులు, కాంపౌండర్లు ఇతర వైద్యసేవలు అందించే సిబ్బంది పారామెడికల్ బోర్డు పర్యవేక్షణలో ఉంటున్నారు. ఇకపై అదే మాదిరిగా పీఎంపీలు, ఆర్ఎంపీలకు చట్టబద్దత లభించనుంది. ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రులకు సిఫార్సు చేసే అవకాశం వీరికి లభిస్తుంది..

ఎన్నాళ్ళుగా ఎదురు చూస్తున్నాం



పీఎంపీలకు,ఆర్ఎంపీలకు చట్టబద్దత కల్పించాలని ఎన్నాళ్ళనుంచో పోరాటాలు చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆమేరకు చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల పీఎంపీలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు చట్టబద్దత లభించనుంది. ఇప్పటివరకు సేవలు అందిస్తున్నప్పటికీ గుర్తింపు లేదు. ఇకపై అటువంటి గుర్తింపు లభించనుంది.

- వర్తనపల్లి కాశీ, పీఎంపీ, తాడేపల్లిగూడెం

మా కల ఫలించింది



పీఎంపీ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించి వారికి శిక్షణా తరగతులు, సర్టిఫికెట్లు అందజేస్తామని ప్రకటించడం హర్షనీయం. ఎప్పటినుంచో పీఎంపీ వైద్యులు గుర్తింపుకోసం ఎదురు చూస్తున్నారు. ఇన్నాళ్ళకు మా కల ఫలించింది. దీని వల్ల పీఎంపీలు గ్రామాలలో మరిన్ని సేవలు చేసేందుకు వీలుంటుంది.

- దాసరి సతీష్‌కుమార్, మండల పీఎంపీ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, పెంటపాడు

పీఎంపీలకు తొలి ప్రాధాన్యం ఇస్తే బావుంటుంది



నేను ఈ వృత్తిలోకి వచ్చి ఇప్పటికి సుమారు 34 సంవత్సరాలు అవుతోంది. 1979-83 వరుకూ తణుకులోని ప్రముఖవైద్యులు ఎంఆర్ కృష్ణంరాజు, డి.బ్రహ్మానందం వద్ద శిక్షణ తీసుకున్నా. అనంతరం 1984 నుంచి పీఎంపీగా సేవలు అందిస్తున్నా. ప్రభుత్వం మాకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్లు అందజేస్తుండటం చాలా ఆనందంగా ఉంది. యూనియన్‌లో ఉన్న పీఎంపీలకు తొలి ప్రాధాన్యం ఇస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం.

- సత్యనారాయణ, మండల పీఎంపీ అసోసియేషన్ కోశాధికారి, పెంటపాడు

అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చేరితే వైద్యుడే దేవుడు.. రోగులకు వైద్యం అందించడంలో డాక్టర్ తర్వాత నర్సులదే బాధ్యత.. వారి సేవలు రోగులకు కీలకం.. వైద్యం చేసేది డాక్టర్ అయినా రోగులకు సేవలందించడంలో నర్సులదే ప్రధానపాత్ర. అటువంటి నర్సు లకు వైద్యంపై అవగాహన లేకపోతే రోగుల ప్రాణాలమీదకే వస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో పనిచేసే నర్సుల సేవల్లో నిరక్ష్యం, అవగాహన లేకపోవడం, సరైన శిక్షణ లేకపోవడం వంటివి కనిపిస్తున్నాయి.. నర్సింగ్ పూర్తిచేసిన 45 శాతం మందిలో కనీస నైపుణ్యం ఉండడం లేదని ఉద్యోగ నైపుణ్యాలను అంచనా వేసే ఆస్పైరింగ్ మైండ్స్ అనే సంస్థ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన సర్వేలో తేలింది. వీరిలో దాదాపు 40 శాతం మందికి రోజువారీ వాడే వైద్య పరికరాలపై కనీస అవగాహన లేదని తేలింది. ఈ నేపథ్యంలో నర్సులు అందించాల్సిన సేవలు, అవగాహనలేమిపై నర్సుల అభిప్రాయాలతో ప్రత్యేక కథనం...

రోగులకు సాంత్వన కావాలి

- రోగులకు సేవలు అందేది నర్సులతోనే
- అవగాహన లేని నర్సింగ్‌తో రోగులకు ఇబ్బందులు

భీమవరం రూరల్ : నర్సుల నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు బలవుతున్న సంఘటనలు ఉంటున్నాయి.. ఒక ఇంజక్షన్ బదులు మరొకటి చేయడం వల్ల వైద్యం వికటించడం, గర్భిణులు ప్రసవించిన తరువాత పేగు పేగును తీయడంలో నిర్లక్ష్యధోరణి వల్ల పురిటిగుడ్డులు చనిపోవడం, ఇంజక్షన్‌లు చేయడంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల సెప్టిక్‌లు కావడం వం టివి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇలాంటి సంఘటనలు ప్రైవేట్, ప్రభుత్వాసుపత్రుల్లో గతంలో చోటు చేసుకోవడం, దానిపై బాధితులు ఆందోళన చేయడం వంటివి జరిగాయి. వైద్యం పట్ల జాగ్రత్త, అవగాహన కలిగిన నర్సులు చేసినప్పుడు ఇలాంటివి తలెత్తే అవ కాశం ఉండదు. శిక్షణ పొందిన సమయంలో అవగాహన లేకుండా నర్సుల వృత్తికి రావడం వల్లే ఇలాంటివి కూడా చోటు చేసుకుంటున్నాయి..

గ్రామాలలో వీరి సేవలే ఆసరా..

గ్రామాలలో ప్రభుత్వ ఆసుప్రుతల స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంల అందిస్తున్న వైద్యసేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. వారి సూచనలే గర్భిణీలకు, బాలింతలకు సహకారంగా నిలుస్తున్నాయి. గర్భిణీలకు ప్రసవ సమయంలోను, ప్రసవం అనంతరం వైద్యుని వెనకాల వుండి సేవలు అందిస్తుంటారు. రోజు ఆసుపత్రికి వచ్చే రోగులకు రోగాలకు సంబంధించిన ఇంజక్షన్‌లు, వారు వాడే మందులు ఏ విధంగా వాడాలన్న దానిపై సూచనలు ఇస్తుంటారు. ఈ సందర్భంగా ఏమాత్రం తప్పిదాలు జరిగినా ప్రాణాలకే ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేస్తున్న నర్సులకు శిక్షణ ఇచ్చిన సమయంలో వారు సరిగా శిక్షణ పొందకపోవడం వల్ల ఇటువంటి ఇబ్బందులు తలెత్తుతుంటాయని సీనియర్లు చెబుతున్నారు.

శిక్షణ పొందిన తరువాతే వైద్యసేవల్లోకి..

స్టాఫ్‌నర్సులుగా వైద్యవృత్తిలోకి రావాలంటే నాలుగు సంవత్సరాలు ప్రత్యేక శిక్షణ పొందాల్సి ఉంటుంది. జనరల్ నర్సు మెడివైఫ్ (జీఎన్ఎం)శిక్షణ పొందిన తరువాతే స్టాఫ్‌నర్సులుగా ప్రభుత్వాసుపత్రిలో పనిచేయాలి. అక్కడ ఇచ్చే వైద్యశిక్షణే ఆసుపత్రుల్లో వైద్య సేవలు రోగులకు అందించడానికి ఉపయోగపడతాయి.ప్రస్తుతం వైద్యసేవలు చేస్తున్న ఏఎన్ఎంలు 18 నెలలు శిక్షణ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ ఫీమేల్ ట్రైనింగ్ పొందిన తరువాతే వస్తారు. అక్కడ కూడా వీరు గ్రామాల వారీగా వైద్యసేవలు అందించడంపై శిక్షణ ఇస్తారు.

సబ్‌సెంటర్ల ద్వారా ప్రజలకు వైద్యం

గ్రామాల్లో సబ్ సెంటర్లలో ఉండే ఏఎన్ఎంల ద్వారానే ప్రజలకు వైద్యసేవలు అందుతుంటాయి. వీరు రోజూ సబ్‌సెంటర్లకు వెళ్ళడం, గర్భిణీల వివరాలు నమోదు చేసుకోవడం, వారికి కావలసిన ఐరన్ టాబ్లెట్‌లు, విటమిన్స్‌కు సంబంధించిన మందులను అందించడం, ఎప్పటికప్పుడు జనరల్ చెకప్ చేయడం వంటి సేవలు అందిస్తున్నారు. పెద్ద సమస్య ఉన్న వారికి ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యం చేయించాల్సి ఉంటుంది. వాటితో పాటు చిన్నపిల్లలకు ప్రభుత్వం ఉచితంగా అందించే వ్యాక్సిన్‌లను నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు వేయడం, నులిపురుగులు, ఇతర సంబంధించిన నివారణ మందులను కూడా అందించడం వంటి సేవలు అందించాల్సిన బాధ్యత వీరిదే..

అంకితభావం కొరవడుతోంది



ఏఎన్ఎం కోర్సుచేసి ఆసుపత్రులకు వచ్చేవారికి అంకితభావం కొరవడుతోంది. దాన్ని ఒక వృత్తిగానే భావిస్తున్నారు తప్ప సేవాదృక్పథం ఉండటం లేదు. దీంతో రోగుల పట్ల ప్రేమ కొరవడుతోంది. వారితో ఘర్షణలు కూడా పడే సందర్భాలు చోటుచేసుకుంటున్నాయి.

- కె.భారతి, స్టాఫ్ నర్స్, మాధవరం, తాడేపల్లిగూడెం రూరల్

ప్రేమతో సేవచేస్తే సగం జబ్బు పోతుంది



రోగులపట్ల ప్రేమగా మెలగాలి. అప్పుడే రోగు లకు సగం మనోధైర్యం వస్తుంది. మనం చేసే వైద్యం సగముంటే మనం చూపించే ఆప్యాయత మిగిలి న జబ్బును తగ్గించేలా ఉండాలి. అప్పుడే నర్సు వృత్తిపట్ల గౌరవం పెరు గుతుంది. ఇప్పటికీ మదర్ థెరిస్సాను మనం గుర్తుంచుకుంటున్నామంటే సేవకు ఎంత గుర్తింపు ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

- ఎం.శాంతకుమారి, జగన్నాథపురం, తాడేపల్లిగూడెం రూరల్

ప్రాక్టికల్ నాలెడ్జ్ ఉండడం లేదు



18 సంవత్సరాల నుంచి నర్సింగ్ వృత్తిలో ఉంటున్నాను. అప్పట్లో ఆసుపత్రిలతో పాటు నర్సింగ్ కళాశాలలు అనుబంధంగా ఉండేవి. దీంతో మూడున్నర సంవత్సరాల్లో ప్రాక్టికల్స్ ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం ప్రైవేటు కళాశాలల్లో అటువంటి విద్య లేదు. ఒక నెల, లేదా రెండు నెలల్లో ఇంజక్షన్ చేయడం, సిలైన్ పెట్టడం మాత్రమే వస్తుంది. పూర్తిస్థాయిలో వారికి పని చేసే విధానం అర్థంకాదు.

- సీహెచ్ సునీత, స్టాఫ్ నర్సు, తణుకు

రోగి సమస్యను అర్థం చేసుకోవాలి



రోగి స్థితిగతులను నర్సు ముందుగానే అంచనా వేయగలగాలి. ముందస్తు చర్యగా రోగి బీపీ, పల్స్, టెంపరేచర్‌లను సేకరించాలి. రోగి అనారోగ్యాన్ని వేలెత్తి చూపకుండా రోగిలో ధైర్యం నింపేలా చిరునవ్వుతో పలకరించాలి.

- బి.ఉషారాణి, సీనియర్ నర్సు

అవగాహన లేనివారితో ఇబ్బందులే



ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్‌లలో సరైన అవగాహన కల్పించకపోవడంతో రోగుల పట్ల ఎలా ప్రవర్తించాలనే వాటిపై అవగాహన లేక కొంతమంది నర్సుల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వైద్యం ఎలా అందించాలన్న దానిపై పూర్తి అవగాహన ఉంటే రోగులకు మెరుగైన సేవలు అందించవచ్చు.

- బి.రత్నకుమారి, స్టాఫ్‌నర్సు, భీమవరం ప్రభుత్వాసుపత్రి

బాధ్యతాయుతమైన వృత్తి ఇది



రోగి ఆసుపత్రికి వచ్చినప్పటి నుండి తిరిగి వెళ్ళే వరకు పూర్తి బాధ్యత నర్సు మీద ఆధారపడి ఉంటుంది. రోగి పరిస్థితిని బట్టి తక్షణమే ప్రాథమిక వైద్యం ప్రారంభించాల్సి ఉంటుంది. అత్యవసరమైతే డాక్టర్ సలహా మేరకు ఎమర్జెన్సీ డ్రగ్ ఇవ్వవచ్చు. తరువాత డాక్టర్‌కు వివరించాల్సి ఉంటుంది.

- పి.లీలామాధవి, సీనియర్ నర్సు, జంగారెడ్డిగూడెం టౌన్

ఆటలంటే ఇష్టపడని చిన్నారులు ఉండరు. ఆటలతో శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం పెరుగుతాయి. అయితే ఆటలతో పిల్లల చదువు పాడవుతుందని భావించే తల్లిదండ్రులు ఎందరో ఉన్నారు. కానీ వారిలో కొంతమంది తల్లిదండ్రులు మాత్రం ఆటపాటలతో కూడిన విద్యాభ్యాసం కావాలని కోరుకుంటున్నారు. అలాంటి తల్లిదండ్రుల ఆశలు, ఆలోచనల నడుమ క్రీడల్లో రాణిస్తున్నారు కొంతమంది విద్యార్థులు. విద్యార్థులను క్రీడల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్న విద్యాలయాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు(జేఎన్వీ) ముందు వరుసలో ఉంటున్నాయి. పెదవేగిలోని జేఎన్వీలో రెండు రోజులపాటు జరిగిన క్లస్టర్ స్థాయి అథ్లెటిక్ పోటీల్లో 8జిల్లాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం యానాం నుంచి జేఎన్వీ విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో అధిక శాతం మంది విద్యార్థులు గ్రామీణ వాతావరణం నేపథ్యం ఉన్న వారే. వారిలో ఎక్కువ మంది సామాన్య రైతు కుటుంబీకులే కావడం గమనార్హం. క్రీడల్లో రాణిస్తున్న ఆ వి ద్యార్థులు భవిష్యత్‌ను ఏవిధంగా మల్చుకోవాలను కుంటున్నారో వారి మాటల్లోనే..

- పెదవేగి



ఆటలే ఆలంబనగా.. భవిష్యత్‌కు బాటలు..!

జేఎన్వీ విద్యార్థుల మనోగతం

పోలీస్ అవుతా..



క్లస్టర్‌స్థాయి 17ఏళ్ళ విభాగంలో 200మీటర్లు, 400మీటర్లు పరుగు పందెంతోపాటు ట్రిపుల్ జంప్‌లోనూ ప్రథమ స్థానంలో నిలిచా. జాతీయస్థాయి పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శనతో పతకాలు సాధిస్తా. గతేడాది జరిగిన పోటీల్లో పాల్గొన్న అనుభవం ఈసారి పతకాల సాధనకు దోహదపడింది. భవిష్యత్‌లో పోలీస్ ఉద్యోగిని కావడమే తన లక్ష్యం..

- బి.బద్రీనాయక్, గుంటూరు

సివిల్స్‌లో రాణించడమే ధ్యేయం..



పెదవేగిలో జరిగిన క్లస్టర్‌స్థాయి పోటీల్లో 19ఏళ్ళ విభాగంలో 100మీటర్లు, 1500మీటర్లు పరుగు పందెంలో ప్రథమస్థానంలో నిలిచా. గతేడాది శ్రీకాకుళంలో జరిగిన క్లస్టర్‌స్థాయి పోటీల్లో 200మీటర్లు, 600మీటర్లు పరుగుపందెంలో ప్రథమంగా నిలిచా. సివిల్స్‌లో ర్యాంకును సాధించడమే ధ్యేయంగా ఇప్పటి నుంచే కృషి చేస్తున్నా.

- డి.సువర్ణ, తూర్పు గోదావరి

రైల్వేలో ఉద్యోగం సంపాదిస్తా..



110మీటర్లు హర్డిల్స్, 400మీటర్ల హర్డిల్స్, ట్రిపుల్ జంప్‌లో ప్రథమంగా నిలిచా. గతేడాది స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీల్లో ఖోఖోలో ప్రథమ స్థానం సాధించా. భవిష్యత్‌లో రైల్వే ఉద్యోగం చేయడమే నా ముందున్న లక్ష్యం.

- పి.బాలకృష్ణ, శ్రీకాకుళం

ఆర్మీలో చేరతా..



400మీటర్ల పరుగు పందెంతోపాటు జావెలిన్ త్రో, డిస్కస్ త్రోలో పతకాలు వచ్చాయి. గతేడాది జరిగిన పోటీల్లో 400మీటర్ల పరుగులో ప్రథమస్థానంలో నిలిచా. ఆర్మీలో చేరి, దేశ సేవలో పాల్గొనాలనేదే తన లక్ష్యం.

- పి.భరత్‌దేవ్, గుంటూరు

నేవీలో చేరతా..



గతేడాది జాతీయస్థాయిలో జరిగిన పోటీల్లో 14ఏళ్ళ విభాగంలో 100మీటర్లు, 200మీటర్ల పరుగులో పతకాలు సాధించా. అదే స్ఫూర్తితో ఇప్పుడు 17ఏళ్ళ విభాగంలో క్లస్టర్ పోటీల్లో 100మీటర్లు, 200మీటర్లతోపాటు 400మీటర్ల రిలేలో ప్రథమస్థానంలో నిలిచా. క్రీడల్లో రాణిస్తూనే భవిష్యత్‌లో నేవీ అధికారిగా ఎదగాలనేదే తనలక్ష్యం..

- పి.దేముడు, విశాఖపట్నం

ఎయిర్‌ఫోర్స్‌లో చేరతా..



క్రీడలే వేదికగా భవిష్యత్ దిశగా ముందడుగు వేస్తా. క్రీడల్లో రాణిస్తే ఏ రంగంలోనైనా అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. జాతీయ స్థాయితోపాటు స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ఇండియా(ఎస్‌జీఎఫ్ఐ) పోటీల్లోనూ పతకాలు సాధించా. ఇప్పుడు జరిగిన పోటీల్లో 17ఏళ్ళ విభాగంలో షాట్‌పుట్, లాంగ్‌జంప్‌తోపాటు రిలే పరుగులోనూ ప్రథమస్థానంలో నిలిచా. భవిష్యత్‌లో ఎయిర్‌ఫోర్స్‌లో చేరడమే లక్ష్యం.

- సీహెచ్.శ్యామ్, విశాఖపట్నం

పోలీస్ కావడమే లక్ష్యం..



తండ్రి ఆటో డ్రైవర్. చదువులో మెరుగ్గా ఉండడంతో జేఎన్వీలో చేరా. క్లస్టర్ స్థాయిలో 19ఏళ్ళ విభాగంలో హైజంప్‌తో పాటు 100మీటర్ల పరుగులో ప్రథమంగా నిలిచా. జాతీయస్థాయి పోటీల్లో గెలవడమే ధ్యేయంగా కృషి చేస్తున్నా. భవిష్యత్‌లో మాత్రం పోలీస్‌ను అవుతా..

- ఎం.యువరాజ్, తూర్పు గోదావరి

ఐఏఎస్ లక్ష్యం..



100మీటర్లు, 200మీటర్ల పరుగులో ప్రథమంగా నిలిచా. గతేడాది విశాఖపట్నంలో జరిగిన పోటీల్లోనూ పతకాలు అందుకున్నా. భవిష్యత్‌లో ఐఏఎస్ కావడమే తన లక్ష్యం. దీనికోసం ఎంత కష్టమైనా భరిస్తా. అనుకున్నది సాధిస్తా..

- కె.చంద్రశేఖర్, శ్రీకాకుళం

దిగుబడులు పెంచడమే చంద్రన్న క్షేత్రం లక్ష్యం

పెనుగొండ : సేద్యంలో ఖర్చు తగ్గించి ఆరోగ్యకరమైన ఉత్పత్తులను అందించేలా రైతులను తీర్చిదిద్దడమే చంద్రన్న రైతు క్షేత్రం శిక్షణా కార్యక్రమం లక్ష్యమని పెనుగొండ మండల వ్యవసాయాధికారి వై. రాఘవేంద్రరావు తెలిపారు. పెనుగొండ మండలం నడిపూడి గ్రామంలో మంగళవారం చంద్రన్న రైతు క్షేత్రం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. క్షేత్రానికి పది ఎకరాలు భూమిని ఎంపిక చేశామమని, భూసార పరీక్షలను అనుసరించి రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ, జీవన ఎరువుల వాడకం పెంచుతామన్నారు. అలాగే సస్యరక్షణలో శత్రు,మిత్ర పురుగుల నిష్పత్తిని బట్టి సస్యరక్షణ చర్యలు చేపడతామన్నారు. పెట్టుబడి వ్యయం తగ్గించడంపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.

డాక్టర్ సలహా



అవసరానికి మించిన యాసిడ్‌లతో రాళ్లు ఏర్పడతాయి

డాక్టర్ కేవీవీ సత్యనారాయణదొర

ఎక్కువ శాతం రోగులలో శరీరంలో అవసరానికి మించి ఆగ్జాలిక్‌యాసిడ్, యూరిక్ యాసిడ్, కాల్షియం ఉత్పత్తి వలన మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయి. నడుం వెనుక నుంచి ముందుకు నెప్పిరావడం, మూత్రం సరిగా కాకపోవడం, జ్వరం రావడం, వాంతులు కావడం ఈ వ్యాధి లక్షణం. 3 నుంచి 9 మిల్లిమీటర్ల సైజు ఉన్న రాళ్లు మందులతో కరుగుతాయి. 10 మిల్లిమీటర్ల సైజు దాటిన రాళ్లను ఆపరేషన్ చేసి తొలగించాలి. యాసిడ్‌లు తయారుకు కారణమయ్యే వంకాయ, కాలిఫ్లవర్, క్యాబేజీ, టమోటా తినకూడదు.

● పెనుగొండ

ఆహార కల్తీని ఉపేక్షించకండి

సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

పోడూరు : ప్రజారోగ్యానికి భంగం కలిగించే ఆహార కల్తీని ఉపేక్షించవద్దని, ఆహార కల్తీలు ప్రమాదకరమని వీటిపై ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాలని నరసాపురం సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ అన్నారు. పోడూరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆహార సలహా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆహారాన్ని కల్తీ చేసి విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని, తినుబండారాలు, భోజన, కాఫీ హోటళ్లు వంటి వాటిపై స్థానిక అధికారులు నిఘా పెట్టాలన్నారు. అపరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేసినా, విక్రయించినా నేరమేని, ఇలాంటి వాటిపై సలహా కమిటీ సభ్యులు సమాచారం ఇవ్వాలని అన్నారు. అంగనవాడీ కేంద్రాల్లో బాలలకు అందించే పౌష్టికాహారంలో నాణ్యత లోపిస్తోందని, చిన్నారులు అనా రోగ్యానికి గురవుతున్నారని ఆచంటకు చెందిన సభ్యులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లను అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. సభలో పోడూరు సీతారామా ఎంటర్‌ప్రైజెస్ హెచ్‌పీ గ్యాస్ డీలర్ పి.లక్ష్మీ నారాయణ దీపం పథకం కింద లబ్ధిదారులకు అందజేసిన గ్యాస్ కనక్షన్ల వివరాలను సబ్ కలెక్టర్‌కు అందజేశారు. ఇంకా గ్యాస్ కనక్షన్లు తీసుకోని వారిని పేదవారిగా గుర్తించి వారికి రూ.1000కి బదులుగా రూ.700 లకే గ్యాస్ కనెక్షన్ ఇచ్చి డీలర్లు సేవా దృక్పథంతో సేవలందించాలని సబ్ కలెక్టర్ కోరారు. పోడూరు మండల రేషన్‌షాపు డీలర్ల సంఘం అధ్యక్షుడు కడలి చలపతిరావును రేషన్ షాపుల్లో కార్డుదారులకు పంపిణీ చేస్తున్న సరుకులపై ఆరా తీశారు. రెండు నెలలు క్రితం క్యాష్‌లెస్‌గా పంపిణీ చేసిన సరుకులు నిమిత్తం బ్యాంకుల్లో డీలరుకు వచ్చి రూ.3వేలు నుంచి రూ.4వేలు వరకు బ్యాలెన్స్‌లు తగ్గిపోయాయని అసోసియేషన్ చైర్మెన్ చలపతిరావు ఆయనకు వివరించారు. దీంతో ఆయన స్పందించి పైఅధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామన్నారు. సభలో ఆహార సలహా కమిటీ సభ్యులు దొంగ నాగార్జున, కె.నరసింహరావు, ఎన్.అంజిబాబు తదితరులు పలు సలహాలు సూచనలు చేయగా నరసాపురం డివిజన్ సివిల్ సప్లయ్ ఆఫీసర్ ఎన్.సుబ్బరాజు, పోడూరు, ఆచంట తహసీల్దార్లు కె.శ్రీరమణి, కె.రాజేంద్రప్రసాద్, ఆచంట ఎంపీపీ మేకా పద్మకుమారి, సివిల్ సప్లయ్ డీటీలు మొహద్దీన్, పివి. కృష్ణారావు, ఆర్ఐ సన్నిబాబు ఆహార సలహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ

విగ్రహాలను పునఃప్రతిష్ఠించాలని ఆందోళన

పెనుగొండ : జాతీయ నాయకుల విగ్రహాలు తిరిగి ప్రతిష్ఠించేంతవరకు ఊరుకోమని మాదిగ సంఘాల ఆధ్వర్యంలో పెనుగొండలో మంగళవారం మాదిగలు మహాధర్నా నిర్వహించారు. గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహాలను సోమవారం రెవెన్యూ, పోలీసు వర్గాల ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది తొలగించారు. దీనిపై దళిత వర్గాలు భగ్గుమని మండిపడ్డాయి. మంగళవారం నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. జిల్లాలోని పలుచోట్ల నుంచి దళిత నాయకులు తరలివచ్చారు. కాలేజీ వంతెన వద్ద నుంచి నిరసన ప్రదర్శన ప్రారంభించి గాంధీబొమ్మల సెంటర్లో బైఠాయించారు. విగ్రహాలను పునః ప్రతిష్ఠ చేయాలని నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావును నిర్బదించారు. సమస్యను పరిష్కరించేంతవరకూ కదిలేదిలేదని హెచ్చరించారు. పోలీసులు కలుగజేసుకుని పలుమార్లు దళిత సంఘనాయకులతో చర్చలు జరిపారు. చివరకు పంచాయితీ తీర్మానం ద్వారా సమస్యను పరిష్కరించాలని నిర్ణయించి పంచాయతీ అత్యవసర సమావేశం నిర్వహించాలని తహసీల్దార్ అధికారులకు లేఖ రాయడంతో ఆందోళన విరమించారు. నిరసనలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్, సమతా సైనిక్‌దళ్ అధ్యక్షుడు డేవిడ్, బీజేపీ దళిత మోర్చా నాయకులు కోరం ముసలయ్య, బీఎస్‌పీ జిల్లా ప్రధానకార్యదర్శి గుమ్మాపు చిత్రసేన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్రకార్యదర్శి గెడ్డం చంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పిడి మోషే, మాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు తిర్రే రవిదేవాలు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శన చేస్తున్న దళిత సంఘాలు

నేడు పంచాయతీ అత్యవసర సమావేశం..

విగ్రహాల విషయంపై చర్చించి తీర్మానించడానికి బుధవారం పంచాయతీ పాలకవర్గం అత్యవసర సమావేశాన్ని నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ ప్రకటించడంతో ఆందోళనను దళిత సంఘాలు విరమించాయి.



హైస్కూల్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

సీసీరోడ్లు నిర్మాణానికి ప్రభుత్వం కృషి

పోడూరు : గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని పెనుమదం సర్పంచ్ పొన్నపల్లి రాధాకృష్ణమూర్తి అన్నారు. పెనుమదం జడ్పీ హైస్కూల్‌లో జడ్పీటీసీ నిధులు రూ.3లక్షలు వ్యయంతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం సర్పంచ్ పి.రాధాకృష్ణమూర్తి, ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధా నోపాధ్యాయుడు బి.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎంపీటీసీ పద్మనాగలక్ష్మి పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల సౌకర్యార్థం హైస్కూల్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి జడ్పీటీసీ నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ మేరకు జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావుకు సర్పంచ్ రాధాకృష్ణ మూర్తి, ఎంపీటీసీ పద్మనాగలక్ష్మి, గ్రామ పెద్దలు రాచకొండ విశ్వనాథం (పెదబాబు), తంగెళ్ల సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

దుబ్బుకుళ్లు తెగులుతో రైతులకు నష్టం

పెనుగొండ : దుబ్బు కుళ్లు తెగులుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి కే. శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. కౌలురైతుల సంఘ నాయకులు మంగళవారం దేవ, కొటాలపర్రు, వడలి గ్రామాల్లో పర్యటించి తెగులు సోకిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెగులు సోకిన వరి దుబ్బు కుళ్లిపోయి కొద్ది రోజులకు మొవ్వు చనిపోతుందన్నారు. ఎకరాకు రెండు నుంచి నాలుగు వేల రూపాయల విలువైన పురుగుమందు పిచికారీ చేసినా నివారణ కావడం లేదని అన్నారు. శాస్త్రవేత్తల నుంచి తగిన సలహాలను వ్యవసాయాధికారులు రైతులకు ఇవ్వాలన్నారు.

మానవత సేవా సంస్థ సేవలు అభినందనీయం

ఆచంట: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని ఎంఈవో షేక్ సాగన్‌సాహెబ్ అన్నారు. పెనుగొండ మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆచంట ఎంపీపీ మెయిన్ స్కూల్‌లో మంగళవారం సంస్థ 14వ వ్యవ స్థాపక దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈవో సాగన్ సాహెబ్ పాల్గొని మాట్లాడుతూ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆచంట మండలంలోని పలు పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు, గుర్తింపు కార్డులు, ఆర్వో వాటర్ ప్లాంట్, లెర్నింగ్ మెటీరియల్ అందించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో సేవా సంస్థ కన్వీనర్ బి.విద్యాసాగర్, మండల కన్వీనర్ నెక్కంటి శివన్నారాయణ పాల్గొన్నారు.

మార్టురులో....

మార్టేరు(పెనుమంట్ర): మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్టేరులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో 70 మందికి ఉచితంగా కళ్లజోళ్లను మానవత సభ్యులు పంపిణీ చేశారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మానవత జిల్లా కార్యవర్గ సభ్యుడు కొత్త సత్యనారాయణమూర్తి మాటాడుతూ మండలంలో మానవత సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో మానవత మండల చైర్మన్ కర్రి వేణుబాబు, ఉపాధ్యక్షుడు తోలేటి రాంబాబు, కార్యదర్శి గాదె రామనాధం, దొంగ దుర్గారావు, చిర్ల నరసింహకుమార్,



చిన్నారులకు విద్యా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

పెనుగొండలో...

పెనుగొండ : మానవత సేవలను సద్వినియోగం చేసుకుని సంస్థ మనుగడకు సహకరించాలని పెనుగొండ మానవత అధ్యక్షుడు డాక్టర్ వైవీవీ అప్పారావు కోరారు. మానవత వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పెనుగొండ ఎస్వీకేపీ అండ్ ఎస్కేవీఆర్ గరల్స్ హైస్కూలులో విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

ఒకే సర్వీసు.. ఒకే పెన్షన్..

పెనుగొండ :నూతన పెన్షన్ విధానం ఉద్యోగుల్లో అభద్రతా భావాన్ని కలుగజేస్తోందని దాని స్థానంలో ఒకే సర్వీసు.. ఒకే పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటో తేదీన అమరావతిలో నిర్వహించే మిలియన్ మార్చ్, మహాసభను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ వృద్ధాప్యంలో సామాజిక భద్రత లేని కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కోరారు. 2004 సెప్టెంబరు తర్వాత ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరిన వారిని సీపీసీ భూతం భయపెడుతుందన్నారు. ఈ సందర్భంగా పెనుగొండలో ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. యూటీఎఫ్, ఎస్‌టీయూ, ఎపీటీఎఫ్ సంఘనాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఆచంట :	
కళ్యాణ చక్రవర్తి	లై
వల్లూరు :	
విజయకృష్ణ	జయ జానకి నాయక
పెనుగొండ :	
వినర్వా	డీజే





ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు :

రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.


ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోండి..


డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తితే విద్యుత్ అధికారుల సెల్ నెంబర్లలో సంప్రదించి పరిష్కరించుకోండి..

టోల్‌ఫ్రీ నెం	1912
లోడ్ మోనటరింగ్ నెం	: 9493177632
ఏడీఈ	: 9440812724,
ఏడీఈ కార్యాలయం	: 958816-222755
భీమవరం డి1 ఏఏఈ	: 9440812780
కార్యాలయం	: 958816-233233
భీమవరం డి2 ఏఏఈ	: 9440812785
కార్యాలయం	: 958816-223448
భీమవరం డి3 ఏఏఈ	: 9440817661
కార్యాలయం	: 958816-234511
భీమవరం రూరల్ ఏఏఈ	: 9440812786
కార్యాలయం	: 958816-233233
భీమవరం డీఈఈ	: 9440812707
వీరవాసరం ఏఈ	: 9440812792
పాలకోడేరు ఏఈ	: 9440812783
ఆకివీడు ఏడీఈ	:9440812725,9440812782
ఉండి ఏడీఈ	: 9440812781
కాళ్ళ ఏఏఈ	: 9440812784









కొలువుదీరిన గణనాథులు

చవితి ఉత్సవాలకు కమిటీల ఏర్పాట్లు

మార్కెట్ విక్రయాలకు సిద్ధమైన విగ్రహాలు

భీమవరం టౌన్ : వినాయక చవితి ఉత్సవాలకు పట్టణంలో నిర్వాహకులు చకాచకా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రెండు రోజులుగా వర్షాలు కురవడం, ఆకాశం మబ్బులుగా ఉండటంతో ఉత్సవాల నిర్వహణ ఎలా అనే అనుమానంతో ఉన్న వారికి ఎండ రావడంతో కొత్త ఉత్సాహాన్ని నింపింది. పట్టణంలోని అనేక ప్రాంతాలల్లో ఈ హడావుడి కనిపించింది. వర్షాలు కురిస్తే ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్ టెంట్‌లను వేయిస్తున్నారు. దీంతో ఎటువంటి ఇబ్బందులు ఉండవని అంటున్నారు. అంతే కాకుండా భారీగా విద్యుద్దీపాలంకరణకు ఏర్పాటు చేసుకుంటున్నారు. పట్టణంలో ప్రధానంగా నాచువారి సెంటర్, మావుళ్ళమ్మ గుడిదగ్గర, మోటుపల్లి వారి వీధి, బుధవారం మార్కెట్‌లోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద, గునుపూడి విద్యాగణపతి ఆలయం వద్ద టూటౌన్‌లోని పలు ప్రాంతాలల్లో ఏర్పాటు చేసుకుంటున్నారు. కొంతమంది ఐదు రోజులపాటు నిర్వహిస్తుండగా మరి కొంత మంది నవరాత్రులు ఉత్సవాలు నిర్వహించనున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు.

భారీగా వచ్చిన ప్లాస్టరాఫ్ ప్యారిస్ విగ్రహాలు

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను అమ్మకానికి సిద్దం చేశారు. గత ఏడాది కంటే ఈసారి విగ్రహాల ధరలు పెరిగాయని అంటున్నారు. ఒక్కొక్క విగ్రహానికి రెండు వేల వరకు ధర పెరిగిందని అమ్మకం దారులు తెలిపారు. వివిధ ఆకృతులల్లో ఆకర్షణీయంగా విగ్రహాలు ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో విగ్రహాలు అమ్మకాల ధరలు ఇలా ఉన్నాయి. 10 అడుగుల విగ్రహం 13 వేలు, 9 అడుగుల విగ్రహం 12 వేలు, 7 అడుగుల విగ్రహం 11 వేలు, 6 అడు గుల విగ్రహం 10వేలు, 5 అడుగుల విగ్రహం 8 వేలు, 4 అడుగుల విగ్రహం 3 వేలకు అమ్మకాలు చేస్తున్నట్లు అమ్మకం దారుడు ఎం.శివకుమార్ తెలిపారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

ముగిసిన వరలక్ష్మీ పూజలు

భీమవరం టౌన్ : పట్టణంలోని 6వార్డులో ఉన్న ఎస్ఎల్ ఆర్వీ టవర్స్‌లో మహిళలు లలితా అమ్మవారికి, వరలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణ మాసం సందర్భంగా నెలరోజులు పాటు అమ్మవారిని ప్రతిష్టించి పూ జలు చేశారు. చివరిరోజున అమ్మవార్లకు ఉద్వాసన చేసి పూజలను పరిసమాప్తి చేశారు. ముందుగా వంగల స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మహానివేదన అందజేశారు. మహిళలు సామూహిక ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా అపార్ట్‌మెంట్‌లో లలితా అమ్మవారికి పూజలు చేసుకుంటున్నామని అందులో భాగంగా వరలక్ష్మి వ్రతాలను నిర్వహించుకున్నామని తెలిపారు.



విద్యార్థులకు కంచాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు కంచాలు పంపిణీ

భీమవరం ఎడ్యుకేషన్ : మునిసిపల్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తటవర్తి యుగంధర్ కుమార్తె కీర్తి పుట్టినరోజు సందర్భంగా 100 స్టీల్ కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు కరుణాకరరావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లభాషలో నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. రోటరీక్లబ్ పాస్ట్ సెక్రటరీ తటవర్తి కాళీగుప్త మాట్లాడుతూ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సహకాలు అందిస్తున్న దాతలను అభినందించారు.కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి జయవర్మ, సభ్యులు అన్నాబత్తుల రంగారావు,హెచ్ఎం బాలాజీ, మండల కో-ఆర్డినేటర్ సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐలు లేక పోలీసు స్టేషన్‌లు వెలవెల

బదిలీలపై వెళ్లిన ఎస్ఐలు

సీఐల పర్యవేక్షణలోనే కేసుల దర్యాప్తు

భీమవరంక్రైం : భీమవరం పట్టణంలోని ఒకటవ, రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ల్లో ఎస్ఐలు లేక పోలీస్ స్టేషన్‌లు వెలవెలబోతున్నాయి. కొద్దికాలం క్రితం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు ఎస్ఐలు, టుటౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ఇద్దరు ఎస్ఐలు బదిలీలపై వెళ్ళిపోవడంతో పోలీస్‌స్టేషన్‌లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ప్రస్తుతం ఒక ఎస్ఐ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అయితే మిగిలిన కార్యకలాపాలన్నీ వన్‌టౌన్,టుటౌన్ స్టేషన్‌ల్లోని సీఐలే చూసుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్నిరోజుల క్రితం జరిగిన బదిలీల్లో ఎస్ఐ సుధాకర్‌రెడ్డి ఆకివీడు బదిలీ కాగా, సీహెచ్‌వీ రమేష్ యలమంచిలి బదిలీ అయ్యారు.అలాగే రెండో పట్టణంలోని సురేంద్రకుమార్ తణుకు బదిలీ కాగా, అంతకుముందు ఎస్ఐగా ఉన్న తిలక్ సీఐగా పదోన్నతి పొందడంతో బదిలీ అయ్యారు. ప్రస్తుతం రెండు స్టేషన్‌లు సీఐల పర్యవేక్షణలోనే కొనసాగుతున్నాయి. టూటౌన్ స్టేషన్‌లో ఎస్ఐ వీరవెంకటేశ్వరరావు ఉన్నప్పటికీ టుటౌన్ పరిధిలో ఈ మధ్యకాలంలో ఎక్కువ కేసులు నమోదవడంతో సీఐ పర్యవేక్షణ ఆయనకు తోడైంది. రెండు పట్టణ పోలీస్ స్టేషన్‌ల్లో ఎస్ఐల కొరత కొట్టొచ్చినట్లు కనపడుతుంది. ఎస్ఐలు లేకపోవడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదని కొంతమంది చెబుతున్నారు.



మద్యం షాపు వద్దంటూ రెండోరోజు ఆందోళన

భీమవరంక్రైం : పట్టణంలోని రెస్ట్‌హౌస్ రోడ్డులో గంగానమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలంటూ గంగానమ్మ గుడి కమిటీ సభ్యులు, జాలర్ల సంఘం సభ్యులు రెండో రోజు మంగళవారం కూడా ఆ ప్రాంతంలో ఆందోళనకు దిగారు. ఇక్కడ మద్యం షాపును తొలగించకపోతే ఎటువంటి ఆందోళనలకైనా సిద్ధంగా ఉన్నామని జాలర్ల సంఘం అధ్యక్షుడు కరుకు పోతురాజు, నాయకులు అన్నారు. అలాగే బైపాస్ రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా మద్యం షాపును తొలగించాలని గతంలో కొవ్వాడపుంత వాసులు ఆందోళనకు దిగారు. వారి ఆందోళనలతో అధికారులు దిగి వచ్చి మద్యం షాపును ఏర్పాటు చేయొద్దంటూ అప్పట్లో ఆదేశాలు ఇచ్చారు. అయినప్పటికీ మళ్ళీ రెండు రోజుల క్రితం షాపు యజమాని దుకాణాన్ని తెరవడంతో మంగళవారం కొవ్వాడపుంత మహిళలంతా ఆందోళనలకు దిగారు. ఇక్కడ మద్యం షాపు ఏర్పాటు చేయొద్దని చెబుతున్నా కూడా మద్యం దుకాణ యజమాని మా మాట వినకుండా దుకాణాన్ని ఏర్పాటు చేయడమేమిటంటూ ప్రశ్నించారు. కొంతసేపటికి దుకాణం యజమాని అక్కడికి చేరుకుని వచ్చే నెల 5వ తేదీ అనంతరం షాపును ఇక్కడి నుంచి తొలగిస్తానని, అప్పటి వరకు గడువు ఇవ్వాలని వారిని కోరినట్లు ఆందోళనకారులు చెప్పారు.

24న మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

భీమవరం టౌన్ :పట్టణంలోని కోస్టల్ సెంటర్ ఆవరణలో భీమవరం డాట్ కామ్ ఆధ్వర్యంలో ఈనెల 24న ఉచిత మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని, జైత్ర బిజినెస్ సోల్యూషన్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ నడింపల్లి వెంకట సుబ్బరాజు తెలిపారు. ఆరు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షించాలనే సంకల్పంతో మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ ప్రారంభించామన్నారు. 24న ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో మంత్రులు పైడికొండల మాణిక్యాలరావు, పితాని సత్యనారాయణ, ఎంపీలు తోట సీతారామ లక్ష్మి, గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), ఉండి ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు,మునిసిల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు), తదితరులు పాల్గొంటారని తెలిపారు.

వాటర్ వర్క్సు పరిశీలించిన పబ్లిక్‌హెల్త్ ఎస్ఈ

భీమవరం టౌన్ : పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సుధాకర్ మంగళవారం విస్సాకోడేరు లాకుల వద్ద మునిసిపల్ హెడ్ వాటర్ వర్క్సును పరిశీలించారు. దుర్గాపురం, శ్రీరాంపురం ప్రాంతాలకు నీటిని ఏవిధంగా పంపిణీ చేస్తున్నారనే విషయాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న అమృత్ పథకంలోని పైపులైన్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. తాడేరు రోడ్డు శివారులో 82 ఎకరాలల్లో నిర్మిస్తున్న ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి తాగునీరు అందించేందుకు వీలుగా ఇప్పుడే విస్సాకోడేరు వంతెన దగ్గర టి టైపు జాయింట్‌ను ఏర్పాటు చేసుకుంటే తరువాత ఇబ్బందులు ఉండవని దానిపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం మునిసిపాల్టీకి వచ్చి మునిసిపల్ చైర్మన్ చినబాబుతో పనుల పురోగతిపై చర్చించారు.

స్వయం ఉపాధి ఇంటర్వ్యూలకు 307 మంది హాజరు

వీరవాసరం : స్వయం ఉపాధి సోపానంలో రుణం కోసం దరకాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరవాసరం స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌ఇండియా శాఖల పరిధిలో కాపు కార్పోరేషన్, బీసీ, ఎస్సీ, మైనార్టీ, కార్పోరేషన్‌కు చెందిన దరకాస్తుదారులకు సమాచారం అందించగా 307 మంది ఇంటర్వ్యూలకు హాజరు అయ్యారు. వీరితో బయోమెట్రిక్ స్వీకరించిన అనంతరం స్క్రీనింగ్ కమిటీ ముఖాముఖి నిర్వహించింది. ఈ ఇంటర్వ్యూలకు ఎంపీడీవో జగదాంబ, కమిటీ సభ్యులు మేడిచర్ల వెంకటేశ్వర్రావు, రొంగల కృష్ణవేణి, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు.

డాక్టర్ సలహా



కాచి చల్లార్చిన నీటినే తాగాలి

డాక్టర్ సుధీర్‌బాబు , భీమవరం

వర్షా కాలం కావాడంతో సీజనల్ వ్యాదులతో ప్రజలు జాగ్రతగా ఉండాలి. ముఖ్యంగా కలుషిత నీటి వల్ల కొన్ని రోగాలు వచ్చే అవగాసం ఉంది. వాతావారణంలో వచ్చిన మార్పుల వల్ల ప్రజలు కాచి చల్లార్చిన నీరు త్రాగాలి. ఎక్కడైనా ఏవరికై జ్వరం లక్షణాలు కనిపిస్తే డాక్టర్‌ను సంప్రదించి క్రమం తప్పకుండా డాక్టర్ సూచనలమేరకు మాత్రలు వాడాలి. వర్ష కాలం వల్లన టైపాయిడ్, వైరల్ జ్వరాలు ఎక్కవ వస్తాయి ప్రజలు గమనించుకుని, నివాస ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి చిన్న దోమ తెరలు ఉపయోగించడం మంచిది.

● భీమవరం అర్బన్

జీవన ఎరువులు వాడకంపై రైతులు ఆసక్తి చూపాలి

చంద్రన్న రైతుక్షేత్రం అవగాహనలో మండల వ్యవసాయాధికారి నారాయణరావు

భీమవరం రూరల్ :జీవన ఎరువులు వాడకంపై రైతులు ఆసక్తి చూపాలని, వాటి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి కె.నారాయణరావు సూచించారు. చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమంలో భాగంగా మంగళవారం యనమదుర్రు గ్రామంలో రైతులకు జీవన ఎరువులపై అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ జీవన ఎరువులైన సోడామోనాస్ మందు, వేపపిండి, వేపనూనె పనిచేసే విధానం గురించి సూచించారు. సోడామోనాస్ మందు వాడకం ద్వారా బూజు తెగులు అరికట్టడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెంచవచ్చునన్నారు. వేపపిండి, వేపనూనె సార్వాచేలకు పిచికారీ చేయడం ద్వారా తెగుళ్ళు ఆశించవని తెలిపారు. ఈ ఎరువులపై ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకుని వీటిని ఉపయోగించాలని సూచించారు. జీవన ఎరువుల వాడకం ద్వారా దిగుబడి కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారులు కపర్ధీ, పెద్దిరాజు, రైతులు పాల్గొన్నారు.



యనమదుర్రులో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో నారాయణరావు



పంజావేమవరం సదస్సులో మాట్లాడుతున్న ఏవో రాజశేఖర్

సూచనలు పాటిస్తే సాగు ఖర్చు తగ్గుతుంది

పంజావేమవరం (వీరవాసరం) :సాగుఖర్చు తగ్గాలంటే వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని ఏవో రాజవశేఖర్ అన్నారు.మంగళవారం పంజావేమవరం గ్రామంలో రైతులతో చంద్రన్న రైతుక్షేత్ర అవగాహన సదస్సు నిర్వహించారు.అండలూరు సీఆర్‌బీ అధ్యక్షుడు పంజా రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో వ్యవసాయ అధికారులు, రైతులు మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చే వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని కాంపెక్స్ ఎరువులను దమ్ములోను,వరి ఊడ్చిన పదిరోజులలో వేసుకోవాలని తెలియచేశారు.భూమి సారవంతానికి పచ్చిరొట్ట పైరు వేయడం ద్వారా ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చునన్నారు. భూసార పరీక్షలు అనుసరించి ఎరువులు వేసుకోవాలన్నారు. అవసరం మేరకు పురుగు మందులను వాడాలన్నారు. ఆకుల బాలరాజు, మళ్ళ శ్రీరామమూర్తి, పంజా నాగబాబు, వెంకటేశ్వర్రావు, యిర్రింకి సాయిబాబు, వెంకటేశ్వర్రావు, సుబ్బారావు, ఎంపీఈవోలు చంద్రిక భూలక్ష్మీ, హర్ష, రామకృష్ణ, మోహన్ పాల్గొన్నారు.



ఉద్యోగులను సత్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు

అవార్డు అందుకున్న ఉద్యోగులకు సత్కారం

భీమవరం అర్బన్ : ప్రతి ఉద్యోగి తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తే అవార్డులు వాటంతట అవే వస్తాయని, అయితే అవార్డులతో పాటు మరింత బాధ్యత పెంచుతాయని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న హోంగార్డ్ యోహాన్, ఎంపీడీవో కార్యాలయం జునియర్ అసిస్టెంట్ త్రినాధ్‌లను మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. అంజిబాబు మాట్లాడుతూ ఎనిమిది సార్లు ఉత్తమ హోంగార్డుగా, ఉత్తమ కమెండరుగా అవార్డు తీసుకోవడం అభినందించగతగ్గ విషయమన్నారు. సమస్యలపై వచ్చే వారికి తక్షణ సేవలు అందిస్తున్న త్రినాద్ అభినందనీయుడన్నారు. ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, తటవర్తి మాణిక్యాలరావు, చిక్కాల వెంకటేశ్వరరావు, రంగసాయి, ఈపి శేషు, సుబ్బారావు, రాజబాబు తదితరలు పాల్గొన్నారు.



విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీమన్నారాయణ

విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత

భీమవరం ఎడ్యుకేషన్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దాతల సహకారం మెండుగా ఉందని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంవో శ్రీమన్నారాయణ అన్నారు. మహాత్మాగాంధీ మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం పితాని గోపాలకృష్ణ ఆర్థిక సహాయంతో విద్యార్థులకు మంగళవారం పాదరక్షలు, నోట్‌బుక్స్, పెన్సిళ్ళు అందించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కాగిత వెంకటరమణ, యుఎల్‌బీ కో-ఆర్డినేటర్ సోమేశ్వరరావు,ఉపాధ్యాయులు సత్యవతి, సుబ్బారావు, ప్రసాద్, వీరబాబు, కనకదుర్గ పాల్గొన్నారు.

సమ్మెతో మూతపడిన బ్యాంకులు

వీరవాసరం: బ్యాంక్ ఉద్యోగుల సమ్మెతో మంగళవారం బ్యాంక్‌లు మూతపడ్డాయి. ఖాతాదారులకు చెందిన లావాదేవీలు స్థంబించాయి. ప్రభుత్వ, గ్రామీణ ప్రాంతీయ బ్యాంక్‌లు సమ్మె పిలుపు మేరకు ఉధ్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక సంస్కరణలకు నిరసనగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం బ్యాంకులు మూతపడ్డాయి. మండలంలో వీరవాసరం ఎస్‌బిఐ ఇండియన్ బ్యాంక్, డీసీసీబీ, రాయకుదురు, కొణితివాడ, మత్స్యపురి, ఎస్‌బీఐశాఖలు, నవుడూరు ఆంధ్రాబ్యాంక్ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. విషయం తెలియకపోవడంతో బ్యాంకులకు వచ్చిన ఖాతాదారులు బ్యాంకులకు తాళాలు వేసి ఉండండతో ఉసూరుమంటూ వెనక్కు వెళ్ళారు.



విద్యార్థులను అభినందిస్తున్న కాకతీయ స్కూల్ డైరెక్టర్ కృష్ణకిషోర్

కరాటేలో కాకతీయ విద్యార్థులకు పతకాలు

భీమవరం ఎడ్యుకేషన్ : కాకతీయ స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని స్కూల్ డైరెక్టర్ అక్కినేని కృష్ణకిషోర్ అన్నారు. మంగళవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణకిషోర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన అద్దంకిలో జరిగిన ఇంటర్‌స్టేట్ కెన్సికాయ్ గొజోరియె కరాటే ఛాంపియన్‌షిప్‌లో 9వ తరగతి చదువుతున్న కె.కార్తిక్ కుమతీ విభాగంలో మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడన్నారు.మంగళగిరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో 9వ తరగతి చదువుతున్న అంబటి ఈశ్వర్ అండర్-14 విభాగంలో కుమతీ విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండోస్థానంలో నిలిచి సిల్వర్ పతకం సాధించారన్నారు. విద్యతో పాటు కరాటే తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం వల్లే విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



సమావేశంలో మాట్లడుతున్న సీఐటీయు నాయకులు

అర్హులైన కార్మికులందరికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి : సీఐటీయూ

భీమవరంఅర్బన్ : జిల్లాలో ఈఎస్ఐ సేవలను మెరుగుపర్చి జిల్లాలోని అర్హులైన కార్మికులందరికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కె.రాజారాం మోహనరాయ్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతకాయల బాబురావు, డివిజన్ కార్యదర్శి బి.వాసుదేవరావు పాల్గొని మాట్లడారు. ఈఎస్ఐ అమలు కోరుతూ ఆగస్టు, సెప్టెంబరులో సీఐటీయూ జిల్లా కమిటీ విస్తృత ప్రచారం సాగిస్తామన్నారు. వేలాది మంది కార్మికులను సమీకరించి ఆదోళనలు నిర్వహిస్తామని తెలిపారు. జల్లాలో ఈఎస్ఐ వర్తించకపోవడం వలన వేలాది మంది కార్మికులు ఆనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే కార్మికులను ఆదుకోవాలని నాయకులు కోరారు.సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమ సౌకర్యాలు కోసం వినియోగించాలనే సుప్రీంకోర్టు గైడెన్స్ కూడా పటించుకోకుండా వందల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళిస్తున్నదన్నారు.



కొణితివాడ హైస్కూల్‌లో విద్యార్థులకు వడ్డిస్తున్న దాసు

నాలుగు స్కూళ్ళలో మధురాన్నం పంపిణీ

కొణితివాడ (వీరవాసరం) : ఇటీవల మండలంలోని నాలుగు జడ్పీ హైస్కూల్‌లో గోదావరి విద్యావికాస చైతన్యవేదిక మధ్యాహ్న భోజనం పథకం (మధురాన్నం) ప్రారంబించింది. రాయకుదురు, మత్స్యపురి, కొణితివాడ, అండలూరు, హైస్కూళ్ళలో ఈ పథకం ప్రారంభం కాగా మంగళవారం కొణితివాడ జడ్పీహైస్కూల్ లోని ఆహార పదార్థాలను చైతన్య వేధిక జిల్లా ఉపాధ్యక్షుడు పోలిశెట్టి సత్యనారాయణ, (దాసు), కొణితివాడ సర్పంచ్ యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యంరాజు (చినబాబు) తదతర నాయకులు పరిశీలించారు. విధ్యార్థులకు ఆహార పదార్థాలను వడ్డించడమే కాక వారితో కలిసి భోజనాలు చేశారు. ఆహార పధార్థాల నాణ్యతా లోపాల గురించి విద్యార్థులు అగిడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గొలగాని సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు వైవీఎల్ నర్సింహరాజు, సత్యనారాయణరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరుపతి సుబ్బారావు మృతి



నవుడూరు (వీరవాసరం): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నవడూరు జంక్షన్ మర్చంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుపతి సుబ్బారావు (92), మంగళవారం మృతి చెందారు. కొద్దిరోజులుగా ఆయన అస్వస్థతకు గురైయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేశారు. మాజీ ఎంపీ చేగొండి హరిరామజోగయ్య అనుచరునిగా ఆయన గుర్తింపు పొం దారు. ఆయన మృతికి సంతాప సూచికంగా మంగళవారం నవుడూరు జంక్షన్‌లోని వ్యాపార, వాణిజ్య వర్తక సముదాయాలను మూసివేశారు. సుబ్బారావు భూతిక కాయాన్ని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

భీమవరం :	99854 11550
,, రూరల్ :	94414 48581
,, టౌన్ :	94406 25154
,, క్రైం :	98665 93356
,, అర్బన్ :	99481 40404
వీరవాసరం :	98667 41833

సినిమా గైడ్

అన్నపూర్ణ	జయజానకీ నాయక
పద్మాలయ కాంప్లెక్స్ :	ఆనందోబ్రహ్మ , లై గ్రీన్‌కార్డులు
నటరాజ్	నేనేరాజు నేనే మంత్రి
కిషోర్ హబ్	ఫిదా, నేనేరాజు నేనే మంత్రి
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	జయజానకీ నాయక ,లై
గీతా మల్టీప్లెక్స్ :	నేనేరాజు నేనే మంత్రి , జయజానకీ నాయక, లై , ఆనందోబ్రహ్మ

పీఎంపీ, ఆర్ఎంపీల సంఘం హర్షం

ద్వారకా తిరుమల : పీఎంపీ, ఆర్ఎంపీ వైద్యులకు ప్రభుత్వం చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై మండల పీఎంపీ, ఆర్ఎంపీలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నెరవేర్చుకుని ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ జీవోను జారీచేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు, మంత్రి కామినేని శ్రీనివాస్‌కు మండల ఆర్ఎంపీ, పీఎంపీల ప్రెసిడెంట్ యాళ్ల సునీల్‌కుమార్, కార్యదర్శి కట్టూరి రవికుమార్, బంటు ప్రసాద్, కొత్తపల్లి ప్రభాకర్, సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

నల్లజర్ల మండలంలో..

ఆస్పత్రి సమాచారం..

నల్లజర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24గంటలు వైద్య సేవలు అందిస్తారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు వైద్యుడు జి.సుధీర్‌కుమార్ అందుబాటులో ఉంటారు.

సంత మార్కెట్లు..

ఆదివారం, సోమవారం అనంతపల్లి, మంగళవారం దూబచర్ల, బుధవారం పోతవరం, గురువారం నల్లజర్ల, శుక్రవారం ప్రకాశరావుపాలెం గ్రామాల్లో సంత మార్కెట్లు నిర్వహిస్తారు.

యోగా సమాచారం

నల్లజర్ల మండలం దూబచర్ల దత్తసాయి మందిరంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్నారు.ప్రతి రోజు ఉదయం 5.30గంటల నుంచి 6.30గంటలకు శిక్షణ ఉంటుంది. యోగా గురువు దూబకుంట్ల రాజారావు శిక్షణ ఇస్తున్నారు. ఫోన్ నెంబర్: 9866030669

అన్నదానం

ప్రతి గురువారం నల్లజర్ల సాయిబాబా ఆలయం వద్ద, అనంతపల్లి సాయిబాబా, ఘంటసాల ఆలయం, దూబచర్ల దత్తసాయి, శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. - నల్లజర్ల

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	20.00	35.00
50 కేజీల బస్తా..		
	1000	1750

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకీ నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై

క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించడమే లక్ష్యం..

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

దేవరపల్లి : క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం దేవరపల్లి మండల పరిషత్‌హాల్లో ప్రజా దర్బార్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా పలువురు వచ్చి సమస్యలను ఆయా అధికారులకు చెప్పి పరిష్కారం దృష్ట్యా ప్రయత్నాలు చేశారు. క్షేత్రస్థాయిలో కొన్ని సమస్యలు అధికారుల దృష్టికి కూడా రావడం లేదని వాటిని తెలుసుకోవడమే ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇళ్ళ స్థలాల సమస్య అధికంగా ఉందని, దీనికి త్వరలోనే పరిష్కారం ఆలోచిస్తామన్నారు. ఎటువంటి సమస్యను అయినా నేరుగా తనకు తెలియజెప్పాలని ఆయన కోరారు. మండల సర్పంచ్‌ల చాంబర్ సభ్యులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ తమకు కనీసం సమాచారం ఇవ్వకుండా మంచినీటి పంపిణీ చేసే మోటార్లకు చెందిన ఫ్యూజులు తీసివేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఛాంబర్ అధ్యక్షుడు టేకుమూడి చక్రయ్య, సూరి శివచంద్రరావు పేర్కొన్నారు. 14వ ఫైనాన్స్ నిధులు కరెంట్ బిల్లులు కట్టడానికే సరిపోతే, జీతాలు, ఇతర ఖర్చులు అభివృద్ధి పనుల సంగతి ఏమిటని ప్రశ్నించారు. సంబంధిత మంత్రికి తమ విన్నపాన్ని తెలియజేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపీపీ శ్రీకాకుళపు వెంకటనరసింహరావు, జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి, ఎంపీడీవో కోటేశ్వరరావు, తహసీల్దార్ రవికుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ముప్పిడి

'తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు'

ద్వారకా తిరుమల : మండల కేంద్రమైన ద్వారకా తిరుమలలోని ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు అన్నారు. ద్వారకా తిరుమలలోని తూర్పువీధిలో బోరును వేయడానికి మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిపెద్ది మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే 8బోర్లు పనిచేస్తున్నాయని, మరింతగా తాగునీరు సరఫరా చేయడానికి తూర్పువీధిలో కొత్త బోరును నిర్మిస్తున్నట్టు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి మరిన్ని చర్యలు చేపడుతున్నామని, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. గ్రామాభివృద్ధికి మరింతగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలుకూరి చంద్రం, కార్యదర్శి బి.మురళీ, కె.వెంకన్న, ఆర్.వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు, తదితర పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగుపై అవగాహన

ద్వారకాతిరుమల : నేరుగా వరి విత్తనాలు వెదజల్లిన రైతులు 30రోజుల తర్వాత కలుపు నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ తెలిపారు. రామన్నగూడెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో కమల్‌రాజ్ మాట్లాడుతూ నాట్లు ఆలస్యంగా వేసే రైతులు ముదురునారు నుంచి మొనలు తుంచి నాటాలని తెలిపారు. ఎకరాకు 20 కేజీల జింక్ సల్ఫేట్‌ను ఆఖరి దమ్ములో వేయాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కేతా అమ్మాజీ, మాజీ ఎంపీపీ కేతా పుల్లయ్య, ఏఈవో సిద్ధయ్య, ఎంపీఈవో వెంకటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు. ఈ నెల 23న తిరుమలంపాలెం, 24న ఐఎస్ రాఘవాపురం, రాళ్ళకుంట గ్రామాల్లో చంద్రన్న రైతుక్షేత్రాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

పాఠశాలల క్రీడా స్థలాల అభివృద్ధికి నిధులు

ద్వారకా తిరుమల : మండలంలోని జడ్పీ పాఠశాలల్లో క్రీడా స్థలాల అభివృద్ధి, పరికరాలను అమర్చడానికి నిధులు కేటాయించినట్టు జడ్పీటీసీ మొగతడకల లక్ష్మీరమణి తెలిపారు. మండలంలోని 9 జడ్పీ పాఠశాలలకు 42 లక్షల 27 వేల రూ పాయలు కేటాయించినట్టు తెలిపారు. ద్వారకా తిరుమల సం స్కృత పాఠశాలకు రూ.4 లక్షల 80 వేలు, జి.కొత్తపల్లికి రూ.4 లక్షల 92 వేలు, గుణ్ణంపల్లికి రూ.4 లక్షల 78 వేలు, మారంపల్లి కి రూ.3 లక్షల 63 వేలు, పంగిడిగూడేనికి 4 లక్షల 78 వేలు, రామన్నగూడెంకు 4 లక్షల 92 వేలు, రామశింగవరానికి రూ.4 లక్షల 92 వేలు, తిమ్మాపురానికి 4 లక్షల 78 వేలు, తిరుమలంపాలెం పాఠశాలకు రూ.4 లక్షల 58వేలు కేటాయించినట్లు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పనులు కల్పించబడతాయని తెలిపారు.



కేక్‌కట్‌చేస్తున్న అభిమానులు

ఘనంగా చిరంజీవి పుట్టిన రోజు వేడుక

దేవరపల్లి : అంచెలంచెలుగా కష్టపడి తనకంటూ ఒక ఇమేజ్‌ను సృష్టించుకు వ్యక్తి చిరంజీవి అని నేటి యువతకు ఆదర్శప్రాయుడని ఏఎంసీ చైర్మన్ కుప్పాల వెంకట కనకదుర్గారావు పేర్కొన్నారు. మంగళవారం చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా దేవరపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద మదర్ థెరిస్సా విగ్రహానికి ఆయన పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కైరం అప్పారావు, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకుడు గోపి, వెలగా శ్రీను, ఇతర అభిమానులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నల్లజర్లలో భారీ వర్షం

నల్లజర్ల : మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈ వర్షాల వల్ల నల్లజర్ల, చీపురుగూడెం, పోతవరం, అనంతపల్లి, గ్రామాలలో రహదారులు నీట మునిగాయి. వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. పలు గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పోతవరం చెరువుకు గండి : మండలంలోని పోతవరం సీతమ్మ ఆవ చెరువుకు దక్షిణం వైపుకు ఉన్న గట్టుకు గుర్తు తెలియని వ్యక్తులు గండి కొట్టి అందులో ఉన్న నీటిని ఎర్రకాలువ వైపుకు వదిలేశారని వారిపై చర్యలు తీసుకోవాలని నీటి సంఘం అధ్యక్షుడు గన్నమనేని వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో గట్టు బలహీనంగా ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు గండికొట్టారని పేర్కొన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

ద్వారకా తిరుమల : చెరువువీధిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి వారికి తమలపాకుల పూజ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పాలాభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీస్వామి వారిని దర్శించుకుని తరించారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నల్లజర్ల : పలు గ్రామాలకు చెందిన బాధితులకు జెడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జమ్ముల సతీష్, జడ్పీటీసీ కఠారి అనంతలక్ష్మి, ఎలమాటి శ్రీను పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న సెట్‌వెల్ జిల్లా మేనేజర్ ప్రభాకర్

విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

దేవరపల్లి : విద్యార్థి దశ నుంచే లక్ష్య సాధన దిశగా పయనించాలని సెట్‌వెల్ జిల్లా మేనేజర్ ఎస్.కె.ప్రభాకర్ అన్నారు. దేవరపల్లి బీహెచ్ఎస్ఆర్ అండ్ వీఎల్ఎం డిగ్రీ, పిజీ కళాశాలలో మంగళవారం ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఎయిర్ ఫోర్స్, ఆర్మీ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో రాణించాలని కోరారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉంటే అనుకున్న గమ్యాన్ని చేరుకుంటారన్నారు. శిక్షణ తరగతులు 15 రోజుల పాటు జరుగుతాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సువర్ణరాజు, బి.కీర్తి నారాయుడు, హమీద్, ఎ.సత్య, ప్రిన్సిపాల్ వి.ఆనందరావు, ఎం.భాస్కరరావు, వీఆర్వో సి.హెచ్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి

గోపాలపురం : ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రైతులు రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని వ్యవసాయాధికారి సి.పవన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని సంజీవోత్సవం పంచాయతీ కార్యాలయం వద్ద చంద్రన్న రైతు క్షేత్ర కార్యక్రమంలో భాగంగా రైతులకు అపరాల పంటపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో పవన్‌కుమార్ మాట్లాడుతూ యాంత్రీకరణ పద్ధతిలో అధికారుల సలహాలు, సూచనలతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న పనిముట్లపై రాయితీ పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో కె.గంగాధర్, ఎంపీటీసీ దుర్గారావు, ఎంపీఈవోలు డి.సురేష్, బి.చందు, ఎం.నవీన్, బి.మానస, మంగతాయారు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యావికాస్ సేవా సమితి నాయకులు

'దేశ భక్తి చిన్నతనం నుంచే అలవడాలి'

గోపాలపురం : దేశభక్తి విద్యను చిన్నారులకు చిన్న వయస్సులోనే అందించాలని విద్యావికాస్ సేవా సమితి నాయకులు ఇ.రవికుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని భీమోలులో విద్యా వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏకోపాధ్యాయ పాఠశాలలపై అవగాహన కల్పించారు. దేశ వ్యాప్తంగా 55 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే పోలవరం, తాళ్లపూడి, గోపాలపురం మండలాల్లో సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు దేశభక్తి అలవర్చేలా విద్యాభోదన చేస్తున్నాం. కార్యక్రమంలో విద్యావికాస్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

మానవత ఆవిర్భావ దినోత్సవం

నల్లజర్ల : మానవత సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సీలోని రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. మానవత అధ్యక్షుడు కామిన వెంకట దుర్గాప్రసాద్, ఎం.ప్రసాద్, రామచంద్రం పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువులు పంపిణీ

జంగారెడ్డిగూడెం టౌన్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎ. రమణమూర్తి విద్యార్థులకు నిఘంటువులు పంపిణీ చేశారు. పట్టెన్నపాలెంలోని గవర్నమెంట్ హైస్కూల్‌లోని 7వ తరగతి విద్యార్థులకు తెలుగు- ఇంగ్లీషు నిఘంటువులు అందించారు. అదే గ్రామానికి చెందిన కనిశెట్టి సుబ్బాయమ్మ, నల్లటి వీరయ్య, నయనరపు సోమాలమ్మ అనే వృద్ధులకు దుస్తులను ఆకుల ధర్మరాజు చేతుల మీదుగా అందజేశారు.

పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతాం
ఎమ్మెల్యే సుజాత

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పట్టణాన్ని ఒక ఐకాన్‌గా తీర్చిదిద్దుతాము. పట్టణ పరిసరాలైన గుర్వాయిగూడెం మద్ది క్షేత్రం, ఎర్రకాలువ జలాశయం, కామవరపుకోట గుంటుపల్లి గుహలు, గోకులతిరుమలపారిజాతగిరితో పాటు పోలవరం ప్రాంతాన్ని ఒక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. మంగళవారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డ్వాక్రా మహిళలకు ఉచితం కుట్టుమిషన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సుజాత మాట్లాడారు. పట్టణాల్లో పేదరికాన్ని నిర్మూలించేందుకు మెప్మా ద్వారా డ్వాక్రా మహిళలకు అన్ని రకాలుగా చేయూతనందిస్తు ఉపాధిని కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధను వహిస్తుంటే అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ లక్ష్యాలు దూరమవుతున్నాయన్నారు. నిర్లక్ష్యం వ్యవహరించే అధికారులు వెళ్ళిపోవాలని సూటిగా సూచించారు. డ్వాక్రా గ్రుపు మహిళలకు రూ.1.25 కోట్ల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ఎన్.ప్రకాశ్‌రావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


కుట్టు మిషన్ల పంపిణీలో మిషన్ కుడుతున్న ఎమ్మెల్యే సుజాత

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లీషు బోధన

కార్పొరేట్ స్థాయిలో మెర్జ్ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంగ్లీష్ విద్యా బోధనలు అందిస్తున్నట్లు చింతలపూడి శాసన సభ్యురాలు పీతల సుజాత తెలిపారు. సాలిపేటలోని ప్రీస్కూల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ పిల్లలకు చిన్నతనం నుంచే ఇంగ్లీష్ మీడియం చదువులను నేర్పించేందుకు తల్లితండ్రులు కడుపులు మాడ్చుకుని తినితినకా ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజులు చెల్లించి చదివించుకుంటున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబునాయుడు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలుగా విభజించి అంగన్‌వాడీ పిల్లలకు విద్యా బోధనలు అందించేందుకు ప్రీస్కూల్స్‌ను తీసుకువచ్చారన్నారు. దీనిలో భాగంగానే రెండు, మూడు కేంద్రాలకు పరిధిలో అందరికీ అందుబాటులో ఉండే ఒక కేంద్రాన్ని ఎంచుకుని ఈ నూతన విధానం ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అయితే ఇదే విషయంపై అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కేంద్రాలను ప్రైవేటీ కరణ చేస్తున్నారని, సిబ్బందిని కూడా తొలగిస్తున్నారనే పుకార్లు నమ్మి ఆవేదన చెందుతున్నారని అయితే వీటిలో ఎటువంటి వాస్తవం లేదన్నారు. ఆయ అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేసే సిబ్బంది ప్రీస్కూల్ కేంద్రంలో యథావిధిగా పనిచేస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రీస్కూల్ ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి, వైస్‌చైర్మన్ అట్లూరి రామమోహనరావు, కౌన్సిలర్లు చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, మరియు, లొట్టి రాజేశ్వరి, రాజ్‌పాల్‌కుమార్, నంబూరి రామచంద్రరాజు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం ఎస్ఐ బదిలీ

జంగారెడ్డిగూడెం టౌన్ : జంగారెడ్డిగూడెం ఎస్ఐ ఎం. కేశవరావును స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీచేస్తూ ఎస్పీ రవి ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే బదిలీకి కారణం అవినీతి ఆరోపణలా లేక మరేదైనానా అనేది తేలాల్సి ఉన్నది. ప్రస్తుతమైతే ఏలూరులోని స్పెషల్ బ్రాంచ్‌కు రిపోర్టు చేయాల్సిందిగా ఎస్ఐకు ఆదేశాలు జారీ చేశారని తెలుస్తోంది.


జంగారెడ్డిగూడెం-వేగవరం హైవే రోడ్డుపై గోతులు పూడ్చుతున్న నోవా విద్యార్థులు

'నోవా' విద్యార్థుల శ్రమదానం

జంగారెడ్డిగూడెం: వేగవరం నోవా కాలేజ్‌లో విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ నోవా కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం విద్యార్థులు జంగారెడ్డిగూడెం-వేగవరం నేషనల్ హైవే రోడ్డుపై భారీ గోతులను పూడ్చి ప్రయాణికుల ఇబ్బందులకు తాత్కాలికంగా ఉపసమనం కల్పించారు. అలాగే ప్రయాణికులకు ఒక్కొక్కరికి ఒక మొక్కను పంపిణీ చేశారు. అనంతరం కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 22 మంది రక్తదానం చేశారు


ప్రమాద దృశ్యం... తోటరాజు మృతదేహం

లారీ ఢీకొని పెయింటర్ మృతి

జంగారెడ్డిగూడెంటౌన్: గుర్తు తెలియని లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన జంగారెడ్డిగూడెం పట్టణం బైపాస్‌లో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివారాలు ప్రకారం. గ్రామానికి చెందిన తోటరాజు(36) వేగవరం నుంచి మంగళవారం రాత్రి ఆటోలో జంగారెడ్డిగూడెం వైపు వస్తుండగా వెనుక గుర్తు తెలియని లారీ ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో తోటరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు.

డాక్టర్ సలహా



దోమల వ్యాప్తిని నిరోధించండి

డాక్టర్ సి.చిరంజీవి, జంగారెడ్డిగూడెం

వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ కాచివల్లార్చిన నీటి తాగడం శ్రేయస్కరం. వాతావరణంలో మార్పుల వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. దోమలు కుట్టకుండా జాగ్రత్త వహించండి. వర్షాకాలం కావడం వల్ల ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడండి. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

● జంగారెడ్డిగూడెం టౌన్


డీఎస్పీ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం


ఎమ్మెల్సీ అంగరను ఆశీర్వదిస్తున్న పండితులు

మద్ది ఆంజనేయస్వామికి భక్తుల తాకిడి

జంగారెడ్డిగూడెం: గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామిని మంగళవారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగారెడ్డిగూడెం డీఎస్పీ చిటికెన మురళీకృష్ణ, రామలక్ష్మి దంపతులు, కుమారుడు శ్రీనివాసరావులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేదాశీర్వచనాలు గావించి, శేష వస్త్రాలతో సత్కరించారు. మంగళవారం ఒక్కరోజే మద్ది ఆంజనేయస్వామికి రూ.1,01,215 ఆదాయంగా లభించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు, ఛైర్మన్ యిందుకూరి రంగరాజులు తెలిపారు.

ఎమ్మెల్సీ అంగర పూజలు

మద్ది ఆంజనేయస్వామిని ఎమ్మెల్సీ అంగర రామమోహనరావు మంగళవారం దర్శించుకుని తమల పాకులతో అష్టోత్తర పూజలు చేశారు. అనంతరం ఆలయ ముఖమంటపములో అర్చకులు, వేదపండితులచే వేద ఆశీర్వచనాలు అందించారు. శేష వస్త్రాలతో సత్కరించారు. ఆయన ఇన్నోవా వాహనానికి వాహన పూజ చేశారు.

కుక్కునూరు ..

సోపానం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

కుక్కునూరు: ఉపాధి సోపానం పథకం కింద రుణాలు మంజూరు చేసేందుకు గాను మంగళవారం కుక్కునూరు మండల పరిషత్ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 44 మంది మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న యూనిట్లకు సంబంధించి అభ్యర్థుల నుంచి వివరాలు అడిగారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే ఆంధ్రాబ్యాంక్ ద్వారా రుణాలు మంజూరు కోరేవారు ఈనెల 30వ తేదీన ఇంటర్వ్యూకు హాజరు కావాలని అధికారులు కోరారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మీ	ఫిదా
సౌభాగ్య	జయ జానకి నాయక
,, స్క్రీన్-2	ఆనబెలా
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	లై

భూసార పరీక్షలతో రైతులకు మేలు

జంగారెడ్డిగూడెం: భూసార పరీక్షల ఫలితాల ద్వారా రైతులకు ఎంతో మేలు ఉంటుందని కేఆర్‌పురం సహాయ వ్యవసాయ సంచాలకులు కె.కమలాకరశర్మ అన్నారు. మంగళవారం పంగిడిగూడెం, అమ్మపాలెం గ్రామాల్లో చంద్రన్న క్షేత్రాలు, పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకరశర్మ భూసార పరీక్షలు, విత్తనశుద్ధి, మొక్కల సాంద్రత, ఎరువులు, యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ శాఖాధికారి ఎస్.చెన్నకేశవులు, ఏఈవో రాధాకృష్ణ, రైతులు తిరుపతిరాజు, వనజర్ల రాంబాబు, పంపన రాంబాబు, పైడి సత్యనారాయణ, జల్లా సత్యనారాయణ, రాజారావు, శ్రీరాములు తదితరులు ఉన్నారు.


రైతులకు అవగాహన కల్పిస్తున్న కమలాకర శర్మ

చెక్‌పోస్టు తనిఖీ

కుక్కునూరు: మండలంలోని శివారు గ్రామాల్లో ఇసుక అక్రమంగా తరలిస్తున్న నేపథ్యంలో శ్రీధర, వేలేరు గ్రామాల్లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పోలవరం డీఎస్పీ రవికుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్టు ఏర్పాటు చేసిన ప్రాంతంతో పాటు వాగుల్లోంచి ఇసుక తరలివెళ్లే ప్రాంతాలను డీఎస్పీ పరిశీలించారు. శివారు ప్రాంతాల నుంచి తెలంగాణకు ఇసుక అక్రమంగా తరలివెళ్ళకుండా చెక్ పోస్టును ఏర్పాటు చేశామని డీఎస్పీ తెలిపారు. అలాగే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా డీఎస్పీతో పాటు సీఐ చిరంజీవి, కుక్కునూరు, వేలేరుపాడు ఎస్ఐలు పాల్గొన్నారు.



డాక్టర్ సలహా



వ్యాధుల నిరోధానికి ఎంఆర్ టీకా

తప్పనిసరిగా వేయించాలి

ఎస్.ధర్మరాజు, పీపీ యూనిట్ వైద్యాధికారి, కొవ్వూరు

9నెలల నుంచి 15ఏళ్ల లోపు ప్రతీ చిన్నారికి తప్పకుండా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి. పట్టణ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులందరికి ఐదు గ్రూపులు ఏర్పాటు చేసి మీజిల్స్, రూబెల్లా వంటి వ్యాధులు సంక్రమించకుండా ప్రభుత్వం అందించిన వ్యాక్సిన్‌ను అందజేస్తున్నాం. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్తయిన తరువాత ఇంటి వద్ద ఉన్న చిన్నారులకు సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాలు వద్ద ఈ వ్యాక్సిన్ అందిస్తున్నాం. వ్యాక్సిన్ వేచించని చిన్నారులను తప్పనిసరిగా స్థానిక పీహెచ్‌సీ, ప్రభుత్వాసుపత్రుల్లో సంప్రదించాలి.

● కొవ్వూరు



ఆర్టీసీ సమాచారం..

- ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
- రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్‌ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
- ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
- ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
- ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
- ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి

చాగల్లు :

వెంకటకృష్ణ	జయ జానకి నాయక
వెంకట్రామా	లై

బ్యాంకులు బంద్..!



ఆలిండియా బ్యాంకు ఉద్యోగుల పిలుపు మేరకు పట్టణంలో బ్యాంకులు మూతపడ్డాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టారు. ఉద్యోగుల సమ్మెతో ఖాతాదారులు ఇబ్బందులకు గురయ్యారు. మంగళవారం దేశవ్యాప్తంగా పది లక్షల మంది తెలుగు రాష్ట్రాల్లో 80 వేల మంది ఉద్యోగులు బంద్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బ్యాంక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

- కొవ్వూరు టౌన్



పట్టణంలో మూతపడ్డ బ్యాంకులు

అగ్ని మాపక శాఖాధికారి ఆకస్మిక తనిఖీ

హెయిర్ ఇండస్ట్రీలో ప్రమాదంపై ఆరా

కొవ్వూరు : అగ్ని ప్రమాదానికి గురైన గాయత్రి ఎంటర్ ప్రైజెస్‌ను జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి ఏవీ.శంకరరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆదివారం హెయిర్ ప్రోసెసింగ్ యూనిట్ స్టాక్ రూమ్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నాలుగున్నర టన్నుల హెయిర్ కాలిపోయింది. దీనిపై మంగళవారం స్థానిక ఫైర్ అధికారి సత్యానందంతో కలిసి ఆయన తనిఖీ నిర్వహించారు. ఫ్యాక్టరీ రికార్డులను సీసీ కెమేరా పుటేజ్‌లను పర్యవేక్షించారు. స్టాక్ గోడౌన్‌ను ప్రమాదంలో కాలిపోయిన ముడి సరుకును పరిశీలించారు. ఈ సందర్భంగా కలిసిన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈనెల 20న జరిగిన ప్రమాదంలో సుమారు నాలుగున్నర టన్నుల రెమి హెయిర్ కాలిపోయి నష్టం వాటిల్లింది. నాలుగున్నర కోట్ల నష్టం వాటిల్లింది. తెల్లవారుజామున 3గంటల సమయంలో ప్రమాదం జరిగింది. ఆలస్యంగా సమాచారం రావడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చే సరికే నష్టం జరిగిపోయింది. కార్మికుల సౌకర్యార్థం సంస్థలో భద్రతా ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని యాజమాన్యానికి సూచించామన్నారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదానికి కారణాలను సంస్థ యజమాని మారిశెట్టి వెంకటేశ్వరరావు అగ్నిమాపక శాఖాధికారికి వివరించారు. అధికారుల సూచనల మేరకు ఫ్యాక్టరీలో భద్రతా ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపడతామని హామీ ఇచ్చారు.



గాయత్రి ఎంటర్ ప్రైజెస్‌ను తనిఖీ చేస్తున్న శంకరరావు

నేడు 'సోపానం' ఇంటర్వ్యూలు

కొవ్వూరు : పురపాలక సంఘ పరిధిలో బుధవారం సెంట్రల్ బ్యాంక్‌కు సంబంధించి స్వయం ఉపాది సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. 106 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. దరఖాస్తు దారులంతా సంబంధిత పత్రాలతో ఉదయం 10.30గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

కొవ్వూరు మండలంలో.. పశివేదల, వేములూరు గ్రామాలకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో రాము తెలిపారు. 280 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు చేయనున్నామని తెలిపారు.



మంత్రి జవహర్ నివాసంలో ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జడ్పీ చైర్మన్ బాపిరాజు, కొల్లు రవీంద్ర

జిల్లా ఇన్‌చార్జి మంత్రికి కొవ్వూరులో స్వాగతం

కొవ్వూరు టౌన్ : పట్టణానికి విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు ఎక్సైజ్ మంత్రి కెఎస్.జవహర్ ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, ముళ్లపూడి బాపిరాజు జంగారెడ్డిగూడెం సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొని కొవ్వూరు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సుబ్బరాయ చౌదరి, ఆర్డీవో బి.శ్రీనివాసరావు, పొట్రు శ్రీనివాసరావు, పొట్రు మురళీకృష్ణ, వేగి చిన్న, ఎం.వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

కొవ్వూరు టౌన్ : సమాజంలో ప్రతీ ఒక్కరూ ఎదుటి వారి పట్ల ప్రేమ, ఆప్యాయతతోపాటు సేవాభావంతో మెలగాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు వేణుగోపాల్ అన్నారు. వాసవి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపం నందు మంగళవారం ఆర్య వైశ్య ప్రముఖులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో నూలి సత్యనారాయణ, పి.రామారావు, గ్రంధి వీరభద్రస్వామి, మట్టే నారాయణమూర్తి, బంగారు కాశీ అన్నపూర్ణ, కొల్లేపర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకలకు అనుమతులుండాల్సిందే

తాళ్ళపూడి : వినాయక చవితి వేడుకను నిర్వహించే కమిటీ నిర్వాహకులు ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో అనుమతులు తీసుకోవాలని ఎస్‌ఐ కే.అశోక్‌కుమార్ అన్నారు. కొవ్వూరు రూరల్ సీఐ ఆదేశాల మేరకు చవితి వేడుకలు పోలీసుల అనుమతులు లేకుండా నిర్వహించకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైకులకు ముందుగా మీ సేవ ద్వారా డీఎస్‌పీ అనుమతులు తీసుకోవాలన్నారు. దైవభక్తి పేరుతో నిర్వహించే వేడుకల్లో అసభ్యకర నృత్యాలు నిర్వహించి అపహాస్యం కాకూడదన్నారు. బలవంతపు చందాలు వసూళ్ళు చేయరాదన్నారు.

చిరు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న అభిమాన సంఘం నాయకులు

కొవ్వూరు టౌన్ : చిరంజీవి జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక మెరకవీధి వినాయకుడి గుడి వద్ద పట్టణ చిరంజీవి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు గంటా చిరంజీవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, పరిమి హరిచరణ్, కొత్తపేట రాజా కేక్ కట్ చేసి అభిమానులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న రక్తదాన శిబిరం పర్యవేక్షించారు. సుమారు 50 మంది అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గంటా చిరంజీవి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. కార్యక్రమంలో జక్కంపూడి గణేష్, వర్రే శ్రీనివాస్, డేగల రాము, బి.నరేంద్ర, తిరుమల గణపతి, తదితరులు పాల్గొన్నారు.

మట్టితో మహా గణపతి..

మట్టితో మహా గణపతి విగ్రహాన్ని తయారు చేసి పర్యావరణ పరిరక్షణకు తనవంతు పాటుపడడానికి తాళ్ళపూడిలో ఓ యువకుడు ముందుకు వచ్చాడు. తాళ్ళపూడి గణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవంలో రసాయనాలతో మట్టితో భారీ మహా గణపతి విగ్రహాన్ని తయారు చేయడానికి సంఘ సభ్యుడు శింగం శివరామకృష్ణ అనే భక్తుడు నడుంబిగించాడు. అ మేరకు నిష్టతో దీక్ష చేపట్టాడు. గోదావరి మట్టితో వినాయక విగ్రహాన్ని మట్టితో మలిచే పనిలో నిమగ్నమయ్యాడు. ఎవరి సాయం లేకుండా వారం రోజుల్లో చక్కని ఆకృతిలో మట్టి గణపతిని తయారు చేశాడు. ఈ సందర్భంగా శివ రామకృష్ణ మాట్లాడుతూ తాళ్ళపూడి వెంకటేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో చవితి వేడులకను 16 ఏళ్ళుగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికి మూడుసార్లు మట్టి గణపతి విగ్రహాలను తయారు చేశానని చెప్పాడు. అందరూ మట్టివిగ్రహాలనే వినియోగించాలని ఆయన కోరుతున్నాడు.

- తాళ్ళపూడి



తాళ్ళపూడిలో మట్టి గణపతిని తయారు చేస్తున్న యువకుడు

యువత ఆర్థికాభివృద్ధి సాధించాలి

మండల ప్రత్యేకాధికారి లక్ష్మీప్రసాద్

పెరవలి : యువత ఆర్థికాభివృద్ధికి సోపాన పథకం దోహదపడుతుందని మండల ప్రత్యే కాధికారి లక్ష్మీప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఖండవల్లి ఆంధ్రాబ్యాంక్ పరిధిలో స్వయం ఉపాధి సోపాన రుణ దరఖాస్తుదారులకు ఇంట ర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ డీవో ఎస్వీవీ రాజేశ్వరరావు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

కాపు నాయకుల 'చలో కిర్లంపూడి'

పెరవలి : కాపులను బీసీ జాబితాలో చేర్చే వరకూ మా ఉద్యమం ఆగదని మండల కాపు నాడు నాయకుడు కార్చెర్ల సీతారామప్రసాద్ అన్నారు. చలో కిర్లంపూడి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెరవలి నుంచి కాపు నాయకులు తరలి వెళ్లారు.కాపుల హక్కులకు పోరాడుతున్న ముద్రగడకు మద్దతుగా తరలి వెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఏడిద సత్యనారాయణ, కొమ్మిశెట్టి రాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు కార్మికుల రిలే దీక్షలు

చాగల్లు : జైపూర్ సుగర్ కంపెనీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం ఏడో రోజుకు చేరాయి. కార్మికులకు మద్దతుగా మాజీ ఎంపీపీ వేగి చిన్న, రైతు నాయకులు గారపాటి శ్రీనివాస్, రామచంద్రరావు తదితరులు పాల్గొని కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వం, ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వైసీపీ నాయకులు తానేటి వనిత, కోడూరి శివరామకృష్ణ, పరిమి హరిచరణ్, కొఠారు అశోక్‌బాబా దీక్ష శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. కార్మికల వేతనాలు వెంటనే చెల్లించి తీవ్ర ఇబ్బందులు పడుతున్న కార్మికులను ఆదుకోవాలని కోరారు. డీసీసీబీ ఉపాధ్యక్షుడు ఆత్కూరి దొరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీలకు గుర్తింపు నిర్ణయంపై హర్షం

తాళ్ళపూడి : వృత్తే దైవంగా జీవిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ, బీఎంపీలకు గుర్తింపు కల్పిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తీసుకున్న నిర్ణయం పట్ల ఆర్ఎంపీ ప్రాక్టీషనర్స్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక చికిత్స చేసుకుంటూ గుర్తింపుకోసం పోరాడుతున్న మెడికల్ ప్రాక్టీషనర్స్‌కు చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేయడానికి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని రాష్ట్ర ఫెడరేషన్ నాయకులు రాజా సిద్ధార్థ, కరెల్లా గణపతి పీ.శ్రీనివాసరావు, ఏవీవీఎస్.మోహన్, స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు అభినందనలు తెలియజేశారు. త్వరలో శాశ్వత గుర్తింపు కోసం కృషి చేయాలని కోరారు.

'ఎరువులు మోతాదుకు మించి వాడొద్దు'

ఉండ్రాజవరం: పురుగు మందులు తగు మోతాదులో వాడాలని ఏవో ఎ.మేరీ కిరణ్ చెప్పారు.ఉండ్రాజవరంలో మంగళవారం నిర్వహించిన చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులకు పురుగు మందులు,ఎరువులు వాడకంపై అవగాహన కల్పించారు. పురుగు మందుల వాడకం, సస్యరక్షణ చర్యలపై రైతులకు వివరించారు. సర్పంచ్ గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, ఏఈవోలు యు.సురేష్, టి.మానసరమ్మ, రైతులు పాల్గొన్నారు.

'నూతన పింఛన్ విధానం వద్దు'

పెరవలి : ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పింఛన్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి విష్ణుమూర్తి అన్నారు. పెరవలి నెంబర్ 2 పాఠశాలలో మంగళవారం నిర్వహించిన యూటీఎఫ్ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ ఒకటవ తేదీన సీపీఎస్ విధానం రద్దుపై తల పెట్టిన మిలియన్ మార్చ్‌కు యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలిపింద న్నారు. ఈ కార్యక్రమంలో బి.భాస్కర్, కార్యవర్గ సభ్యులు పి. వెంకట రమణ, కెఎం కామేశ్వరరావు, పీవీ రాముడు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

పెరవలి : జాతీయ రహదారిపై పెరవలి రామకృష్ణ రైస్‌మిల్ సమీ పంలో ఆటో బోల్తా పడడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. తూర్పు గోదావరి జిల్లా కడియపులంక నుంచి ట్రక్కు ఆటోలో మొక్కల లోడుతో గుంటూరు వెళుతుండగా పెరవలి సమీపంలో ఆటో ముందుకు టైర్ పంక్చర్ కావడంతో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో డ్రైవర్‌కు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

సబ్సిడీ ఎవరికిచ్చారు..!

రైతు క్షేత్రంలో ఏవోను నిలదీసిన రైతులు



తాడిపూడి చంద్రన్న రైతుక్షేత్రంలో ఏవోని నిలదీస్తున్న రైతులు

తాళ్ళపూడి : చంద్రన్న రైతు క్షేత్రంలో తాడిపూడి రైతులు ఏవోపై మండిపడ్డారు. వరి కోత యంత్రం రైతులకు తెలియకుండా సబ్సిడీపై ఎవరికిచ్చారో చెప్పాలని పట్టుబట్టారు. గ్రామంలో ఒక్కరోజు కూడా రైతులు వరికోత యంత్రాన్ని వినియోగించలేదని అసలు ఇచ్చినట్టే తమకు తెలియదని వాపోయారు. యంత్రం లేక కూలీలతో కోతలు ముగించుకున్నామన్నారు. మంగళవారం తాడిపూడిలో నిర్వహించిన చంద్రన్న రైతు క్షేత్రం సమావేశంలో వ్యవసాయాధికారిణి రత్నప్రభపై రైతులు విరుచుకుపడ్డారు. గ్రామానికి సబ్సిడీపై ఇచ్చిన వరి కోత యంత్రం ఎక్కడుందో చూపించాలని రైతులు నిలదీశారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అందించే సామగ్రి తాడిపూడి రైతులకు తెలియజేయకుండా గోప్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రత్నప్రభను వివరణ కోరగా మంగళవారం వేగేశ్వరపురం, గాడిపూడి గ్రామాల్లో చంద్రన్న రైతు క్షేత్రం సమావేశాలు నిర్వహించామన్నారు. అందులో భాగంగా తాడిపూడి రైతుల వివరాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారన్నారు. 2016-17 బడ్జెట్‌లో మే నెలలో తాడిపూడికి చెందిన తన్మయి జీఎల్‌జీ గ్రూపు సభ్యులకు రూ.24.25 లక్షలు విలువ చేసే వరి కోత యంత్రాన్ని రూ.10లక్షల సబ్సిడీపై అందించామన్నారు. వరి కోతలు నిమిత్తం ఇతర గ్రామాలకు వెళ్ళి ఉండవచ్చన్నారు. అంతమాత్రాన అధికారులతో దురుసుగా మాట్లాడడం తగదని ఆమె హితవు పలికారు.

చుట్టూ నీరున్నా.. చుక్క నీరందడంలేదు..

- తాడిపూడి రైతుల ఆవేదన

ఎత్తిపోతల పథకాలు తాడిపూడి చుట్టూ ఉన్నా చుక్క నీరు సాగుకు అందడంలేదని తాడపూడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలానికి సంబంధించి తాడి ఎత్తిపోతల పథకం, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం పని చేస్తున్నాయన్నారు. తాడిపూడి గ్రామం పేరు తాడిపూడి పథకానికి ఉన్నా స్థానిక రైతులకు ఉపయోగం లేదన్నారు. అలాగే పైడిమెట్ట పథకం నుంచి తాడిపూడికి నీరివ్వరని అన్నారు. వంద లాది ఎకరాలకు సాగుకు నీరందక రైతులు వ్యవసాయం ఎలా చెయ్యాలో అర్థం కావడంలేదని విలపిస్తున్నారు. పూర్వం నుంచి గూటాల పథకం నుంచి సుమారు మూడొందల ఎకరాలకు తాడిపూడి రైతులకు సాగుకు నీరు సరఫరా చేసేవారన్నారు. గూటాల పథకానికి ప్రస్తుతం కమిటీ లేకపోవడం, ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో పథకం మరుగున పడిందన్నారు. పథకం నిర్వహణకు నిల్వలు లేకపోవడంతో పథకానికి ఎన్నికలు జరపడంలేదన్నారు. ఇటీవల కాలంలో రూ.300 చొప్పున రైతులతో సభ్యత్వాలు రాయించుకుని ఎన్నికలు నిర్వహించకుండా నిమ్మకుండిపోయారన్నారు. ప్రస్తుతం ప్రత్యేక అధికారితో పథకాన్ని తిప్పుతున్నారన్నారు. ప్రభుత్వం నుంచి గూటాల పథకానికి సహకారం లేకపోవడంతో రైతులు సొంతసొమ్ము వెచ్చించి తూతూ మంత్రంగా పథకాన్ని తమ వంతు వరకు తిప్పుకుంటున్నారని విలపిస్తున్నారు. సాగుకు నీరందక ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు ఆలస్యంగా నాట్లు వేసుకున్నామన్నారు. అధికారులు స్పందించి తాడిపూడి రైతులకు సాగుకు నీరందించడానికి కృషి చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో మండిగ సత్తిబాబు, కోదండరామ్, గంటా సూర్యచంద్రం, నామా అర్జునరావు, పిట్టా వెంకటరావు, మారిశెట్టి చినబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

మానవత ఆవిర్భావ దినోత్సవం

తాళ్ళపూడి : సమాజ సేవే లక్ష్యంగా స్థాపించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ వ్యవస్థాపకుడు నాటిన మొక్క నేడు మహావృక్షమైందని ఎంపీడీఓ జీ.జ్యోతిర్మయి అన్నారు. మానవత ఆవిర్భావ దినోత్సవాన్ని అధ్యక్షుడు చెరుకు ఆంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్నవారిని, పేదప్రజల విద్యాభివృద్ధికి, బాధితులను ఆదుకోవడంలో సంస్థ ఎనలేని సేవలందిస్తున్నదన్నారు. డైరెక్టరు గోకవరపు బాబు, రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య మాట్లాడుతూ 2009లో తాళ్ళపూడి మండలంలో సంస్థను స్థాపించామన్నారు. 90 మంది సభ్యులతో ప్రారంభించిన సంస్థలో నేడు 350 మంది సభ్యులుగా చేరి ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యానాది కాలనీలో రూ.5వేలు విలువ చేసే 26మొక్కలను నాటారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి అందజేసిన మొక్కలను వైద్యుడు చంద్రశేఖర్‌తో పాటు సంస్థ సభ్యులు నాటారు. రోగులకు రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ఆర్యే, సెక్రటరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ముందడుగు

తాళ్ళపూడి : సమాజంలో ప్రతీ ఒక్కరూ విద్యతో పాటు సంస్కారం, దేశభక్తి, యోగా వంటి అంశాలలో ముందుకు రాణించాలనే ఉద్దేశ్యంతో విద్యా వికాస్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ తరగతులను అంతా సద్వినియోగం చేసుకోవాలని సమితి ఉపాధ్యక్షుడు గంధం గోవింద్ అన్నారు. దేశవ్యాప్తంగా శిక్షణ తరగతులు నిర్వహించడానికి 55వేల మంది ఏకోపాధ్యాయులు పని చేస్తున్నారన్నారు. ప్రముఖ దేవాలయాలలో సాయంత్రం 4 నుంచి 7గంటల వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. మంగళవారం స్థానిక శివాలయంలో తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో వైదీఎస్.నాయుడు, మద్దిపాటి సత్యనారాయణ, పోశారావు, అడ్డా మోహన్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలపై కళాజాత

పెరవలి : మట్టి గణపతే.. మహాగణపతి అంటూ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నివారణ మండలి ఆధ్వర్యంలో కళాజాత నిర్వహిస్తున్నారు. విబూతి బ్రదర్స్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పెరవలిలో కళాబృంద నాయకుడు వి.లోవరాజు మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని ప్రదర్శన చేశారు.

వర్షం.. రైతుల హర్షం

పెరవలి : మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం వర్షం కురిసింది. పెరవలి , ముక్కామల, ఖండవల్లి, అన్నవరప్పాడు, మల్లేశ్వరం, కడింపాడు గ్రామాల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదాలు నివారించాలి : సీఐ

పెరవలి : ప్రమాదాల నివారణకు చర్య లు చేపట్టాలని సీఐ చింతా రాంబాబు సూ చించారు. పెరవలి పోలీస్ స్టేషన్‌ను మంగ ళవారం సందర్శించి పలు కేసుల వివరాల ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో రికా ర్డులు పరిశీలించి శాంతిభద్రతల పరిరక్షణ కు చేప ట్టాల్సిన చర్యలపై అవగాహన క ల్పించారు. మండలంలో జరుగుతున్న పలు అంశాలపై ఎస్ఐ పేరూరి నాగరాజును ప్రశ్నించారు.

ఎంఆర్ టీకా వేయించండి : ప్రసాద్

పెరవలి : చిన్నారులందరికీ ఎంఆర్ టీకా వేయించాలని పెరవలి పీహెచ్‌సీ వైద్యుడు ఆర్ఎస్ఎస్‌వీ ప్రసాద్ సూచించారు. లంకమాల పల్లిలో మంగళవారం చిన్నారులకు ఎంఆర్ టీకా వేశారు. ఇప్పటికే మండలంలో పాఠశాలల్లో టీకా వేశామని తెలిపారు. ప్రస్తుతం పాఠశా లలకు వెళ్లని వారికి గ్రామాల్లో టీకా వేస్తున్నట్టు సిబ్బంది తెలిపారు.

సామూహిక ఎలుకల నిర్మూలన

ఉండ్రాజవరం : సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టాలని సర్పంచ్ కరుటూరి కృష్ణవేణి సూచించారు. తాడిపర్రులో సామూహిక ఎలుకల నిర్మూలన మందును రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక రైతులు, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతులకు కంది విత్తనాలు పంపిణీ

పెరవలి : రైతులు అదనపు ఆదాయానికి గట్లపై కంది మొక్కలు నాటాలని ఏడీ ఎం. పార్థసారథి సూచించారు. చంద్రన్న రైతు క్షేత్రంలో భాగంగా మంగళవారం కాపవరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పంట పొలాలకు మితిమీరిన విషపూరిత మందుల ఉపయోగించవద్దన్నారు.గ్రామానికి చెందిన సుమారు 150 మంది రైతులకు కం దులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, ఏఈవోలు బద్రి, అశోక్, రైతుల పాల్గొన్నారు.



డాక్టర్ సలహా



80 శాతం చిన్నారులకు ఎంఆర్ టీకా వేశాం

విజయ్ కుమార్, వైద్యాధికారి, ఉండ్రాజవరం

"మండలంలో 80 శాతం ఎంఆర్ టీకా వేశాం. మండలంలో 9 నుంచి 15 ఏళ్ల లోపు వయసు కలిగిన పిల్లలు 10 వేల 946 మంది ఉండగా 8,400 మందికి టీకా వేశాం. మండలంలో 32 ప్రాథమిక, 8 హైస్కూళ్లలో విద్యార్థులందరికీ వేయించాం. మండలంలో 56 అంగన్‌వాడీ కేంద్రాలకు దాదాపు 30 అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు టీకా వేశాం. మిగిలిన 26 సెంటర్లకు ఈ నెల 28వ తేదీలోపు వేయిస్తాం. 28వ తేదీ తరువాత రెండు రోజులు మండలంలో మొబైల్ వ్యాన్ ద్వారా మిగిలిన వారికి వ్యాక్సిన్ వేస్తాం. అదే విధంగా పీహెచ్‌సీలలో కూడా వేస్తాం."

● ఉండ్రాజవరం

ప్రమాదమన్నా.. పట్టదా!



ఇలా వెళితే ఎలా : పై నుంచి ఒక్క రాయి పడినా కింద ఉన్న వాడి పని అంతే

నిడదవోలు : పరిమితికి మించి ప్రమాదమన్నా పట్టదు.. పడితే ప్రాణాలు పోతాయన్నా నిర్లక్ష్యమే.. దీంతో ప్రజలు భయపడిపోతున్నారు.. పక్క నుంచి లారీ వెళుతుంటే ఏం ప్రమాదం వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. పట్టణంలో క్వారీ లారీలు గ్యాస్ హారన్లతో శబ్ద కాలుష్యాన్ని సృష్టించడమే కాకుండా మితిమీరిన వేగంతో ప్రయాణించడం పరిమితికి మించి లోడు తీసుకెళ్లడంతో ఏ క్షణం ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు హడలిపోతున్నారు. పంగిడి క్వారీల నుంచి నిత్యం వందలాది లారీలు పరిమితికి మించి లోడులో నిడదవోలు పట్టణం మీదుగా ప్రయాణిస్తుంటాయి. ప్రతీ రోజూ పెద్ద పెద్ద రాళ్ళు పైకి కనిపించే విధంగా లోడుతో వెళుతుంటాయి.. అయినా అధికారులు చేపట్టిన చర్యలు శూన్యం. ఇసుక పరిమితికి మించి వెళితేనే ఊరుకోని అధికారులు.. మరెందుకు ఈ లారీలపై దయ చూపుతున్నారో అర్థం కావడంలేదు. అయితే ప్రజలు మాత్రం లారీలలో పై వరకు ఉన్న భారీ రాళ్ళు జారిపడి ఏ వాహనదార్ల మీద పడతాయో అని ప్రజలు హడలిపోతున్నారు. ప్రమాదం జరిగిన తరువాత చర్యలు చేపట్టే కంటే ప్రమాదం జరగడానికి ముందుగానే రవాణా శాఖ, పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలని బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

నిడదవోలు : బ్యాంకుల ప్రైవేటీకరణ, ఖాతాదారులపై విధిస్తున్న సేవా పన్నును ఎత్తివేయాలని బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల చేపట్టిన సమ్మె మంగళవారం విజయవంతమైంది. దీనిలో భాగంగా నిడదవోలు పట్టణ రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంక్ వద్ద ఉద్యోగులు ధర్నా చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి బంద్ పాటిస్తున్నామన్నారు. బ్యాంక్ ఉద్యోగులకు సీఐటీయూ, సీపీఎం నాయకులు మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, బ్యాంక్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



నిడదవోలులో ఎస్‌బీఐ ఎదుట ధర్నా చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు



ఉపాధి హామీ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏపీడీ

అభివృద్ధి పనులపై ఏపీడీ తనిఖీ

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : ఉపాధి నిధుల్లో అవకతవకలుంటే సహించేది లేదని ఏపీడీ ఎస్‌వివి సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలో వివిధ శాఖల నిధులతో పాటు, ఉపాధి నిధుల భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన పనులను మంగళవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు పత్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఎన్‌ఆర్‌ఈజీఎస్ భాగస్వామ్యంతో నిర్వహించిన మరుగుదొడ్లు, కంపోస్టు యార్డ్‌లు , కంపోస్టు బిట్లు , సీసీ రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు , నిర్మాణాలపై టెక్నికల్ అసిస్టెంట్ మూర్తిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఉండ్రాజవరంలో ఉపాధి హామీ పనులు తనిఖీ చేసి నిడదవోలు మండలంలో రికార్డులు పరిశీలించడం జరిగిందని ఏపీడీ సత్యనారాయణబాబు తెలిపారు.

'డాక్ సేవక్‌ల సమస్యలు పరిష్కరించాలి'

నిడదవోలు : గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామీణ డాక్ సేవక్స్ సిబ్బంది నిడదవోలు పట్టణంలోని రాయిపేట పోస్టాఫీసులో సమావేశం నిర్వహించారు. నిరవధిక సమ్మెకు దిగినా ప్రభుత్వం దిగిరాకపోవడం దారుణమన్నారు.

ఘనంగా మానవత ఆవిర్భావ దినోత్సవం

నిడదవోలు : మానవజన్మ అన్ని జన్మల కన్నా ఎంతో ఉత్తమమైనదని మానవత సమన్వయ కమిటీ చైర్మన్ తన్నీడి వీర వెంకట సత్యనారాయణ (బోస్) అన్నారు. నిడదవోలు పట్టణంలోని చర్ల సుశీల వృద్ధాశ్రమంలో మంగళవారం నిర్వహించిన మానవత 13వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పేదలను, వృద్ధులను ఆదరించాలన్నారు.అనంతరం చర్ల సుశీల వృద్ధాశ్రమంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నీలం రామారావు, కార్యదర్శి అన్నమరెడ్డి కొండలరాయుడు, కోశాధికారి దాపర్తి శివరామకృష్ణ,మారిశెట్టి వీరవెంకట సత్యనారాయణ,ముళ్ళపూడి సత్యనారాయణ, అంజిబాబు,కాళ్ళ లక్ష్మణరావు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

నిడదవోలు : అర్హులందరినీ రుణాలకు ఎంపిక చేస్తామని కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు. నిడదవోలు మునిసిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ కార్పొరేషన్లకు సంబంధించి సబ్సిడీ రుణాలకు కెనరా బ్యాంక్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. పట్టణంలోని 28 వార్డుల్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు వచ్చారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, కార్పొరేషన్ బ్యాంక్, జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ దరఖాస్తుదారులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు.

కాపు నాయకుల 'చలో కిర్లంపూడి'

నిడదవోలు : కాపు రిజర్వేషన్లకు సమష్టి పోరాటం అవసరమని పట్టణ కాపునాడు అధ్యక్షుడు రంగా మధుసూదనరావు అన్నారు. నిడదవోలు పట్టణంలో మంగళవారం ఛలో కిర్లంపూడి తరలివెళ్లారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయాలన్నారు. ముద్రగడకు కాపులంతా మద్దతుగా నిలవాలన్నారు.కిర్లంపూడిలో ముద్రగడను కలసి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో యాళ్ళ రామారావు, కత్తినొక్కల మురళీకృష్ణ, రంగా శ్రీను, తదితర్లు పాల్గొన్నారు.



కిర్లపూడిలో ముద్రగడను కలసిన నిడదవోలు కాపు నాయకులు



బుర్రకథ ప్రదర్శన చేస్తున్న గొర్రెల బ్రదర్స్

సహజ వాయు పైప్‌లైన్‌పై బుర్రకథ ప్రదర్శన

విజ్జేశ్వరం (నిడదవోలు రూరల్) : గెయిల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించిన సహజవాయువు పైపులైన్‌పై గొర్రెల రాము, కృష్ణ బ్రదర్స్ మంగళవారం బుర్రకథ ప్రదర్శన చేశారు. పైపులైన్ల పరిరక్షణ , వాటి రక్షణకు ఏర్పాటు చేసిన వాల్వులు, యంత్రాలు,హెచ్చరిక బోర్డులు, ప్రమాదాలను హెచ్చరించే చిహ్నాలపై విజ్జేశ్వరంలో వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెర్రియ్య , గ్రామస్థులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం చేస్తున్న చిరు అభిమానులు



డి.ముప్పవరంలో కేక్ తినిపించుకుంటున్న అభిమానులు

ఘనంగా చిరు జన్మదినం

నిడదవోలు : మెగాస్టార్ అభిమానులు సేవలు అభినందనీయమని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు.పట్టణంలోని పీహెచ్‌సీ వద్ద చిరంజీవి 62వ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణ చిరంజీవి అభిమాన సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రోగులకు పంచారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాతారావు,చక్కా బాబ్జి, ఆనందం వెంకటేశ్వరరావు, గంటా శివ, గంటా శ్రీను, ఆనందం గణేష్, లాల్ బహుదూర్,బి.రాజారామ్ మోహన్‌రాయ్, గమిని నాగేశ్వరరావు,దారపురెడ్డి ప్రతాప్,బలరామ్ పాల్గొన్నారు.

డి.ముప్పవరంలో..

డి ముప్పవరం (నిడదవోలు రూరల్) : మెగాస్టార్ పుట్టిన రోజును డి.ముప్పవరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి పంచారు.ఈ కార్యక్రమంలో అయి నీడి పల్లారావు, బాపన్న , ప్రభు , గోపిరెడ్డి శ్రీను, గాజుల రం గారావు, రామకృష్ణ, లోవరాజు,సతీష్, నాగిరెడ్డి ,శివకృష్ణ , గంటా శ్రీను, చిన్నా, నీలం శ్రీను పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 8465083765
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	ఆనందోబ్రహ్మ
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక



డాక్టర్ సలహా



ఏడాదికి రెండుసార్లు నులి పురుగుల నివారణ మందు వేసుకోవాలి

డాక్టర్ మురళి, వైద్యుడు

"కడుపులో వర్మన్ (నులి పురుగులు) పెరిగితే రక్తహీనత ఏర్పడుతుంది. దీని వల్ల ప్రాణాపాయ స్థితి కూడా వచ్చే ప్రమాదం ఉంది. కొన్ని సమయాల్లో పురుగులు పెరిగితే గాలి బ్లాడర్లలోకి కూడా చేరిపోతాయి. కాబట్టి ప్రాథమిక దశలోనే మందులు వాడాలి. ఇక కడుపులో పురుగులు ఉంటే కాళ్లు లాగడం, శరీరం పాలిపోవడం, అక్కడక్కడ తెల్లమచ్చలు, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. వెంటనే వైద్యులను సంప్రదించాలి. ఏడాదికి రెండుసార్లు ప్రతి ఒక్కరూ నివారణ మందు వేసుకోవాలి."

● నరసాపురం

మూఢ నమ్మకాలు విజయాన్ని చేకూర్చవు

నరసాపురం టౌన్ : మూఢ నమ్మకాలు విజయాన్ని సాధించపెట్టవని నిరంతర కృషి, పట్టుదలతోనే లక్ష్యాన్ని చేరుకోగమని '21 సెంచరీ ఎడ్యుకేషన్ సొసైటీ' డైరెక్టర్ కృష్ణ ప్రదీప్ అన్నారు. మంగళవారం వైఎన్ కళాశాల హెచ్ఆర్డీ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమాజానికి సేవ, సొసైటీలో మార్పు తీసుకురావాలని ఆరాట పడేవారు ఐఏఎస్, ఐపీఎస్ అవ్వాలన్నారు. అనంతరం ప్రముఖ మానసిక విశ్లేషకుడు జి.నాగేశ్వరరావు మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులు జీవికె రామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్,డైరెక్టర్లు డాక్టర్ చింతారావు, డాక్టర్ చినమిల్లి శ్రీనువాస్, ఆధ్యాపకులు డాక్టర్ పార్థసారథి, డాక్టర్ రామకృష్ణ, మహేశ్వరి పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	నేనే రాజు నేనే మంత్రి

బ్యాంకు ఉద్యోగుల సమ్మె సక్సెస్

తీరంలో మూతపడ్డ జాతీయ బ్యాంకులు



ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద ఆందోళన చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

నరసాపురం టౌన్ : న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బ్యాంకు ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం విజయవంతమైంది. పట్టణ, మండలంలోని జాతీయ బ్యాంకులు మూతపడ్డాయి. ఏటీఎంలు కూడా పని చేయలేదు. దీంతో నిత్యం రద్దీగా ఉండే స్టీమర్‌రోడ్, ఆంధ్రాబ్యాంకు రోడ్, రాయపేట, ఎస్‌బీఐ రోడ్లు బోసిపోయాయి. చాలామంది ఖాతాదారులు సమ్మె విషయం తెలియక బ్యాంకుల వద్దకు వచ్చి నిరాశగా వెనుదిరిగారు. లావాదేవీలు నిలిచిపోయాయి.

ఉద్యోగుల ఆందోళన.. సమ్మె బాట చేపట్టిన బ్యాంకు ఉద్యోగులు మెయిన్ బ్రాంచ్ వద్ద ఆందోళనకు దిగారు. వేతన సిఫార్సులను తక్షణం అమలు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను మానుకోవాలని, మొండి బకాయిలను వసూలు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకుడు గాంధీ, ప్రభు, రామకృష్ణ, శ్రీనివాస్, కనకదుర్గ, మౌనిక, ప్రభాకర్, జీఎస్ఎన్ మూర్తి, రామాంజనేయులు, ఎన్. బాలాజీ, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఐటీయూ మద్దతు.. మరోవైపు బ్యాంకులు చేపట్టిన ఆందోళనకు సీఐటీయూ మద్దతు తెలిపింది. బ్యాంకు ఉద్యోగులతో కలసి సమ్మెలో పాల్గొన్నారు. సీఐటీయూ నాయకులు కవురు పెద్దిరాజు, తెలగంశెట్టి సత్యనారాయణ, పి నారాయణరావు, సువర్ణరాజు, మునేశ్వరరావులు ఉన్నారు.

సబ్ డివిజన్‌లో 60 శాతం వ్యాక్సిన్లు పూర్తి

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజారాణి



సికిలి విద్యార్థులకు వ్యాక్సిన్ వేయిస్తున్న డాక్టర్ పద్మజారాణి

నరసాపురం : సబ్ డివిజన్ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు మూడేళ్లలోపు ఉన్న 60 వేల మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజారాణి చెప్పారు. మంగళవారం సికిలీ స్కూల్లో వ్యాక్సిన్ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు 60 శాతం మంది విద్యార్థులకు వ్యాక్సిన్లు వేశామన్నారు. ప్రతీరోజు అర్బన్, కమ్యూనిటీ, ప్రాథమిక అరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈనెలాఖరుకు నిర్ధేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అనంతరం ఇంటింటా తిరిగి ఇంకా వేయించుకోని వారికి ఆర్యోగ సిబ్బంది వ్యాక్సిన్లు వేస్తారన్నారు.

సికిలీ స్కూల్లో 2వేల మందికి..

పట్టణంలోని సికిలీ స్కూల్లో మొత్తం రెండు వేల మందికి వ్యాక్సిన్లు వేశారు. పది టీమ్‌లు ఏర్పాటు చేసి యూకేజీ నుంచి పదో తరగతి పిల్లలకు మందు వేశారు. డాక్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో వ్యాక్సిన్ వేశారు. స్కూల్ కరస్పాండెంట్ పెర్సిపాల్, ప్రిన్సిపాల్ మీనా కుమారి, మాధవి పాల్గొన్నారు.

ఘనంగా చిరు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జానకీరామ్, తులసీరావు

నరసాపురం టౌన్ : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పట్టణ, మండలంలో మంగళవారం అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకకు చిరు, పవన్ అభిమానులు పాల్గొన్నారు. చిట్టవరం నుంచి అభిమానులు ర్యాలీగా తరలివచ్చారు. సెంటర్‌లో భారీ కేక్‌ను కట్ చేశారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్, కాంగ్రెస్ నాయకుడు కలవకొలను తులసీరావు మాట్లాడుతూ వారం రోజుల పాటు అభిమానులు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు బాగున్నాయన్నారు. అనంతరం సెంటర్‌లో మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు కోపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు కొత్తపల్లి నాని, వన్నెంరెడ్డి శ్రీనివాస్, యాదంరెడ్డి సుబ్బారావు, కొండేటి నాగశ్రీను, దివి సత్యన్, చెన్నంశెట్టి నాగు, గుగ్గిలపు బుజ్జి, కె.లక్ష్మీనారాయణ, గుగ్గిలపు మురళి, గ్రంధి శ్రీనివాస్, కొట్టు పండు, కూనపరెడ్డి రామకృష్ణ, పోలిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా సాగులో ఆధునిక టెక్నాలజీ



ఆటోమెటిక్ మిషన్‌పై అవగాహన కల్పిస్తున్న మత్స్యశాఖ అధికారులు

నరసాపురం రూరల్ : ధర్బరేవు ఆక్వా సాగులో ఆటోమెటిక్ వాటర్ క్వాలిటీ మిషన్‌ను ఏర్పాటు చేశారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈ మిషన్‌ను ఏడీఈ డాక్టర్ రమణకుమార్ ప్రారంభించారు. చెరువుల్లో ఈ మిషన్ ఏర్పాటు చేయడం వల్ల నీటి కాలుష్య పరీక్షలపై రైతులకు అవగాహన వస్తుందన్నారు. నీటిలో కాలుష్యం, నీటిలో పీహెచ్, అమ్మోనియా, ఉష్ణోగ్రతలను సీఎఫ్‌ఓజీ యాప్ ద్వారా రైతుల సెల్‌ఫోన్‌కు సమాచారం ఎప్పటికప్పుడు అందుతుందన్నారు. దీని వల్ల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే రైతులకు తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి డాక్టర్ ఏడుకొండలు, కె నర్సింహరావు, నల్లూరి వాసు, శ్రీనివాస్, సుబ్బారావు, వర్షిత, సీఎఫ్ంజీ కంపెనీ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు ఉపాధి ఇంటర్వ్యూలు

నరసాపురం టౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రెండో రోజు మంగళవారం స్వయం సోపానం ఉపాధి ఇంటర్వ్యూలు కొనసాగాయి. బీసీ, ఎస్సీ, కాపు, మైనార్టీ అభ్యర్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూలో మొత్తం 300 మంది హాజరయ్యారు. ఆంధ్రాబ్యాంకులు, సెంట్రల్ బ్యాంకులకు చెందిన అధికారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఆన్‌లైన్ ఇబ్బంది లేకుండా ఎక్కువ సంఖ్యలో ట్యాబ్‌లు ఏర్పాటు చేశారు. దీనివల్ల అభ్యర్థుల వేలిముద్రల సేకరణ త్వరితగతిన పూర్తి చేశారు. కమిషనర్ రమణ, వీసీ పొన్నాల నాగబాబు, కౌన్సిలర్లు తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి పర్యవేక్షించారు.



రైతులతో చర్చిస్తున్న ప్రభుత్వ సలహాదారుడు పరకాల, ఎమ్మెల్యే మాధవనాయుడు

అమరావతి వెళ్లిన కాళీపట్నం రైతులు

సీఎం సూచన మేరకు పరకాలతో చర్చలు
కమిటీ ఏర్పాటుకు రైతులు అంగీకారం

నరసాపురం : దశాబ్దాలుగా పెండింగ్ పడుతూ వస్తున్న కాళీపట్నం భూముల వివాదం ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మంగళవారం మొగల్తూరు మండలానికి చెందిన సుమారు 90 మంది రైతులు ఎమ్మెల్యే మాధవనాయుడు ఆధ్వర్యంలో అమరావతి వెళ్లారు. సీఎం లేకపోవడంతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి సీఎం ఆదేశంతో ప్రభుత్వ సలహాదారుడు పరకాల ప్రభాకర్‌తో కలసి రైతులతో సమావేశమయ్యారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకున్న ప్రభాకర్ ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని సూచించారు. కమిటీ తీసుకునే నిర్ణయాలు, సూచనలు, సలహాలకు రైతులంతా కట్టుబడి ఉండాలన్నారు. దీనికి రైతులు అంగీకారం తెలిపారు. అమరావతి వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ సత్తినేని మోహన్‌రావు, మేడిద బాబ్జి, కలవకొలను తాతాజీ, కడలి నాగేశ్వరరావు, జక్కంశెట్టి నాగేశ్వరరావు, కొప్పినీడి వెంకటేశ్వరావు, సరిపల్లి సుబ్బారాజు, ఇందుకూరి శ్రీనివాసరాజు, తోటకూర రామకృష్ణంరాజు, కవురు ఆదినారాయణ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం..

పొన్నపల్లిలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నరసాపురం : పట్టణంలోని పొన్నపల్లి ప్రాంతంలో లో-ఓల్టేజ్ సమస్యపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. పట్టణంలో ఎక్కువ జనాభా కలిగి ఉన్న ఈ ప్రాంతంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు మంగళవారం స్థలాన్ని సేకరించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఏడీఈ హేమంత్‌కుమార్, ఏఈ మనోజ్‌కుమార్, లైన్‌మన్ మోబిన్ పనులను పర్యవేక్షించారు.

ఆర్యవైశ్య వర్కర్స్ హక్కుల సాధన కమిటీ

నరసాపురం టౌన్ : ఆర్యవైశ్య వర్లర్ల హక్కుల పరిరక్షణ కోసం మంగళవారం కొత్తగా సాధన కమిటీ ఏర్పాటు చేశారు. మంగళవారం ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సమయమంతుల సర్వేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పట్టణంలో పలు వ్యాపార సముదాయాలు, దుకాణాలు, ప్రైవేట్ సంస్థల్లో పని చేస్తున్న వర్కర్ల హక్కుల పరిరక్షణ, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సంఘం అధ్యక్షుడిగా శింగంశెట్టి నాగేశ్వరరావు, కార్యదర్శిగా జి. సత్యనారాయణలను ఎన్నుకున్నారు.

చినమామిడిపల్లిలో 'చంద్రన్న రైతు క్షేత్రం'

నరసాపురం టౌన్ : చినమామిడిపల్లిలో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 'చంద్రన్న రైతు క్షేత్రం' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏవో డాక్టర్ రహీమ్ మాట్లాడుతూ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువులు, పురుగుల మందుల వినియోగం, ఆధునిక వ్యవసాయ యంత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. చంద్రన్న క్షేత్రంలో భాగంగా గ్రామంలో 25 ఎకరాల సాగు భూమిని గుర్తించామన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, ఏఈవోలు నారాయణ, రిషి, రైతులు శ్రీనివాస్, శ్యాంసన్, సత్యనారాయణ, మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సలహా



పక్షవాతాన్ని అశ్రద్ధ చేయవద్దు

డాక్టర్ పూడి జాన్‌ఫెర్నాండెజ్,
ఫిజియో థెరపిస్ట్, పాలకొల్లు

మెదడులో కొంత భాగం పాడైపోవడం వల్ల వచ్చే పరిణామమే పక్షవాతం (పెరాల్‌సిస్) అంటారు. ఈ వ్యాధి సామాన్యంగా మెదడులో రక్తం గడ్డకట్టడం వల్ల, అధిక ప్రసరణ జరగడం, తగ్గడం వంటి కారణాలతో రావచ్చు. ఈ వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే వైద్య సేవలు పొందాలి. వైద్య సహాయం వల్ల వ్యాధిని అదుపులోకి తీసుకుని రావడమే కాక ముదరకుండా చూసుకోవచ్చు. వ్యాధి తగ్గిన అనంతరం ఫిజియోథెరపీ చేయించుకోవడం వల్ల కాళ్ళు, చేతులు పనిచేయడం ప్రారంభిస్తాయి. అదేవిధంగా మూతి వంకర పోవడం తగ్గి సాధారణ స్థితికి రావచ్చు.

● పాలకొల్లు అర్బన్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	ఏజెంట్ భైరవ
శ్రీనివాస మినీ	గ్రీన్ కార్డు
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	ఆనందో బ్రహ్మ
దాసరి మినీ	దువ్వాడ జగన్నాథం
మారుతి	నిన్ను కోరి

నిర్మాణాలు పూర్తయ్యేనా..?

మెటీరియల్ ధరల పెరుగుదలతో గగ్గోలు
ఉచిత ఇసుక నీటి మూటే..
సొమ్ము పెంచాలంటున్న లబ్ధిదారులు



పునాదుల్లోనే నిలిచిపోయిన ఎన్టీఆర్ గృహ నిర్మాణం..

పాలకొల్లు రూరల్: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం పేరుతో మంజూరైన ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ప్రభుత్వం ఇచ్చే రూ. 1.50 లక్షలు ఎటూ సరిపోకపోవడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. మండలంలో 2016-17 సంవత్సరంలో 534 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో ఇప్పటి వరకు 268 గృహాల నిర్మాణం జరిగింది. మిగతా 266 గృహాలు పునాదులు, సన్‌సైడ్ స్థాయిల్లో అసంపూర్తిగా నిలిచిపోయాయి. అలాగే 2017-18 సంవత్సరంలో మరో 425 ఇళ్లు మంజూరు కాగా కేవలం 9 ఇళ్లు మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయి. 2018-19 సంవత్సరానికి గాను మరో 462 ఇళ్లు మంజూరయ్యాయి. ఇవి కాకుండా కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఇంటికి రూ. 2 లక్షల పథకంలో మరో 107 ఇళ్లు మంజూరు కాగా 27 మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయి. ప్రభుత్వం వందలాది ఇళ్లను మంజూరు చేస్తున్నప్పటికీ ఇళ్ల నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రభుత్వం ఇచ్చే 1 లక్షా 50 వేలు ఏ మాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉచిత ఇసుక వట్టి మాటే....

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ఇసుకను ఉచితంగా ఇస్తామని ఒక పక్క అధికారులు, మరో పక్క ప్రజా ప్రతినిధులు చెబుతున్నప్పటికీ ఆ మాటలు నీటిమూటలుగానే తయారయ్యాయి. ఇటీవల కాలంలో ఇసుక ధర భారీగా పెరిగింది. మూడు యూనిట్లు లారీ ఇసుక రూ. 6 వేలు నుంచి రూ. 7 వేలు, 5 యూనిట్లు లారీ ఇసుక రూ. 11 వేలు నుంచి రూ. 12 వేలకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఇసుక విక్రయ ధరలు నిర్ణయించినప్పటికీ వాటిని అమలు చేసే నాథుడే కరువయ్యాడు. అలాగే సిమెంట్ ధరను రూ. 310లకు ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ బయటి మార్కెట్‌లో రూ. 330 నుంచి రూ. 340 వరకు విక్రయిస్తున్నారు. ఇదే విధంగా కంకర, ఇనుము ధర కూడా పెరిగిపోవడంతో ఎన్టీఆర్ గృహ నిర్మాణ దారుల కు ఇళ్ల నిర్మాణం గగనంగా మారింది. ఒక చిన్నపాటి ఇల్లు నిర్మించాలంటే అతి తక్కువగా రూ. 4లక్షలు నుంచి రూ. 5లక్షలు అవుతుంది. ఎన్టీఆర్ గృహాలకు రూ. 1.50లక్షలు మాత్రమే మంజూరు చేయడంతో అధిక వడ్డీలకు తెచ్చి అప్పుల బారిన పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణానికి ఇచ్చే మొత్తాన్ని పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు

అంగన్వాడీలను తనిఖీ చేస్తాం
ఆహార సలహా కమిటీ సమావేశంలో సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ



ఆహార సలహా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ

పాలకొల్లు అర్బన్: నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఆహార సలహా కమిటీ సమావేశానికి సబ్ కలెక్టర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆహార కల్తీ అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పాలకొల్లు పట్టణంలోని సినిమా థియేటర్లలో రేట్ల పట్టికలు లేకపోవడం, సైకిల్ స్టాండ్‌లో రూ. 20 వసూలు చేయడం, పరిశుభ్రత పాటించకపోవడం వంటి అంశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. మందుల ధరల్లో వ్యత్యాసంపై పలువురు ప్రజా ప్రతినిధులు ప్రస్తావించగా దానిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంతంలో తయారయ్యే బూరుగుపల్లి బెల్లం తయారీలో కల్తీపై యలమంచిలి జడ్పీటీసీ బోణం నాని ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు. అంగన్‌వాడీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్టు సబ్ కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ తెలిపారు. సమావేశంలో ఏఎస్‌వో ఎన్. సుబ్బరాజు, తహసీల్దార్లు దాసి రాజు, వి స్వామినాయుడు, పౌర సరఫరాల డీటీలు సోమేశ్వరరావు, ఎ. కనకదుర్గ, ఎంపీపీ పెన్మెత్స శ్రీదేవి, జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణ మూర్తి ప్రసంగించగా ఎంఈవో ముదునూరి రంగరాజు, మండల వ్యవసాయాధికారి ఈ సుజాత, టీడీపీ నాయకుడు కోడి విజయభాస్కర్, కాంగ్రెస్ నాయకుడు యడ్ల శివాజీ, సీపీఎం నాయకులు వలవల శ్రీరామమూర్తి, జవ్వాది శ్రీనివాసరావు, సీపీఐ నాయకుడు పితాని సత్యనారాయణ, వినియోగదారుల మండలి తరపున ముచ్చర్ల బాబూరావు, గ్యాస్ కంపెనీ ప్రతినిధులు, రేషన్ షాపుల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి వద్ద నినాదాలు చేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

బ్యాంక్‌ల ప్రైవేటీకరణ విరమించాలి

పాలకొల్లు అర్బన్: మంగళవారం బ్యాంక్ ఉద్యోగులు ఒక రోజు సమ్మె నిర్వహించారు. స్థానిక ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద బ్యాంక్ ఉద్యోగులు కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఉద్యోగ సంఘాల నాయకులు జివిఎస్ఎన్ మూర్తి, వడ్లమాని హరికృష్ణ, ఎం. రామాంజనేయులు, ముక్కు లక్ష్మీనరసింహం (బాబు) నంద్యాల బాలాజీ, వి. వంశీ తదితరులు మాట్లాడుతూ బ్యాంక్‌ల విలీనాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ వెంటనే నిలుపుదల చేయాలని, బ్యాంక్ రుణాలు తీసుకుని తిరిగి చెల్లించని మొండి బకాయిదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ బ్యాంక్ ఉద్యోగులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించి, ఇతర ప్రైవేటు బ్యాంకులను, ఎల్‌ఐసీ కార్యాలయాన్ని మూయించారు. బ్యాంక్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ నాయకులు, ఎల్ఐసి ఉద్యోగులు మద్దతు ప్రకటించారు. బ్యాంక్ ఉద్యోగులు జి. యేసుదాస్ (ఐబీ), పాలకొల్లు బ్యాంక్ ఉద్యోగుల సంఘం సమన్వయ కమిటీ అధ్యక్షుడు భువనేశ్వరరావు, టి సతీష్‌రెడ్డి, షేక్ దాదా పీర్, సురేష్, ఎస్‌బిఐ కృష్ణ, దొడ్డిపట్ల, యలమంచిలి, మార్టేరు, పూలపల్లి ఏరియాల బ్యాంక్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న వైస్ చైర్మన్ రోజారమణి

'అంజలి'లో చిరు పుట్టినరోజు వేడుకలు

పాలకొల్లు అర్బన్: రాజకీయాలకతీతంగా చిరంజీవిని అంతా అభిమానిస్తారని మున్సిపల్ వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి అన్నారు. మంగళవారం చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో అంజలి మానసిక వికాలంగుల పాఠశాలలో కేక్‌ను కట్‌చేసి బాలబాలికలకు పంపిణీ చేశారు. విద్యార్థులకు అల్పాహారం అందజేసి చిరంజీవి జీవిత విశేషాలను రామలింగేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘ నాయకులు వి దుర్గాప్రసాద్, శిడగం సూరి, తులా సురేష్, ఎం గణేష్, ఎస్ రాజు, ముచ్చర్ల రామ్‌దాస్, తిరుమాని రామారావు, చిన్న, దేవరపు అబ్బు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఎంఆర్ వ్యాక్సిన్ వితరణ

పాలకొల్లు: విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించారు. లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి(బాబ్జి) వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో సన్‌సైన్ స్కూల్, ఎస్‌విఎన్ మున్సిపల్ స్కూల్, బేసిక్ ఎలిమెంటరీ స్కూల్, చుండూరి రెడ్డియ్య మున్సిపల్ స్కూల్, దీప్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి వారికి బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు దేవత రవికుమార్, కార్యదర్శి నర్సింహం, ఉపా. ధ్యక్షుడు కెవిఆర్‌కె మోహన్, పీఆర్వో రాంప్రసాద్, ట్రెజరర్ డాక్టర్ కె జయభారతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ బాబ్జి

హెడ్ పోస్టాఫీసులో సిఎస్ఐ ప్రారంభం



పోస్టాఫీసులో సిఎస్ఐ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మునిరామయ్య

పాలకొల్లు: స్థానిక హెడ్ పోస్టాఫీసులో మంగళవారం కోర్ సిస్టమ్ ఇంటిగ్రేటర్ (సీఎస్ఐ)ను తపాలా శాఖ సీనియర్ పర్యవేక్షకులు కె ముని రామయ్య (భీమవరం) ప్రారంభించి తపాలా కార్యాలయంలో అందిస్తున్న పలు సేవలను వివరించారు. నూతన సాఫ్ట్‌వేర్‌లతో ఇంటిగ్రేట్ చేసి ఒకే సాఫ్ట్‌వేర్‌గా మార్పు చేయడం జరిగిందని దీనివల్ల తమ సేవలు మరింత అందుబాటులో ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్‌పి ఎస్ఆర్‌కెహెచ్ ప్రసాద్, హెడ్‌పోస్ట్‌మాస్టర్ టిజి ప్రసూన, ఏపీఎం వి మోహన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ ప్రభు కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



కెపిపాలెం మంచినీటిప్రాజెక్టును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.ఈ అమరేశ్వరరావు

తాగునీటి ఎద్దడి రాకుండా కృషి

మొగల్తూరు : డెల్టా తీరంలోని మంచినీటి ప్రాజెక్టుల నుంచి తాగునీరు నిరంతరం అందించి తాగునీటి ఎద్దడి రాకుండా కృషి చేస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అమరేశ్వరరావు తెలిపారు. మంగళవారం కేపీపాలెం మంచినీటి ప్రాజెక్టులో చేస్తున్న పలు పనులు, చెరువు నీటి మట్టాలను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. మంచినీటి ప్రాజెక్టులోని మరమ్మతులకు, ఇంజన్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రాజెక్టు పరిధిలోని సర్పంచ్‌లు కమిటీగా ఏర్పడి నిర్వహిస్తున్నందున తాము పర్యవేక్షణ చేసి ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తూ నీటి ఎద్దడిని నివారిస్తామన్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస ప్రసాద్, డీఈ అనంతరాజు, ఏఈ లోకేష్ తదితరులున్నారు.



7వ రోజు మంగళవారం సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేస్తున్న డాక్ సేవక్‌లు

కొనసాగుతున్న డాక్ సేవకుల సమ్మె

పాలకొల్లు అర్బన్: అఖిల భారత డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు స్థానిక హెడ్ పోస్టాఫీసు వద్ద నిర్వహిస్తున్న డాక్ సేవకుల సమ్మె మంగళవారంనాటికి 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక సంఘ డివిజనల్ కార్యదర్శి పి. జయంతి రావు మాట్లాడుతూ డాక్ సేవకుల సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని, తమకు మద్దతు నిస్తున్న కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లాస్ 3 బ్రాంచ్ కార్యదర్శి సిహెచ్ నారాయణ మూర్తి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. సమ్మెలో సంఘ నాయకులు సిహెచ్ దుర్గాప్రసాద్, రామచంద్రమూర్తి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

ఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు

పాలకొల్లు అర్బన్: స్థానిక కెనాల్ రోడ్డులోని దాసోహాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించారు. హనుమాన్ చాలీసా, సుందరకాండ పారాయణం నిర్వహించారు. అర్చకులు మరుదూరి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో గంధ సింధూర, తమల పాకుల పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆర్థిక సహాయంతో సుమారు 500 మందికి అన్నసమారాధన నిర్వహించారు.



అధికారుల సూచనలతో లాభాల సాగు

యలమంచిలి: రైతులు వ్యవసాయాధికారులు సూచనల మేరకు సాగు చేస్తే తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించగలుగుతారని ఎంపీడీవో ఆర్‌సి ఆనందకుమార్ అన్నారు. మంగళవారం మట్లపాలెంలో చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమాన్ని మండల వ్యవసాయాదికారి డాక్టర్ డి జాన్సన్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎఒ జాన్సన్ మాట్లాడుతూ చంద్రన్న రైతు క్షేత్రంలో జరిగే క్షేత్ర సందర్శనలో పలు పొలాలను పరిశీలించడం జరిగిందని, పురుగులు, తెగుళ్ళు, భూమిలో పోషక లోపాల్ని సవరించడం వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించి రైతులకు తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు వచ్చేందుకుగాను ఈ క్షేత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ భూమిలో ఉండే సూక్ష్మ జీవులను నాశనం చేస్తున్నామని, విచక్షణారహితంగా ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడం వల్ల భూమిలో పోషక విలువలు నాశనం అవుతున్నాయని, వాటి నివారణకు ప్రభుత్వం సబ్సిడీ ధరలకు అందజేస్తున్న జింక్ సల్ఫేట్‌ను సద్వినియోగంచేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండేటి లక్ష్మి, పెచ్చెట్టి నాగేశ్వరరావు, విఆర్‌ఓ పి సత్యనారాయణ, ముదునూరి బాస్కరరాజు, నార్నిమెరక, మట్లపాలెం రైతులు పాల్గొన్నారు.

వరిలో తాటాకు తెగులు

పాలకొల్లు రూరల్: వరిసాగులో వస్తున్న తాటాకు పురుగు (హిస్పా) తెగులును నివారించడానికి రైతులు తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఇ. సుజాత అన్నారు. మంగళవారం మండలంలోని సగంచెరువు, ఆరట్లకట్ట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల రైతులతో కలసి వరిచేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పొలాల్లో హిస్పా, ఆకుముడత తెగుళ్ళు ఆశిస్తున్నాయని, హిస్పా నివారణకు పురుగు నివారణకు ప్రొఫెనోఫాస్ 1 లీటరు నీటికి 2 ఎంఎల్ మందును కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఆకుముడత తెగుళ్ళకు మోనోక్రోటోఫాస్ 1.6 ఎంల్ మందును లీటరు నీటికి కలిపి లేదా ఎసిఫేట్ 1.5గ్రాములు 1 లీటరు నిటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.



చంద్రన్న రైతు క్షేత్రంలో వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సగంచెరువు గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జడ్పీటీసీ కోడి విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు సాధించడానికి అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులకు రూ.15 లక్షల ఫండ్

ఆదర్శ కిసాన్ సంఘ ఛైర్మన్ కెఎన్ చారీ

యలమంచిలి: రైతులు వ్యవసాయ ఉత్పత్తుల సంఘ గ్రూపులుగా ఏర్పడితే రూ. 15 లక్షల వరకు రివాల్వింగ్ ఫండ్ వస్తుందని ఆదర్శ కిసాన్ సంఘ చైర్మన్ కెఎన్ చారి అన్నారు. మంగళవారం గుంపర్రులో జరిగిన వ్యవసాయ ఉత్పత్తిదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉత్పత్తి సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం డ్వాక్రా గ్రూపులకు మాదిరిగా సంఘం అభివృద్ధికి రివాల్వింగ్ ఫండ్ రూ. 15లక్షలు ఇస్తుందని, భవిష్యత్తులో ఉత్పత్తి సంఘాల ద్వారా రైతులుకు ఎరువులు, పురుగు మందులు సబ్సిడీపై పొందవచ్చునని తెలిపారు.

ఈ సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈతకోట లక్ష్మీసుజాత శేషగిరిరావు, నీటి సంఘం అధ్యక్షులు పి. నాగేశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

వృద్ధుల ఆశ్రమంలో దాతల వితరణ

పాలకొల్లు రూరల్: స్థానిక రాహుల్ వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం పలువురు దాతలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పెనుగొండకు చెందిన మానవత సేవా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వృద్ధులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే అల్లు వెంకట సత్యనారాయణ మనుమడి పుట్టిన రోజును పురస్కరించుకుని వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. పెదగర్వుకు చెందిన భూపతి బాబి పెళ్ళిరోజు సందర్భంగా వృద్ధులకు సాయంత్రం భోజనాలు ఏర్పాటు చేశారు. రాజమండ్రికి చెందిన జి సత్యనారాయణ కుమార్తె పుట్టిన రోజును పురస్కరించుకుని పండ్లు అందజేశారు. పట్టణానికి చెందిన యార్లగడ్డ రాజకుమార్ పెళ్లిరోజును పురస్కరించుకుని ఉదయం టిఫిన్లు అందచేశారు. మహవీర్ జయంతిని పురస్కరించుకుని అంబికా జ్యూయలరీ యజమాని జయరాజ్ వృద్ధులకు మిఠాయిలు, పండ్లు అందజేశారు.

చంద్రన్న రైతు క్షేత్రంను సద్వినియోగం చేసుకోవాలి

మొగల్తూరు : వ్యవసాయశాఖ ద్వారా ప్రభుత్వం రైతులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన 'చంద్రన్న రైతు క్షేత్రం'ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి మండల వ్యవసాయాధికారి రహీమ్ తెలిపారు. మంగళవారం నవుడూరు గరువు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సేంద్రియ ఎరువులు వాడకం ద్వారా మంచి దిగుబడులు సాదించవచ్చున్నారు. సార్వా సాగులో తీసుకోవాల్సిన మెలకువలను ఆయన వివరించారు. రైతుక్షేత్రం కార్యక్రమం ద్వారా గ్రామానికి 25 మంది రైతులను గుర్తించి వారికి జింక్, ఎరువులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కత్తుల వాసు, ఏఈవో జోషిలా, రైతులు చింతపల్లి నర్సింహరావు, గూడూరి మావుళ్ళు, బోసు, నర్సింహమూర్తి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిరు అభిమానుల సేవలు భేష్

యలమంచిలి: సినీ హీరో చిరంజీవి జన్మదిన వేడుకలు పురస్క రించుకుని ఆయన అభిమానులు విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని జడ్పీటీసీ బోణం నాని అన్నారు. మంగళవారం మండలంలోని పలు జడ్పీ పాఠశాలల్లో చదువుతున్న 300 మంది విద్యార్థులకు చిరు అభిమానులు సమకూర్చిన విద్యాసామగ్రిని జడ్పీటీసీ బోణం నాని అందజేశారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ టి రామలింగం, మండల చిరు, పవన్ యువత ప్రెసిడెంట్ పాలూరి వెంకటరత్నం, కాజా సర్పంచ్ సత్తినీడి రాజా, పీఏసీసీ అధ్యక్షుడు నారిన సత్తిబాబు, అడవిపాలెం వైస్ ప్రెసిడెంట్ కాపిశెట్టి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిట్టవరం (నరసాపురం అర్బన్) : మెగాస్టార్ చిరంజీవిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, తన స్వయం కృషితో సినీ పరిశ్రమలో నిలదొక్కుకుని ఉన్నతస్థానాలు అధిరోహించారని కళాశాల స్నేహితుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కలవకొలను నాగతులసీరావు అన్నారు. మంగళవారం చిట్టవరం హైస్కూలులో చిరంజీవి అభిమాన సంఘం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఫ్యాన్స్ గ్రామ అధ్యక్షుడు పైడికొండల కృష్ణ తన తండ్రి సూర్యనారాయణ పేరు మీద రూ1.5 లక్షల వ్యయంతో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో చిరు ఫ్యాన్స్ నేతలు దివి సత్యన్, చెన్నంశెట్టి నాగు, పోలిశెట్టి సత్తిబాబు, గ్రంధి శ్రీను, కర్రా నరేష్, కర్రా శ్రీను, విద్యాకమిటీ సభ్యుడు నక్కా లక్ష్మణరావు, హెచ్‌ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న చిరంజీవి స్నేహితుడు నాగ తులసీరావు

మొగల్తూరు : మెగాస్టార్ చిరంజీవి అభిమానులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నల్గొండ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం చిరంజీవి 62వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని స్థానిక శ్రీదేవి జానకీ థియేటర్ వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను అయన కట్ చేసి మాట్లాడారు. అభిమానులు చిరంజీవిని ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, అభిమాన సంఘాల అధ్యక్షుడు కలవకొలను నాగతులసీరావు, థియేటర్ అధినేత కలిదిండి రాంబాబు, జిల్లా చిరు పవన్ అభిమానుల అధ్యక్షుడు పులపర్తి ప్రతాప్, మండల అధ్యక్షుడు దూసనపూడి కోటి, దివి సత్యన్, చెన్నా రమేష్, ప్రధాన కార్యదర్శి దాసరి శివ నాగరాజు, గన్నాబత్తుల కుమార్, తన్నిడి గిరి, కొత్తపల్లి నాగరాజు, బాబి, లక్కు బాబి, మైలాబత్తుల రాంబాబు, సాధనాల రాధాకృష్ణ, బుజ్జి, అడ్డాల రాజేష్, రాంబాబు, బోసు, ముక్కు పవన్, నాని తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సినీనటుడు చిరంజీవి జన్మదినోత్సవం

కొయ్యలగూడెం : సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను కొయ్యలగూడెంలో ఘనంగా నిర్వహించారు. గణపతి సెంటర్‌లో మంగళవారం ఉదయం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. చిరు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి చేపట్టిన పలు సేవా కార్యక్రమాలను అభిమానులు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిముక్కల మురళీకృష్ణ, సీహెచ్ సుబ్రహ్మణ్యం, ఏపూడి సతీష్, నక్కా బాబి, మేడిద కన్నయ్య, నాయుడు, ఆమోష్, చిరు అభిమానులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



జ్వరాలను అశ్రద్ధ చేయవద్దు

డాక్టర్ సుధ, క్లస్టర్ ఆసుపత్రి,బుట్టాయగూడెం

‘ జ్వరమే కదా అని వైద్యం చేయించుకోడానికి బద్ధకించవద్దు. చాలా మంది జ్వరాల పట్ల అంతగా స్పందించరు. వ్యాధి ముదిరితే తప్పా ఆసుపత్రికి రావ డం లేదు. మొదట్లోనే స్పందించి వైద్యం చేయించుకుంటే వెంటనే తగ్గిపోతుంది. అలా చేయకపోవడం బాధితులు మరింతగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. వర్షాలు వలన అంటువ్యాధులు, సీజనల్ జ్వరాలు, మలేరియా ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు డాక్టర్లు సూచలను తప్పక పాటించాలి. ’

● జీలుగుమిల్లి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ఏలూరు ఎంపీ మాగంటి బాబు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ మాగంటి బాబు

టి.నర్సాపురం : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఏలూరు ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు(బాబు) అన్నారు. టి.నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఏ నిధులు రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు అదనపు తరగతి గదుల సముదాయాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, పోలవరం ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్‌లతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. రాజుపోతేపల్లి పంచాయతీలో ముళ్ళపూడి బాపిరాజుతో కలిసి రూ. 1.50 లక్షలు ఎంపీ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్, రూ.7.60 లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు గది, రూ.1.61 కోట్లతో నిర్మించిన 5.5 కిలోమీటర్ల సీసీ రోడ్లను, రూ.12లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలో ఉందని, బాలికల విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. టి.నర్సాపురం హైస్కూల్‌లో సైకిల్ స్టాండ్, కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూములు ఏర్పాటు చేస్తామని అన్నారు. విదేశాల్లో ఉన్నత చదువులకు ప్రభుత్వం అనేక ప్రోత్సహకాలు కల్పిస్తోందని, అర్హులైన వారు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నల్లూరి వెంకట చలపతిరావు, గంటా సుధీర్, వైస్ ఎంపీపీ అద్దంకి జగ్గారావు, సొసైటీ అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ, బొంతు సత్యనారాయణ, శ్రీనివాసరావు, సర్పంచ్ జోనుబోయిన సొంబాబు, ఉమ్మళ్ళ బాలరాజు, పార్ధసారధి, టీడీపీ మండల అధ్యక్షుడు పిన్నమనేని మధు, మండల తెలుగు రైతు అధ్యక్షుడు గంటా సతీష్, పెద్దిన సత్యనారాయణ, శ్రీను, నాళం కాశి, పీఎస్ పవన్ తదితరులు పాల్గొన్నారు.



హైస్కూల్‌లో మాట్లాడుతున్న ఏలూరు ఎంపీ మాగంటి బాబు

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

పోలవరం : ప్రాణాంతక వ్యాధులైన తట్టు, రూబెల్లా వ్యాదుల నుంచి ఎంఆర్ వ్యాక్సిన్‌తో పూర్తిగా రక్షణ పొందవచ్చని ఎల్ ఎండిపేట వైద్యాధికారి కెఎన్ఎస్.సుధాకర్ అన్నారు. మంగళవారం పోలవరం మండలం గూటాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాణాంతక వ్యాధుల నుంచి ప్రతీ ఒక్కరికి రక్షణ కల్పించే విధంగా ఈనెల 1 నుంచి 31 వ తేదీ వరకు టీకాలు వేస్తోందన్నారు. మండలంలోని పాఠశాలలు, గామాల్లో వైద్య సిబ్బంది టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి రవితేజ, ఆరోగ్య విస్తరణాధికారి సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

టి.నర్సాపురం : ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు ఎంపికైన శ్యామల పావనికి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని పోలవరం నియోజకవర్గ వైసీపీ నాయకుడు సామంతపూడి బాలసూర్యనారాయణరాజు(సూరిబాబు) బొర్రంపాలెంలో ఆయన నివాసం వద్ద మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరాయపాలెంకు చెందిన పావని, బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 9.7 గ్రేడ్ సాధించి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిందని, ఆరు సంవత్సరాల కోర్సులో భాగంగా ఆమెకు ప్రతీ సంవత్సరం రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సామంతపూడి వాసు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు మానవత సంస్థ సాయం

జీలుగుమిల్లి: మానవ సేవయే మాధవ సేవ అన్న రీతిలో మానవత సంస్థ ముందుకు వెళుతోందని ఎంపీడీవో వి.అన్నపాలిన అన్నారు. మానవత స్వచ్ఛందసంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జీలుగుమిల్లిలో దివ్యాంగుల భవిత కేంద్రం వద్ద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో వి.అన్నపాలిన, ఎస్సై పి.చెన్నారావు చేతుల మీదుగా 13 మంది దివ్యాంగులకు 26 మంది విద్యార్థులకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు, కంచాలు పంపిణీ చేశారు. ఎస్సై పి.చెన్నారావు మాట్లాడుతూ వికలాంగులకు సేవ చేయాలంటే ఓర్పు సహనం ఉండాలన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మానవత మండల చైర్మన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్‌రెడ్డి, మండల కార్యదర్శి ఉడా ప్రసాద్, ఎంఈవో కె.శ్రీనివాస్, ఐఈఆర్‌టీ వి.రామారావు, ప్రధానోపాధ్యాయురాలు ఎన్.చిట్టెమ్మ, సభ్యులు కంచర్ల పాండు, కొప్పుల అన్నవరం, అల్లం పండు, కక్కిరాల అప్పారావు పాల్గొన్నారు.



దివ్యాంగులకు కంచాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న మానవత సంస్థ సభ్యులు

పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

జీలుగుమిల్లి: కాయకల్ప పథకం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జంగారెడ్డిగూడెం డివిజన్ ఆస్పత్రుల క్వాలీటీ మేనేజర్ సి.హరిప్రసాద్ పేర్కొన్నారు. జీలుగుమిల్లి పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఆర్‌హెచ్‌ఎం (నేషనల్ రూరల్ హెల్త్ మిషన్) ద్వారా ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా కాయకల్ప పథకాన్ని ప్రవేశపెట్టిందని, తద్వారా ఆస్పత్రుల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలో 18 పీహెచ్‌సీల్లో ముందుగా పారిశుధ్యం పరిస్థితిపై పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీల్లో పారిశుధ్యం నిర్వహణ, రోగులతో సఖ్యత, ఆస్పత్రిలో రోగుల వివరాలు తెలిపే దస్త్రాలు సక్రమంగా ఉంచటం, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించటం, ఆస్పత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచటం, రోగులకు మినరల్ వాటర్ అందుబాటులో ఉంచటం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. పరిశుభ్రంగా ఉన్న ఆస్పత్రులకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ అవార్డులకు ఎంపిక చేస్తామన్నారు. తద్వారా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తారని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి కె.ప్రియదర్శిని, సీహెచ్‌వో ఎం.సత్యంనాయుడు, పీహెచ్‌ఎన్ సంజీవ, సూపర్‌వైజర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి హరిప్రసాద్

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు

టి.నర్సాపురం : తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడి సాధించడమే చంద్రన్న రైతు క్షేత్రం ఉద్దేశమని మండల వ్యవసాయశాఖాధికారి డి.ముత్యాలరావు తెలిపారు. గుర్వాయిగూడెంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చంద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకంలో భాగంగా ఎంపిక చేసిన 25 ఎకరాలలో సాగు చేసే రైతులకు సలహాలు, సూచనలు ఇస్తామన్నారు. రైతులకు ముడి జింక్, సుడోమార్క్, కాస్కో బ్యాక్టీరియా, వంటి జీవన ఎరువులను అందిస్తామన్నారు. వ్యవసాయ సాగులో జీవన ఎరువులు వినియోగించడం వలన తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించవచ్చన్నారు. పంట కాలంలో ఎంపిక చేసిన రైతులకు నాలుగు ధఫాలుగా శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈవో వెంకటేశ్వరరావు, ఎంపీఈవోలు శ్రీను, సూర్యప్రకాష్, రైతులు సాంబశివరావు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏవో ముత్యాలరావు

నష్టపరిహారం అందజేత

బుట్టాయగూడెం : విద్యుత్ ప్రమాదంలో మరణించిన ప్రిన్సిపాల్‌తో పాటు ఇద్దరు విద్యార్థులకు, గాయపడిన విద్యార్థికి కలిపి మొత్తం 17 లక్షల రూపాయలను నష్టపరిహారం కింద అందజేసినట్లు ఐటీడీఏ ఏపీవో సీహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. కేఆర్‌పురం ఐటీడీఏ ఎదురుగా ఉన్న ఏపీ గిరిజన గురుకుల ఆశ్రమ బాలుర కళాశాల వద్ద బోర్డును ఏర్పాటు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై ప్రిన్సిపాల్ మారుమూడి రవికిరణ్, విద్యార్థులు బక్కా సందీప్, సోయం రామ్మూర్తిలు మరణించగా తామా వీర్రాజు అనే విద్యార్థి తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. చనిపోయిన ముగ్గురికి ఒక్కొక్కరికీ ఐదు లక్షలు, గాయ పడిన వీర్రాజుకు రెండు లక్షల రూపాయలను ప్రభుత్వం గిరిజన సంక్షేమశాఖ ద్వారా నష్టపరిహారాన్ని మంజూరు చేసింది. నష్టపరిహారం మంజూరైనా బాధిత కుటుంబాలకు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యాన్ని ఆంధ్రజ్యోతి మంత్రిగారికి ఖాళీ లేదంటా..? అనే శీర్షికన కథనాన్ని ప్రచురించడం తెలిసిందే. దీంతో అధికారులు విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చి బాధిత కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెక్కులను అందజేశారు.

దోమల నివారణకు మలాథియన్ స్ప్రేయింగ్

బుట్టాయగూడెం : ఏజెన్సీలోని గిరిజన, గిరిజనేతర గ్రామాల్లో దోమలను నివారించేందుకు మలాథియాన్ స్ప్రేయింగ్ చేయిస్తున్నామని ఇన్‌చార్జి డీఎంవో డాక్టరు వంశీలాల్‌రాథోడ్ తెలిపారు. సీజనల్ జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలను తీసుకుంటున్నామని అన్నారు. అంతర్వేదిగూడెం పీహెచ్‌సీ పరిధిలోని రెడ్డిగణపవరంలో నిర్వహిస్తున్న మాలాథి యాన్ స్ప్రేయింగ్ పనులను మంగళవారం స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున డ్రెయిన్ల పరిస్థితి కాస్తాంత ఫర్వాలేదన్నారు. దోమల లార్వాలు పెరగకుండా ఉండేందుకు ఎబెట్‌ను పిచికారీ చేయిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యాధిని మొదట్లోనే గుర్తించి మందులు వాడితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు.

అనర్హులను జాబితాలో చేర్చిన అధికారులు

పోలవరం : పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యే కొత్తూరు గ్రామంలో అర్హులను పక్కన పెట్టి అనర్హులను నిర్వాసితులుగా గుర్తిస్తున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల కాలంగా గ్రామంలో నివాసం ఉంటున్న వారి పేర్లు తప్పించి పొరుగు గ్రామాల్లో ఉంటున్న వారిని నిర్వాసితులుగా నమోదు చేస్తున్నారని అన్నారు. రెవెన్యూశాఖలోనే కొంత మంది సిబ్బంది రాజకీయ పలుకబడితో సుమారు 100 కుటుంబాలకు చెందిని స్థానికేతరులను నిర్వాసితులుగా నమోదు చేశారన్నారు. గతంలో నిర్వహించిన సర్వేను పక్కన పెట్టి రీ సర్వే చేసి వారికి కావల్సిన పేరు నమోదు చేయించుకున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రస్తుతం పబ్లికేషన్ చేసిన సర్వే లిస్టును గ్రామంలో ఉంచి పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి, ఎవరు స్థానికులో, ఎవరు స్థానికేతరులో గుర్తించి నష్టపరిహారం అందించాలని నిర్వాసితులు ధర్మరాజు, రాంబాబు, ప్రభురాజు తదితరులు కోరారు.

డాక్టర్ సలహా



కాచి చల్లార్చిన నీళ్లు తాగాలి

డాక్టర్ రాజ్యలక్ష్మి, ఫిడియాట్రిక్స్, తణుకు

ప్రస్తుత సీజన్‌లో చిన్న పిల్లలకు డయేరియా, వాంతులు, విరేచనాలు, జలుబు,దగ్గు వచ్చే అవకాశం ఉంది. చలి ఎక్కువగా ఉండడం వల్ల ఉబ్బసం ఉన్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనిని నివారించ డానికి కాచి చల్లార్చిన నీరు తాగించాలి. అదే విధంగా టైఫాయిడ్, మలేరియా, డెంగీ, వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. వాటి నివారణకు చుట్టుపక్కల డ్రెయినేజీలో నీరు నిల్వ ఉండకూడా చూడాలి. దోమల నివారణకు దోమ తెరలు వాడాలి. విరేచనాలు, వాంతులు ఎక్కువగా ఉంటే సంబంధిత డాక్టర్‌ను సంప్రదించాలి.

● **తణుకు**

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 15వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 23న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 17,18 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 23న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 17,18 తేదీల్లో గ్యాస్ నమోదు చేసు కున్న వారికి ఈ నెల 23న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776. **- తణుకు**

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	లై
మినీ లక్ష్మి	జయ జానకి నాయక
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	శమంతకమణి
శ్రీచిత్ర	అనబెల్
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	నక్షత్రం

అత్తిలి :

వెంకట్రామ	ఆనందో బ్రహ్మ
కనకదుర్గ	జయ జానకి నాయక

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె విజయవంతం

తణుకు: బ్యాంకుల ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని లోకల్ బ్యాంకు కో ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ జీఎల్ఎన్ మూర్తి అన్నారు.ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిరక్షణ, కార్పొరేట్ సంస్థలు ఎగవేసిన లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు వసూలు కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఇచ్చిన దేశ వ్యాప్త బ్యాంకుల సమ్మె తణుకులో మంగళవారం విజయవంతమైంది. దీంతో అన్ని ప్రభుత్వరంగ బ్యాంకులు మూతపడ్డాయి. ప్రైవేట్ బ్యాంకులను మూసి వేయించారు. దీనిలో భాగంగా బ్యాంక్ ఉద్యోగులు తణుకు పట్టణంలో ప్రదర్శన, నరేంద్ర సెంటర్‌లో మానవహారం నిర్వహించారు.అనంతరం మూర్తి మాట్లాడుతూ బ్యాంకుల నుంచి లక్షలాది కోట్లు రుణాలు పొంది ఎగవేస్తున్న కార్పొరేట్ సంస్థలపై కేసులు పెట్టి రికవరీ చేయాలన్నారు. బ్యాంకుల విలీనం విడనాడాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రదాన కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణ లక్ష్యాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరిస్తుందన్నారు.సమ్మెకు బ్యాంకు యూనియన్ నాయకులు జి.అనిల్ కుమార్, అంజనేయులు, రామశాస్త్రి, సుబ్రహ్మణ్యం,భాస్కర్, కృష్ణమోహన్, కె. రవికుమార్, సీహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న బ్యాంకు ఉద్యోగులు, నాయకులు



కేక్ కట్ చేస్తున్న మునిసిపల్ చైర్మన్ వెంకన్నబాబు



రక్తదానం చేస్తున్న మెగాస్టార్ అభిమానులు

చిరు అభిమానుల సేవలు అభినందనీయం

తణుకు : మెగాస్టార్ చిరంజీవి అభిమానులు సేవలు అభినందనీయమని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు.తణుకు టౌన్, తాలూకా చిరంజీవి ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మెగా స్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను మంగళవారం తణుకులో ఘనంగా నిర్వహించారు. సీతారామాంజనేయస్వామి కోవెలలో చిరంజీవి పేరిట ప్రత్యేక పూజలు చేశారు. పలు చోట్ల చిరు అభిమానులు రక్తదానం చేశారు.అనంతరం సంధ్యాజ్యోతి వృద్ద జనాశ్రమంలో మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బసవా రామకృష్ణ, టీడీపీ నాయకులు తాతపూడి మారుతీ రావు,ఫ్యాన్స్ నాయకులు కాకిలేటి మురళీకృష్ణ, కొమ్మిరెడ్డి శ్రీనివాస్, మురకొండ శ్రీను,మేకల సురేష్, వైవీవీ సత్యనారాయణ,ఆదిమూలం రాంబాబు, గంజి సతీష్, వన్నెం రెడ్డి నాని, బాగాల సూర్యనారాయణ,బొద్దాని బాలకృష్ణ, రెడ్డి భాను ప్రసాద్,శివ, ఆర్.గోపి, బుద్దాల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



చిన్నారికి ఎంఆర్ టీకా వేస్తున్న వైద్యుడు

ఎంఆర్ టీకా తప్పనిసరి

పీపీ యూనిట్ వైద్యాధికారి దుర్గా మహేశ్వరరావు

తణుకు : చిన్నారులకు నూరుశాతం వ్యాక్సిన్ వేయించాలన్నదే మా లక్ష్యమని పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ బి. దుర్గా మహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో మంగళవారం ఎంఆర్ టీకా వేశారు. శ్రీచైతన్య, చర్చి ఆఫ్ క్రైస్ట్, సాయి, వెంకటేశ్వర, ఎస్ఎఫ్ఎస్, విశ్వతేజ, విమల కాన్వెంట్, నెంబర్ 9,4 స్కూలు, కిండర్ కేర్ స్కూళ్లలో విద్యార్థులకు టీకాలు వేశారు.పట్టణంలో మొత్తం 5010 మంది విద్యార్థులకు టీకాలు వేశామన్నారు. పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ వి.వెంకటరాజు మాట్లాడుతూ 9 నుంచి 15 ఏళ్ల నిండిన పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ విధిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆర్గనైజర్ సీహెచ్ శ్రీనివాస్, ఆరోగ్యసిబ్బంది, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయం పెంచుకోండి

డ్వాక్రా మహిళలకు మెప్మా ఎండీ సూచన

తణుకు : స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించాలని మెప్మా ఎండీ చిన్న తాతయ్య అన్నారు. తణుకు మునిసిపాలిటీలో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సంఘాల సభ్యుల ఆదాయం పెంచాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రభుత్వం బ్యాంకులు ద్వారా రూ. 3 వేల కోట్లు రుణాలిచ్చి ఆదుకుంటుందన్నారు. ఆదాయ మార్గాలు పెంచుకోవడానికి అన్ని రకాల నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు,వైస్ చైర్మన్ వెంకటరత్నం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెప్మా ఎండీ చిన్న తాతయ్య

రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

తణుకు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్న బాబు అన్నారు. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఎస్సీ,ఎస్టీ,బీసీ,కాపు మైనార్టీ అభ్యర్థులకు తణుకు మునిసిపాలిటీలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. బుధవారం ఆంధ్రాబ్యాంక్, సజ్జాపురం శాఖ, అలహాబాద్ బ్యాంక్,కర్నాటక బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకట సుధాకర్,తోట సూర్యనారాయణ, కలగర వెంకట కృష్ణ, షాహిదాబేగం,చదలవాడ నాని, దేవరకొండ సూర్యనారాయణ,టి.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

27న వీఆర్‌వోల సంఘ ఎన్నిక

తణుకు అర్బన్: గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా ఎన్నికలు , సర్వ సభ్యసమావేశం ఈ నెల 27వ తేదీన ఏలూరు రెవిన్యూ భవన్‌లో నిర్వహించనున్నట్టు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుధాకర్ చౌదరి తెలిపారు. సమావేశానికి జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అశోక్ వర్మ, నరసింహరాజు విచ్చేస్తారన్నారు.రెవిన్యూ సహాయకులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు తగవు

తణుకు అర్బన్ : నంద్యాలలో భూమన కరుణాకరరెడ్డి కాంగ్రెస్ పార్టీపై చేసిన వ్యాఖ్యలను తణుకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్కా భాస్కరరావు,కడలి రామారావు, చేశెట్టి నాని, దిర్శిపో రామకృష్ణ, పంపన సుబ్బారావు,సవిరిగాని బోసు, కొరిపల్లి సత్యనారాయణ,కె.శివ,అడబాల శ్రీహరి,రుద్ర అన్నవరం పాల్గొన్నారు.



దివ్యాంగుడికి సైకిల్ అందజేస్తున్న మానవత సభ్యులు

ఇద్దరికి వీల్‌చైర్‌లు అందజేత

తణుకు: ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందుంటుందని మానవత శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు అన్నారు.మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళ వారం అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న తణుకు పట్టణానికి చెందిన గవర మోహనరావుకు మూడు చక్రాల సైకిల్ అందజేశారు.అదే విధంగా చింతలపూడి అన్న పూర్ణమ్మకు బోళ్ల బుల్లిరామయ్య మనవరాలు పెండ్యాల అనంతలక్ష్మి జ్ఞాపకార్థం వీల్ చైర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పరిమి వెంకన్నబాబు, వైస్ చైర్మన్ వెంకటరత్నం, ఎంఎస్ఆర్ మూర్తి, కె. మణి, వీవీ రామకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో చిరు హాసిని ప్రతిభ



చిరుహాసినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

తణుకు : రాజమండ్రిలో జరిగిన సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో నెల్లూరి రవీంద్ర భారతి స్కూలుకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎన్.చిరుహాసిని ప్రథమ బహుమతి సాధించిందని ప్రిన్సిపాల్ లక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అభినం దన సభలో ఆమె మాట్లాడారు.చిరుహాసిని జాతీయస్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించినట్టు తెలిపారు. విద్యార్థిని విద్యా సంస్థల డీన్ సౌజన్య,జెడ్ఐ శ్రీనివాస్ అభినందించారు.

సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

అత్తిలి : సామాజిక సేవా కార్యక్రమాలు బీసీ సంఘాలు చేపట్టడం అభినందనీయమని బీసీ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు అన్నారు. అత్తిలి కెనాల్ రోడ్డులో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం వద్ద పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు పి.సత్యనారాయణ, పట్నాల నాగరాజు, డి.సత్యనారాయణ, రామబ్రహ్మం, వెంకటేశ్వరరావు, మెంటారావు పాల్గొన్నారు.

మా భూములు మాకే ఇప్పించండి

- వక్ఫ్ భూముల వేలాన్ని అడ్డుకున్న రైతులు
- పోలీసులు రైతుల మధ్య వాగ్వివాదం
- ఆరుగురిపై కేసులు నమోదు

ఇరగవరం: ఇరగవరం మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఒక పక్క వక్ఫ్ బోర్డులకు సంబంధించి 33.67 ఎకరాల భూమిని వేలం వేస్తుండగా మరో పక్క గతంలో వాటిని కొనుగోలు చేసుకుని సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాలు ఆందోళనకు దిగాయి.ఈ నేపథ్యంలో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. వేలం నిర్వహిస్తున్నారని తెలియడంతో ఉదయమే తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న రైతులు ఆందోళన చేపట్టారు. దీంతో తహసీల్దార్ జి.మమ్మి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ గుబ్బల శ్రీనివాస్, పాలకోడేరు ఎస్.ఐ వెంక టేశ్వరరావు, పెనుమంట్ర ఎస్.ఐ, భీమవరం సీఐ సంఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు. బాధితులు మా భూములు మాకివ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో వారిని ఎక్కడికక్కడే వారించి వేలం పాట జరిగేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. అయితే వేలం పాట ఆపకుండా చేస్తున్నారని ఒకానొక దశలో అడ్డుగా పెట్టిన కర్రలు గెంటుకుని పోలీసులను దాటుకుని తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లడానికి రైతులు ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కొంత మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. బయట ఆందోళన జరుగుతుండగానే లోపల తహసీల్దార్, వక్ఫ్ బోర్డు సూపరింటెండెంట్ షేక్ నూర్‌సాహెబ్ ఆధ్వ ర్యంలో వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో 11 మంది పాల్గొనగా ఇరగవరానికి చెందిన వ్యక్తి ఎకరానికి 11 బస్తాలు చొప్పున పాట పాడుకున్నారు.

వక్ఫ్‌భూములు వేలం..ప్రశ్నలెన్నో..

వక్ఫ్ భూములు వేలం వేసుకోవడం ఆ బోర్డు యొక్క హక్కు. అలాగే జిల్లా అధికారులు కోర్టు ఆదేశాలను అనుసరించి వేలం వేయడం కూడా చట్టబద్ధమే. అయితే ఇక్కడే ఎన్నో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వక్ఫ్ భూములు వేలం నిర్వహిస్తుండగా గతంలో వాటిని కొను గోలు చేసిన బాధితులు, రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. సరిదే రామచంద్రరావు అనే వ్యక్తి మాట్లాడుతూ 'ఈ భూమిని మా తల్లిదండ్రులు కొనుగోలు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పండిస్తున్నాం. మాకు రెండు ఎకరాలు భూమి ఉంది. ఆ రెండు ఎకరాలు ప్రభుత్వం వేలం వేసింది. మా భూములు మాకిప్పించాలి' అని కన్నీటి పర్యంతమయ్యాడు. రెల్లి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ 'నాకు అరెకరం భూమి ఉంది. ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ భూమే మాకు ఆధారం. మా పరిస్థితి ఏమిటని బోరున విలపించింది' ఇలా ఎవరిని కదిల్చినా ఒక్కొక్కరు ఒక్కొక్క వేదనను వివరిస్తున్నారు. అసలు వక్ఫ్ భూములు అమ్ముకునే అధికారం ఎవరిచ్చారు. ఎవరు ఇవ్వకుండానే 1957లో ఆ భూములను మత వల్లీలు అమ్మేశారు. అమ్మేసిన తరువాత వక్ఫ్ భూమి ఎలా రిజిస్ట్రేషన్ అయ్యింది. రిజిస్ట్రేషన్ అయిన భూమికి పట్టాదారు పాస్‌పుస్తకాలు రెవెన్యూ అధికారులు ఎలా ఇచ్చారు. ప్రతీ సంవత్సరం పన్ను ఏ విధంగా కట్టించుకున్నారు అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వక్ఫ్‌బోర్డుకు చెందిన భూమిని సబ్ రిజిస్ట్రార్, రెవెన్యూ అధికారులు ఏ విధంగా రైతుల పేరు మీద యూనిక్ నెంబర్‌లు ఇచ్చారు. వీటితో ఎస్‌బీఐ వంటి ప్రభుత్వ బ్యాంకులతోపాటు సొసైటీల్లో కూడా వీరంతా రుణాలు తీసుకున్నారు. అసలు వీరికి రుణాలు ఎలా మంజూరు చేశారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వీటన్నింటికి కూడా రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలి. అప్పట్లో లక్షలు పోసి భూములను కొనుగోలు చేసుకున్న 33 మంది రైతులు ఈ రోజు రోడ్డున పడ్డారు. ఇందులో కొంత మంది వారికున్న పొలాలను వారి కుమార్తెలకు కట్నాలు ఇచ్చారు. ఇపుడు వారి కాపురాలు వదిలి వేస్తే ఎవరు బాధ్యత తీసుకుంటారు. భూమి ఉంటే చాలనుకుని భూమినే నమ్ముకుని ఉన్న రైతులను ఎవరు ఆదుకుంటారు. వీటన్నింటికి ఎవరు సమాదానం చెబుతారు. సంఘటనా స్థలానికి వచ్చిన ఆర్‌డీవో శ్రీని వాసరావును వివరణ కోరితే ఎంక్వైరీ వేసి చర్యలు తీసుకుంటామని ఒక మాట చెప్పి చేతులుదులుపుకున్నారు. అసలు వక్ఫ్‌బోర్డు భూములు అమ్మినవారెవరు..? రిజిస్ట్రేషన్ చేసి పాస్ పుస్తకాలు ఇచ్చింది ఎవరు..? అనే ప్రశ్నలకు సమాధానాన్ని జిల్లా అధికార యంత్రంగం చెప్పాలి. దీనిపై ఎటువంటి ఉద్యమానికైనా సిద్ధమవుతామని రైతులుఅంటున్నారు.


వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

ఆరుగురుపై కేసు నమోదు.....

లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగించినందుకు ఇరగవరంలోని ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గుబ్బల శ్రీనివాస్ తెలిపారు. వక్ఫ్ బోర్డుల వేలం నిర్వహిస్తుండగా పోలీసులను తోసివేసి తీవ్రమైన పదజాలంతో ముందుకు దూసుకువస్తున్న వారిపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు


వాటర్‌మోటార్‌ను అందజేస్తున్న దృశ్యం

వాటర్ మోటార్ అందజేత

తణుకు: తణుకు మండలం కోనాల గ్రామంలో ఎంపీయుపీ పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి రాచర్ల సూర్యారావు, ఎస్‌ఎంసీ సభ్యురాలు రాచర్ల మహాలక్ష్మి దంపతులు రూ. 10 వేలు విలువ గల కొత్త వాటర్ మోటార్ ఇచ్చి నూతనంగా నిర్మించిన రెండు తరగతి గదులకు వైరింగ్ చేయించారని హెచ్‌ఎం ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యారావు దంపతులను ఎంఈవో సత్యజ్యోతి అభి నందించారు. సీఆర్‌పీ రాచర్ల అబ్బులు, హెచ్‌ఎం ఎ.వెంకటేశ్వర్లు, కొడమంచిలి కిరన్‌కుమార్ తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

మట్టి విగ్రహాలతో విద్యార్థుల ర్యాలీ

తణుకు: స్థానిక రూట్స్ స్కూల్ ఆఫ్ ఎసెన్షియల్ ఫ్యాకల్టీస్ విద్యార్థులు మంగళవారం వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి విగ్రహాలతో ర్యాలీ నిర్వహించారని సంస్థ ప్రిన్సిపాల్ ఎల్‌కె త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఎల్ కె. త్రిపాఠి, బి. విద్యాకాంత్, ఎన్. సుధాకర్‌వర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమాచారం

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్	102
మొబైల్ వైద్య సేవ	104
అంబులెన్స్	108
పోలీస్ స్టేషన్	100
ఫైర్ స్టేషన్	101
చైల్డ్ లైన్	1098
హైవే అంబులెన్స్	------

మొక్కలు పెంచడం ప్రతీ ఒక్కరి బాధ్యత

ఇరగవరం : మొక్కలు పెంచడం ప్రతీ ఒక్కరి బాధ్యతని కంతేరు సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి అన్నారు. ఇరగవరం మండలం కంతేరు గ్రామంలో మంగళవారం ఎవెన్యూ ప్లానిటేషన్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా ఐకేపీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్, పంచాయతీల ఆధ్వర్యంలో మొక్క లను వేసి వాటిలో ఫలసాయం ఉండే మొక్కలను ఎక్కువ శాతం పెంచి వాటి ద్వారా ఆదాయం సమకూర్చడమనేది సుభసూచకమన్నారు. మొక్కలను వేసిన తరువాత వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత పంచాయతీలతోపాటు ప్రతీ ఒక్కరి మీద ఉందని అన్నారు. కార్యక్రమంలో గుడిమెట్ల సత్యనా రాయణ రెడ్డి, జి. వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కుమార్ రాజా, ఐకేపీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న సర్పంచ్ ఆదిలక్ష్మి

స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

అత్తిలి :స్వయం ఉపాధి సోపాన రుణాలను యువత ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. మంగళం అత్తిలి ఎంపీడీవో కార్యాలయంలో అభ్యర్థులకు ఇంట ర్వ్యూలు నిర్వహించారు. 233 మందికి 203 మంది హాజరు కాగా 55 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ, జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి, చిట్టాల పార్వతి, పాల్గొన్నారు. స్వయం ఉపాధి సోపానం పథకానికి లబ్ధిదారులు ఎంపిక అధికారులకు దరఖాస్తులు దారులకు తలనొప్పి తెచ్చి పెడుతోంది. దరఖాస్తుదారుల నుంచి బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని నిబంధనలు ప్రభుత్వం తప్పనిసరి చే సింది. అయితే యంత్రం పని చేయకపోవడంతో ఆన్‌లైన్‌లో హాజరు నమోదులో లోపం వలన మంగళవారం ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు సాయంత్రం ఎనిమిది గంటల వరకు వేచి చూడాల్సి వచ్చింది.


ఇంటర్వ్యూలు హాజరైన లబ్ధిదారులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యనారాయణ

పురుగు మందుల వాడకం తగ్గించాలి

అత్తిలి : వరిసాగులో పురుగుమందుల వాడకం తగ్గించి నాణ్యమైన దిగుబడలు సాధించాలని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. అత్తిలి శివారు బొంతువారిపాలెంలో చంద్రన్న రైతు క్షేత్రంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతులకు అవసరమైన టార్ఫిన్‌లు, ట్రాక్టర్లను సబ్సిడీపై ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందిస్తోందన్నారు. మండల వ్యవసాయాధికారి గంగాధర్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడాలని, మూడవ పంట సాగు చేయడానికి రైతులు సన్నద్ధంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో మల్లుల సత్యవతి, ఏవో ప్రియదర్శిని, ఎంపీఈవో, రైతులు పాల్గొన్నారు

పేకాట స్థావరంపై దాడి - ఏడుగురి అరెస్టు

ఇరగవరం: పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి నట్లు ఎస్ఐ జి.శ్రీనివాస్ తెలిపారు. రేలంగి గ్రామంలో పేకా టుడుతున్నారని సమాచారం రావడంతో సాయంత్రం సమయంలో పేకాట స్థావరంపై దాడి చేసి వారి వద్ద నుంచి 8270 నగదు, ఏడు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు తెలిపారు.



డాక్టర్ సలహా



మధుమేహం పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ నార్ని బావాజీ, తాడేపల్లిగూడెం

జీవన ప్రక్రియ మారడంతో మధుమేహం పెరిగింది. మన పూర్వీకులు తమ దైనందిన కార్యక్రమాలను శ్రమ రూపంలో నిర్వహించడం వల్ల అప్పట్లో వ్యాధిగ్రస్తులు ఉండేవారు కారు. వారు పట్టుతక్కువ బియ్యం, రాగులు, సజ్జలు తదితరాలను తీసుకునేవారు. పట్టు తక్కువ బియ్యంలో 35 రకాల సుగుణాలు ఉన్నాయని వైద్యశాస్త్రం గుర్తించింది. కాని మనం తింటున్న సన్నబియ్యంలో కేవలం పిండి పదార్థం మినహా ఇతర సుగుణాలు లేవు. టైప్-2 మధుమేహం వల్ల ప్రధానంగా డయాబెటిక్ రెటీనోపతి, నెఫ్రోపతి, గుండె సమస్యలు, నరాల బలహీనత, శృంగార సమస్యలు వస్తాయి. ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ క్రమపద్ధతిలో మందులు వాడాలి.

● తాడేపల్లిగూడెం టౌన్

కాపులకు.. చిరంజీవి కృషి మరువలేనిది

మంత్రి మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం టౌన్ : రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి వ్యక్తిగతంగా కొంతమేర నష్టపోయిన మెగాస్టార్ చిరంజీవి కాపు కులాన్ని ముందు వరుసలో నిలిపేందుకు చేసిన కృషి మరువలేనిదని మంత్రి మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం స్థానిక భీమవరం బైపాస్ రోడ్డులోని కృష్ణదేవరాయ కాపు కల్యాణ మండపంలో చిరంజీవి 62వ జన్మదిన వేడుకలతో పాటు ఆయన సినీ రంగంలో నాలుగు దశాబ్దాలపాటు కథానాయకుడిగా రాణించడంపై వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవాధ్యక్షుడు నంద్యాల కృష్ణమూర్తి అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే యాలి నాని, విశిష్ట అతిథిగా మంత్రి మాణిక్యాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజకీయ రంగంలో కాపులను అగ్రశ్రేణిలో నిలిపిన చిరంజీవికి కాపు సామాజికవర్గమంతా రుణపడి ఉందన్నారు. చిరంజీవి కంటే ముందుగా కాపు సామాజిక వర్గం నుంచి సినీ రంగంలోకి అడుగుపెట్టిన దివంగత ఎస్వీ రంగారావు, దాసరి నారాయణరావుల కాంస్య విగ్రహాలను పట్టణంలో మరో ఏడాదిలోపు ఏర్పాటు చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే యాలి నాని మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి తనకు దైవంతో సమానమన్నారు. ఎమ్మెల్యేగా ఉండగా పట్టణంలోని 33వ వార్డులో పార్క్ నిర్మాణానికి అడిగినదే తడవుగా ఎంపీ నిధుల నుంచి రూ. 25 లక్షలు అందజేశారన్నారు. గూడెం పట్టణంలో కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్న కారణంగా కృష్ణదేవరాయ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు నంద్యాల రామారావు సారథ్యంలో కాపు కల్యాణ మండపాన్ని గతంలో నిర్మించారన్నారు. ప్రస్తుతం కల్యాణ మండపం మరింత అభివృద్ధిపరిచేందుకు చిరంజీవి తన ఎంపీ నిధుల నుంచి రూ. 25 లక్షలు అందజేస్తున్నారన్నారు. అనంతరం చిరంజీవి అందజేసిన రూ. 25 లక్షల చెక్కు తదితర కాగితాలను మంత్రి మాణిక్యాలరావు చేతుల మీదుగా నంద్యాల కృష్ణమూర్తికి అందజేశారు. మునిసిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ, పట్టణ కాపునాడు అధ్యక్షుడు మాకా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దుర్గా రామచంద్రరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు, పసల అచ్యుతం, కాపునాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు కొత్తపల్లి సుబ్బలక్ష్మి, పాలూరి వెంకటేశ్వరరావు, రాజశేఖర్, మారిశెట్టి సుబ్బారావు,



చిరంజీవి జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

నూకల బుల్లియ్య మునగాల బాబ్జి, నరిసే సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాపు యువత ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంపు :

తాడేపల్లిగూడెం కాపు యువత అధ్యక్షుడు మారిశెట్టి అజయ్‌బాబు ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ దేవరాయ కల్యాణ మండపంలో నిర్వహించిన చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా మెగా బ్లడ్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాపు యువత చేస్తున్న బ్లడ్ బ్యాంకు కార్యక్రమం అభినందనీయమన్నారు. అనంతరం అజయ్‌బాబు మాట్లాడారు గట్టు గోపిచంద్, గురుజు గని, నీరుకొండ పండు, శ్రీను, కట్టే రాంబాబు, నిమ్మకాయల సత్యనారాయణ, పుల్లా బాబి, మట్టా రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.



చిరంజీవి పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా రక్తదానం చేసిన యువకుడికి జ్యూస్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే యాలి నాని

సమ్మె సక్సెస్

ప్రజా వ్యతిరేక బ్యాంకు సంస్కరణలు ఉపసంహరించుకోవాలి : బ్యాంకు యూనియన్‌ల ఐక్య వేదిక తాడేపల్లిగూడెం శాఖ డిమాండ్



సెంట్రల్ బ్యాంకు వద్ద సమ్మె నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) : ప్రజా వ్యతిరేక బ్యాంకు సంస్కరణలను ఉపసంహరించుకోవాలని బ్యాంకు యూనియన్‌ల ఐక్య వేదిక తాడేపల్లిగూడెం శాఖ డిమాండ్ చేసింది. దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా మంగళవారం తాడేపల్లిగూడెంలో నిర్వహించారు. తాలూకా ఆఫీసు సమీపంలో సెంట్రల్ బ్యాంకు ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక కన్వీనర్ ఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు రుణాలు రద్దు చేసే విధానాలను విరమించుకోవాలన్నారు. ఎఫ్ఆర్‌డీఏ చట్టం తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తోట సూర్యనారాయణ మాట్లాడారు. సమ్మెకు సీపీఎం నాయకుడు కర్రి నాగేశ్వరరావు, ఇఫ్టూ నాయకులు మామిడి దానవరప్రసాద్ తదితరులు మద్దతు ప్రకటించారు. నిరసనలో సెంట్రల్ బ్యాంక్‌కు చెందిన ప్రతినిధులు వీఎల్ఎన్ శాస్త్రి, భూలక్ష్మి, వందన, ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ కార్యదర్శి ఎన్‌సీజీఎస్ డేవిడ్, పలు బ్యాంకుల ప్రతినిధులు వి. త్రిమూర్తులు, జీఎం సత్యనారాయణ, ఎంవీ రాజు, జె.సౌజన్య, వి.సురేష్‌బాబు, ధనుంజయ, ఏడుకొండలు, పాలూరి సత్యనారాయణ, బాలాజీ, సీనియర్ మేనేజర్లు ప్రసాద్, పవన్‌కుమార్, మార్కండేయులు పాల్గొన్నారు.



మంత్రికి ఒప్పంద పత్రం అందజేస్తున్న కాళ్ళ నారాయణ

కళాకారుడు నారాయణ ఔదార్యం

మరణానంతరం భౌతికకాయాన్ని పరిశోధనలకే వాడాలని ఒప్పంద పత్రం అందజేత

తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి : కళాకారుడు కాళ్ళ నారాయణస్వామి తన ఔదార్యాన్ని ప్రకటించారు. సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. తన మరణాంతరం భౌతికకాయాన్ని ప్రయోగాలకు అప్పగించేలా అంగీకరించి ఒప్పంద పత్రాన్ని మంగళవారం మంత్రికి అందజేశారు. నారాయణ కళాకారుడిగా మంచి గుర్తింపు పొందారు. ఆయన నటించిన అమరజీవి నాటకానికి బంగారు నంది అవార్డు కూడా లభించింది. తాడేపల్లిగూడెంలో చిల్డ్రన్స్ థియేటర్‌ను నెలకొల్పారు. పిల్లలకు నాటక రంగంలో శిక్షణ ఇచ్చారు. పిల్లలతో నటించిన 'అమ్మపుట్టిన ఊరు' నాటకానికి నాలుగు నంది అవార్డులు లభించాయి. ఆయన నట జీవితంలో 8 నంది అవార్డులను సాధించారు. ఆయన కళను గుర్తించి 1972లో ఆర్టీసీ సెక్యూరిటీ విభాగంలో ఉద్యోగం కల్పించింది. 38 ఏళ్ల పాటు ఆయన ఆర్టీసీలో సేవలు అందించారు. తన గురువైన ధవళ సత్యం పేరుతో 'ధవళసత్యం కళామిత్రమండలి'ని ఏర్పాటు చేసి 35 ఏళ్లుగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.

కళాకారులకు ఆశాజ్యోతి 'బుద్దాల'

తాడేపల్లిగూడెం టౌన్ : కళాబంధు బుద్దాల వెంకటరామారావు ఎందరో కళాకారులకు ఆశాజ్యోతిగా మారారని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు అన్నారు. మంగళవారం బీవీఆర్ కళాకేంద్రంలో వెంకటరామారావు 59వ జన్మదిన వేడుకలు అభిమానులు, కళాకారులు, ముఖ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కళాసేవలో బుద్ధాల జీవితం ధన్యమైందన్నారు. కొడవటిగంటి వెంకటనరసింహాచార్యులు మాట్లాడుతూ బీవీఆర్ కళాకేంద్రం ఆధ్వర్యంలో వందలాది కార్యక్రమాలను బుద్దాల నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాభినయాలు, గీతాలాపనలు అలరించాయి. కార్యక్రమంలో నాయకులు నరిశే సోమేశ్వరరావు, కోట రాంబాబు, కళాకారులు టీవీఎం కృష్ణారావు, అడ్డగర్ల వెంకటేశ్వరరావు, కె.శారద, సరస్వతుల హనుమంతరావు, పీటీ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణి, రాంబాబు, వాడపల్లి చిన్న తదితరులకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యంను కళాకేంద్రం తరపున అందజేశారు.



బుద్దాలను సన్మానిస్తున్న కళాకారులు

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

తాడేపల్లిగడెంం రూరల్ : వాసవీ క్లబ్ సేవలు అభినందనీయమని పలువురు వ్యక్తలు సూచించారు. స్థానిక 31వ వార్డులోని మునిసిపల్ ప్రైమరీ స్కూల్లో 'వాసవీ సరస్వతి పథకం'లో భాగంగా మంగళవారం వార్డు కౌన్సిలర్ మారం వెంకటేశ్వరరావు పుస్తకాలను పంపిణీ చేశారు. పెదతాడేపల్లి హైస్కూల్లో 400 మంది విద్యార్థులకు, నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెం జడ్పీ హైస్కూల్లోని 400 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినట్టు క్లబ్ సభ్యులు తెలిపారు. ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు వబిలిశెట్టి నటరాజ్, వాసవీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి విశ్వనాథం, సభ్యులు పాబోలు వెంకటేశ్వరరావు, డైరెక్టర్ కేవీఎస్ సీతారామకుమార్, వాసవీ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ గ్రంధి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో మంత్రి ఆకస్మిక తనిఖీ

108 సిబ్బందికి సన్మానం

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) : స్థానిక ఏరియా ఆసుపత్రిలో మంగళవారం మంత్రి మాణిక్యాలరావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వైద్యసేవలను పరిశీలించారు. ఇటీవల గర్భిణి ఏలూరు ఆసుపత్రికి సిఫార్సు చేయడంతో 108 వాహనంలోనే ప్రసవించడంపై మంత్రి స్పందించారు. 108 సిబ్బందిని ఈ సందర్భంగా సన్మానించారు. రూ.4 వేల పారితోషికాన్ని అందించారు. చికిత్స కోసం విచ్చేసిన రోగులను, సంబంధిత కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు ప్రేమతో మాట్లాడాలని సూచించారు. పలు వైద్యులు పరుషంగా మాట్లాడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇకపై అటువంటి విధానాలకు వైద్యులు స్వస్తి పలకాలన్నారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆయన విడుదల చేశారు.



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

రేడియో పాఠాలు దోహదం : ఎంఈవో

పెంటపాడు : రేడియో పాఠాల మెళకువలు ఉపాధ్యాయుల బోధనా సామర్ధ్యాన్ని పెంచేందుకు దోహదపడతాయని ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెంటపాడు స్థానిక కూనాకారపేట 6వ వార్డు ప్రాథమిక పాఠశాలలో రేడియో పాఠశాలను ఎంఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విందాం నేర్చుకుందాం విధానం ద్వారా విద్యార్థులు ఎన్నో విలువైన అంశాలను నేర్చుకునేందుకు వీలుంటుందన్నారు. రేడియో పాఠశాలను విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం క్రమం తప్పకుండా వినిపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శిరుమామిళ్ళ పెద్దిరాజు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీవీఆర్‌కే ప్రసాద్ సేవలు అజరామరం

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

(తాడేపల్లిగూడెం- ఆంధ్రజ్యోతి)

రాష్ట్రాభివృద్ధికి ఆధ్యాత్మిక, ధార్మిక రంగాల్లో అభ్యున్నతిలో విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కే ప్రసాద్ సేవలు అజరామరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆయన చేపట్టిన సంస్కరణలనే ఇప్పటికీ మార్గదర్శకంగా తీసుకుంటున్నారని అన్నారు. తిరుమలలో భక్తుల సౌకర్యం కోసం పరిశుభ్రత పాటించనున్నామని, అధ్యాత్మిక సేవలను అభివృద్ధి చేయడంలోను పీవీఆర్‌కే ప్రసాద్ అనిర్వచనీయమైన సేవలందించారన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కే ప్రసాద్ మృతి పట్ల నివాళులర్పించారు. రెండేళ్ల క్రితం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేశామని, దేశంలోని పండితులను ఒక చోట సమావేశపర్చి ఏకాభిప్రాయం సాధించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. దివ్యదర్శనం, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రాంతాల్లో దేవాలయాల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు ఆయనే పునాది వేశారన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

వినాయక ప్రతిమలను మట్టితో ఏర్పాటు చేయాలి..

మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని మంత్రి మాణిక్యాలరావు సూచించారు. వచ్చే ఏడాది నాటికి పూర్తిగా మట్టి ప్రతిమలు తయారు చేసే వినాయకుడికే అవకాశం ఇచ్చేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగేలా పార్కింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారని వీటిపై చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. కేటాయించిన పార్కింగ్ స్థలంలోనే లారీ యజమానులు వాహనాలు నిలుపుదల చేయాలని మంత్రి స్పష్టం చేశారు. లారీలను రోడ్డుపై నిలిపి బండరాళ్ళు పెడుతున్నారని అవి తొలగించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వినాయక నిమజ్జనాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు, అగ్నిమాపక సిబ్బంది, రెవిన్యూ యంత్రాగానికి సూచించారు.

మద్యం షాపుల వద్ద మందు తాగొద్దు..

షాపుల వద్దే మద్యం తాగడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రజల కోరిక మేరకు పర్మిట్ రూమ్‌లను కూడా తొలగించేలా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్టు వెల్లడించారు. మద్యంషాపుల బయట మద్యం తాగితే చర్యలు తప్పవన్నారు. షాపుల బయట ప్లాస్టిక్ గ్లాసులు విచ్చలవిడిగా వేస్తే సంబంధిత షాపులను సీజ్ చేయాలని ఎక్సైజ్ సీఐకు మంత్రి ఆదేశించారు. విలేకర్ల సమావేశంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, నాయకులు పోతుల అన్నవరం, కంచుమర్తి నాగేశ్వరరావు, కౌన్సిలర్ కోట రాంబాబు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



రావిపాడులో వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న ఎంపీపీ

ఘనంగా చిరంజీవి పుట్టిన రోజు వేడుక

పెంటపాడు : ప్రముఖ సినీనటుడు చిరంజీవి పుట్టిన రోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రావిపాడు సాయిబాబా ఆలయం వద్ద సొసైటీ అధ్యక్షుడు ములగాల రామసత్యనారాయణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది వృద్ధులకు దుప్పట్లు, కేకులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, సర్పంచ్ నల్లగంటి శివకృష్ణ, ములగాల సాయిసత్యనారాయణ, ఉప సర్పంచ్ బి.తాతారావు, ఒంగూరి శివ పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో : చిరంజీవి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. గట్టు గోపీకృష్ణ, శ్రీకృష్ణదేవరాయ యువజన సేవా సంఘం అధ్యక్షుడు చెరుకూరి జగత్ సోమశేఖర్ మాట్లాడుతూ చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌ను స్థాపించి పేదలకు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గట్టుగోపీకృష్ణ, చెరుకూరి జగత్‌సోమశేఖర్,పుల్లాబాబీ, సుబ్బు, వీర్రంగారావు, మట్టారాంబాబు, తూము శ్రీను, తోటస్వామి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి

ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు

పెంటపాడు : రైతుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎలుకల నివారణ మందును పంపిణీ చేశారు. రావిపాడులో నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ నల్లగంటి శివకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించి రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు.ఈ సందర్భంగా ఏవో మోహన్‌రావు మాట్లాడుతూ ఎలుకల మందును కలిపే సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పొలాల్లోని చుట్టి తెరచి ఉన్న ఎలుక కన్నాల వద్ద మందును ఉంచాలన్నారు. ఈ మేరకు రైతులకు నూనె, నూకలతో కలిపిన ఎలుకల మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ములగాల బాబ్జీ, రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి అధ్యక్షుడు నల్లమిల్లి వీరరాఘవరెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ ములగాల సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ బి.తాతారావు, కాపునాయకులు ఒంగూరి శివ, ఏఈవోలు గణేష్, సుబ్బారావు, ఎంపీఈవో పాల్గొన్నారు.



రైతులకు ఎలుకల నివారణ మందు అందజేస్తున్న దృశ్యం

28 మందికి హెల్త్ నర్సు ఉద్యోగాలు

తాడేపల్లిగూడెం రూరల్ : హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో వైద్య ఉద్యోగులుగా 28మందిని ఆ ఆస్పత్రి హెచ్ఆర్ స్టాఫ్ ఎంపిక చేశారు. మండల సమాఖ్య భవనంలో మంగళవారం నిర్వహించిన ఇంటర్వ్యూల్లో, బీఎస్సీ నర్సింగ్, ఏఎన్ఎం చదివిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. హైదరాబాద్ అపోలో హెచ్ఆర్ మేనేజర్ వంశీ, రవి డీఆర్‌డీపీ వాసు, ఏపీఎం శ్రీనివాస్‌బాబు ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 108 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా 28 మందిని ఎంపిక చేశారు. వారికి రూ.9 వేల నుంచి రూ.19 వేల వరకు జీతం ఉందని ఏపీఎం శ్రీనివాస్ బాబు తెలిపారు. వీరిలో జీఎన్ఎం 1, ఏఎన్ఎం 12, బీఎస్సీ నర్సింగ్ 15మందికి ఉద్యోగ నియామక పత్రాలందించినట్టు తెలిపారు.

'ప్రకృతి విపత్తుల సమయంలో యువత సహకరించాలి'

పెంటపాడు : ప్రకృతి విపత్తుల సమయంలో యువత కీలక పాత్ర పోషించాలని, విపత్తుల నుంచి ప్రజలను రక్షించాలని ప్రిన్సిపల్ ఎం.శ్యాంబాబు అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో యువజన సర్వీసుల శాఖ సెట్‌వెల్ సౌజన్యంతో మంగళవారం పెంటపాడు స్థానిక డీఆర్ గోయింకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ చికిత్స, విపత్తుల నిర్వహణపై విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్‌వెల్ మేనేజర్ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి డిగ్రీ కళాశాలలోను ఈ శిక్షణ ఏర్పాటు చేసి సుమారు 800 మంది వలంటీర్లకు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా ఫీల్డ్ అధికారి సి.హెచ్.నిర్మల, రెడ్‌క్రాస్ రిసోర్స్‌పర్సన్ కె.ధర్మారావు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి : ఎంపీపీ

తాడేపల్లిగూడెం రూరల్ : కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన వారు వ్యాపారాలు పెట్టుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అర్హీదారుల ఇంటర్వ్యూల్లో ఆయన పాల్గొన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా, డీసీసీబీ మెయిన్ బ్రాంచిలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని ఆరుళ్ల, మాదుగుంట గ్రామాలతో పాటు డీసీసీబీ మెయిన్ బ్రాంచ్ పరిధిలోని గ్రామాల అభ్యర్థులు హాజరయ్యారు.కార్యక్రమంలో ఎంపీడీవో వి.వి.రామాంజనేయశర్మ, వైస్ ఎంపీపీ కొండపల్లి రాయుడు పాల్గొన్నారు.

విద్యలో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు

తాడేపల్లిగూడెం రూరల్ : చదువులో వెనుకబడిన విద్యార్థులకు పాఠశాల సమయానికి ముందు, అయిన తరువాత ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని ఎంఈవో వి.హనుమ సూచించారు. తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లి, కొమ్ముగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల, పట్టణంలోని 22వార్డు ప్రాథమిక పాఠశాల, ఈవీఎం ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన పరిశీలించారు. జాతీయ స్థాయిలో సెప్టెంబర్ నెల చివరి వారంలో నేషనల్ అచీవ్‌మెంట్ టెస్ట్ నిర్వహిస్తారని దానికి అంతా సంసిద్ధం కావాలన్నారు. 3, 5, 8 తరగతుల విద్యార్థుల అభ్యాసన స్థాయిని పరిశీలిస్తారని విద్యార్థులందరినీ సన్నద్ధం చేయాలని సూచించారు. తాడేపల్లిగూడెం మండల పరిధిలో నిర్వహిస్తున్న టెలికాన్ఫరెన్స్ శిక్షణకు 106 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారని ఎంఈవో తెలిపారు.

'సామూహికంగా ఎలుకలు నివారించవచ్చు'

తాడేపల్లిగూడెం రూరల్ : ఎలుకల వల్ల వరికి 10 నుంచి 15శాతం నష్టపోవాల్సి ఉంటుందని, సామూహిక ఎలుకల నివారణ వల్ల పంట నష్టాన్ని తగ్గించవచ్చని ఏడీఏ మురళీకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని పడాల పంచాయతీ కార్యాలయం వద్ద ఎలుకల సామూహిక నివారణ కార్యక్రమాన్ని సర్పంచ్ పులి రత్నమాణిక్యం, ఎంపీటీసీ కామిశెట్టి జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుని రైతులు వృద్ధి సాధించాలన్నారు. ఏలూరు రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ మూడు పద్ధతుల ద్వారా ఎలుకల నివారణ చేపట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బి రాజారావు, ఉపసర్పంచ్ కామిశెట్టి ఉమాశంకర్, నాయకులు పుల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు మానవత శాంతి ర్యాలీ

పెంటపాడు : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం పెంటపాడు ఎస్‌టీవీఎస్ పాఠశాల నుంచి శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్టు మండల మానవత ఛైర్మన్ తాడేపల్లి మోహన్‌రావు తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో పాల్గొవాలని ఆయన కోరారు.

'వినాయక చవితి ఉత్సవాలను సంప్రదాయబద్ధం చేయండి'

తాడేపల్లిగూడెం రూరల్ : వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు లేకుండా సంప్రదాయ బద్ధంగా నిర్వహించాలని రూరల్ ఎస్ఐ బి.శ్రీనివాస్ పేర్కొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో మండలంలోని వినాయక చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో ఎవ్వరికీ ఇబ్బంది లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఊరేగింపుల్లో ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలంలోని ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	:99854 11547
,, అర్బన్	:9912838999
,, టౌన్	:9966977066
,, రూరల్	:7386843577
పెంటపాడు	:9989983579

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	నక్షత్రం



డాక్టర్ సలహా



పశువులకు దొమ్మవ్యాధి ప్రాణాంతకం

జి.మల్లేశ్వరరావు, పశువైద్యాధికారి, కాళ్ళ

"వర్షాకాలంలో పశువులకు వచ్చే దొమ్మ వ్యాధి ప్రాణాంతకమైనది. ఈ వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి. టీకాతోనే నివారణ. దొమ్మ వ్యాధిని గొంతువాపు వ్యాధి అని కూడా అంటారు. బాక్టీరియా వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. విపరీతమైన జ్వరం, మేత తినకపోవడం, గొంతు వాపు వల్ల పశువులు చనిపోతాయి. హెచ్‌ఎస్ వ్యాక్సిన్ వేయించుకుంటే ఈ వ్యాధిని నివారించవచ్చు."

● కాళ్ళ

నేడు ఉండిలో ఆహార సలహా సంఘ సమావేశం

ఉండి: ఉండిలో ఆహార సలహా సంఘ సమావేశం జరుగుతుందని తహసీల్దార్ దుర్గాకిశోర్, పౌర సరఫరాల డీటీ మోహన రావులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు. నియోకవర్గస్థాయిలో జరిగే సమావేశంనకు నరసాపురం సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ అధ్యక్షత వహిస్తారని తెలిపారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఆనందోబ్రహ్మ
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	మాయా మాల్

చేలు బాగున్నాయి.. సస్యరక్షణ చర్యలు వద్దు

రైతులకు ఏడీఏ జగ్గారావు సూచన



కలిసిపూడిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న జగ్గారావు

ఉండి: ప్రస్తుతం సార్వా చేలు బాగున్నాయని, ఎటువంటి సస్యరక్షణ చర్యలు చేపట్టవద్దుని ఆకివీడు ఏడీఏ జగ్గారావు రైతులకు సూచించారు. మంగళవారం ఉండి మండలం కలిసిపూడిలో సర్పంచ్ మంతెన రామసీత చంటిరాజు అధ్యక్షతన చంద్రన్న రైతు క్షేత్రం నిర్వహించారు. జగ్గారావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ అయ్యేవరకు ప్రతివారం రైతు క్షేత్రాలను సందర్శించి రైతులకు సూచనలు ఇవ్వాలన్నారు. ఉండి మండల వ్యవసాయాధికారి మీసాల విశ్వాసరావు మాట్లాడుతూ రైతులకు సబ్సిడిపై వేపనూనె, జింక్‌సల్ఫేట్ మొదలైనవి అందిస్తున్నట్లు తెలిపారు. ఆకివీడు వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ ఆకు కత్తిరింపు విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరక్టర్ కేశబోయిన సత్యనారాయణ, రైతులు కేశబోయిన వెంకన్నబాబు, అంగర రామారావు, ఏఈవో శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే వారం ఎలుకల నిర్మూలన

కాళ్ళ: సార్వాచేలో ఎటువంటి తెగుళ్ళు ఆశించలేదని వ్యవసాయాధికారి వైవిఎస్ ప్రసాద్ అన్నారు. కోమటిగుంట గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. రైతులకు వరిసాగులో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. వరినాట్లు పూర్తి అయిన 15 రోజుల వరకు ఎటువంటి ఎరువులు వేయరాదన్నారు. ఎలుకల నిర్మూలన కార్యక్రమం వచ్చే వారం మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తామని తెలిపారు.

చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



కాళ్ళలో బ్యాగ్‌లు పంపిణీ చేస్తున్న అంకెం సీతారామ్

కాళ్ళ: చిరంజీవి పుట్టినరోజున చిన్నారులకు బ్యాగ్‌లు పంపిణీ చేయడం అభినందనీయమని అంగన్‌వాడీ టీచర్ ఝాన్సీలక్ష్మి అన్నారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అంకెం సీతారామ్ ఆధ్వర్యంలో కాళ్ళ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బ్యాగ్‌లు పంపిణీ చేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో రక్తదానం...

ఆకివీడు: చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా స్థానిక శాంతి థియేటర్ కాంప్లెక్స్‌లో మంగళవారం కేక్ కట్‌చేసి అభిమానులు రక్తదానం చేశారు. చిరంజీవి యువత జిల్లా ఉపాధ్యక్షుడు, చిరంజీవి-పవన్‌కళ్యాణ్ సోషల్ వెల్ఫేర్ మండల అధ్యక్షుడు జీఎన్‌వీ సత్యనారాయణ మాట్లాడుతూ రక్తదానం-నేత్రదానంపై చిరంజీవి ప్రజల్లో చైతన్యం తీసువచ్చారన్నారు. కార్యక్రమంలో భీమవరం బ్లడ్ బ్యాంక్ ఎండీ ఏఎస్‌ఎన్ రాజు, గంధం ఉమా, కొట్టు ఆంజనేయులు, అభయ క్లబ్ అధ్యక్షుడు తోట భుజంగరావు, శింగలూరి చిట్టిబాబు, వైడీవీ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



గొరగనమూడిలో చంద్రన్న రైతుక్షేత్రాన్ని ప్రారంభిస్తున్న గొరగనమూడి సర్పంచ్ పాపారావు

జీవ ఎరువులతో లాభాల పంట

పాలకోడేరు: జీవన ఎరువులు వాడకం రైతులు పెంచాలని ప్రకృతి వ్యవసాయ డీపీడీ బొర్రా తాతారావు అన్నారు. చంద్రన్న రైతుక్షేత్రం కార్యక్రమంలో భాగంగా గొల్లలకోడేరులో జీవ ఎరువుల వాడకంపై అవగాహన నిర్వహించారు. చంద్రన్న రైతుక్షేత్రాన్ని గొల్లలకోడేరు, గొరగనమూడి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయాధికారులు ఏర్పాటు చేశారు. గొరగనమూడిలో సర్పంచ్ చెల్లబోయిన పాపారావు చంద్రన్న రైతుక్షేత్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సోడామోనాస్ మందు వాడకం వల్ల బూజు తెగులును అరికట్టగలమని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటే బూజు తెగుళ్ళు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అలాగే వేప పిండి, వేపనూనె, పిచికారి చేయడం వల్ల సార్వాచేలకు వచ్చే తెగుళ్ళను అరికట్టవచ్చునని సూచించారు. జీవన ఎరువులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, అందువలన తక్కువ ధరకే ఎరువులు అందుబాటులో ఉంటాయని అన్నారు. వాటిని ఉపయోగించడం వల్ల అధిక దిగుబడులు కూడా సాధించవచ్చునన్నారు. ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎరువులు తక్కువగా వాడితేనే తెగుళ్ళను అరికట్టవచ్చునన్నారు. జీవన ఎరువుల గురించి రైతులకు వివరించారు. అనంతరం గొల్లలకోడేరులోని సార్వాచేలను పరిశీలించి రైతులకు సూచనలు ఇచ్చారు. వ్యవసాయాధికారి జయవాసుకి, ఏఈవో, ఎంపీఈవోలు, అభ్యుదయ రైతు రత్నాజి, పలువురు రైతులు పాల్గొన్నారు.

దివ్య దర్శనానికి తరలిన భక్తులు

ఆకివీడు: రాష్ట్ర దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా మండలం నుంచి నాల్గు బస్సుల ద్వారా 180 మంది భక్తులు ఎనిమిది పుణ్యక్షేత్రాలు దర్శించుకొనేందుకు బయలుదేరారు. మంగళవారం స్థానిక వనువులమ్మ దేవస్థానం వద్ద సర్పంచ్ గొంట్లా గణపతి జెండా ఊపగా బస్సులు బయలుదేరి వెళ్ళాయి. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట్రావు, దేవస్థానాల చైర్మన్‌లు నరసింహారావు, వెంకన్నబాబు, పడాల శ్రీనివాసరెడ్డి, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

రోడ్డు కొలతలతో ఆందోళన

ఉండి: ఉండిలో మంగళవారంనాడు రహదారి కొలతలను చేపట్టారు. అగ్రహారం నుంచి జాతీయ రహదారి వెంబడి ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వరకు కొలతలు వేశారు. బైపాస్‌తో పాటు సాధారణ రహదారి కొలతలను కూడా చేపట్టారు. 80 అడుగులు నుంచి 150 వరకు తీసుకుంటున్నట్లు సమాచారం. దాంతో రహదారి పక్కన వున్న ఆయా కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తమపక్షం నిలబడి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళాలని వారు కోరుతున్నారు.

కాళ్లలో 'సోపానం' ఇంటర్వ్యూలు

కాళ్ళ: స్వయం ఉపాధి సోపానంలో దరఖాస్తు చేసుకున్న వారికి మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాళ్ళ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాళ్ళ ఎస్‌బీఐ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్వ్యూల్లో కాపు కార్పొరేషన్‌కు 12 మంది, 18 మంది బీసీ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్‌కు ఒకరిని ఎంపిక చేశామని ఎంపీడీవో ఎన్‌వి శివప్రసాద్ యాదవ్ తెలిపారు. కాళ్ళ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్, కాళ్ళ ఎస్‌బీఐ మేనేజర్ వీరభద్రరావు, మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, కట్రెడ్డి శ్రీనివాసరావు, జోగయ్య, కాలువ లక్ష్మి, కోమటిగుంట గ్రామసర్పంచ్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ దగ్గర ధర్నా చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

బ్యాంకు ఉద్యోగుల ధర్నా

ఆకివీడు: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బ్యాంకింగ్ సంస్కరణలకు నిరసనగా మంగళవారం స్థానిక ఎస్‌బీఐ కార్యాలయం ప్రాంగణంలో బ్యాంకు ఉద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులపై సర్వీసింగ్ ఛార్జీలు తగ్గించి న్యాయం చేయాలన్నారు. మొండిబకాయిదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లోని పోస్టులు భర్తీ చేయాలన్నారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సీఐటీయూ తరపున పెంకి అప్పారావు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పలు బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు ప్రైవేటు పాఠశాలల బంద్

పాఠశాలల రక్షణకు చట్టం చేయాలని డిమాండ్

ఆకివీడు: ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నాయని ప్రైవేటు పాఠశాలల భీమవరం జోన్ జనరల్ సెక్రటరీ, ఆకివీడు మండల కన్వీనర్ కట్రెడ్డి ఏడుకొండలు అన్నారు. మంగళవారం ధరణి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రాంగణంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల రక్షణకు ప్రత్యేక చట్టం కోరుతూ గురువారం ప్రైవేటు పాఠశాల రాష్ట్ర బంద్ చేపట్టి ఏలూరు బస్టాండ్ నుంచి జిల్లా విద్యాశాఖాధికారి కార్యలయం, జిల్లా కలెక్టరేటు వరకూ ర్యాలీ నిర్వహించి ప్రైయివేటు పాఠశాలల సమస్యలపై వినతిపత్రాలు అందచేయడం జరుగుతుందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. విద్యార్థి సంఘాలు, బయట వ్యక్తులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై దౌర్జన్యాలు చేస్తున్నారని వాటిని ఆరికట్టాలన్నారు. బుధవారం ఉదయం 9 గంటలకు దొరగారి చెరువు గాంధీజీ విగ్రహం నుంచి ఎంఈవో, ఎంపీడీవో కార్యాలయాలు వరకూ ర్యాలీ నిర్వహించి, వినతిపత్రాలు అందజేస్తామన్నారు.



ముద్రగడకు మద్దతుగా రోడ్లు శుభ్రపరుస్తున్న కాపులు

రోడ్లు శుభ్రంచేసిన కాపు నాయకులు

ఆకివీడు: కాపులను బీసీలో చేర్చాలని రాధా-రంగ మిత్రమండలి నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. ముద్రగడకు మద్దతుగా 28వ రోజు స్థానిక గ్రామచావిడి-రెడ్డి వీధుల్లో రాధా-రంగ మిత్ర మండలి ఆధ్వర్యంలో రోడ్లు శుభ్రపరచి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగు మాట్లాడుతూ కాపులకు రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న ముద్రగడకు కాపులంతా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కేశిరెడ్డి చిన్ని, అంజయ్, నిమ్మల ద్వారకా, గోపిశెట్టి ప్రసన్న, బండారు వెంకటరత్నం నాయుడు, చుండూరి బాబి, పుప్పాల టింకూ, రాము, నిమ్మల నాగేంద్ర, మణితేజ ఉన్నారు.

కాపు నాయకులు ఉద్యమంలో పాల్గొనాలి

కుప్పనపూడి (ఆకివీడు రూరల్): వనభోజనాలు సమయంలో స్టేజీల మీద ప్రసంగాలు ఇచ్చే కాపు సంఘం నాయకులు ఉద్యమానికి కలిసి రావడం లేదని ఆకివీడు మండలం కాపు సంఘం ఉపాధ్యక్షులు నంద్యాల సీతారామయ్య ఆరోపించారు. కాపులను బీసీల్లో చేర్చాలని చేస్తున్న ఉద్యమానికి కనీసం పరోక్షంగా కూడా మద్దతు ప్రకటించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా కాపు సంఘం నాయకులు పార్టీలకతీతంగా ముందుకు వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని కోరారు.

ఏఎస్ఆర్ నగర్ వాసులకు పట్టాలివ్వాలి : కేవీపీఎస్

పాలకోడేరు: పాలకోడేరు ఏఎస్ఆర్ నగర్ వాసులకు వెంటనే పట్టాలను మంజూరు చేయాలని కేవీపీఎస్ జిల్లా నాయకులు కారుమంచి క్రాంతిబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 1986 నుంచి ఆ ప్రాంతంలోనే నివాసం ఉంటున్న వీరికి ఇళ్ళస్థలాలు లేకపోవడంతో, కనీస మౌలిక సదుపాయాలు లేక ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఇళ్ళపట్టాలు ఇవ్వకుంటే ఉద్యమిస్తామని తెలిపారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
ఫంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

పూజలకు గణనాథులు సిద్ధం


విక్రయానికి సిద్ధంగా ఉన్న వినాయకుని విగ్రహాలు

దుంపగడప (ఆకివీడు రూరల్): వినాయక చవితి సందర్భంగా దుంపగడప గ్రామంలో ఉప్పుటేరు వంతెన సమీపంలో వినాయకుని విగ్రహాలు పూజలకు సిద్ధమయ్యాయి. పిన్నల నుంచి పెద్దల వరకు తమకు నచ్చిన సైజులో విగ్రహాలను ఏర్పాటు చేసి గణేష్ నవరాత్రులు నిర్వహిస్తారు. మంటపాలలో పెట్టేందుకు విగ్రహాలు అందంగా ముస్తాబై అమ్మకానికి సిద్దంగా ఉన్నాయి. నంది, ఎలుక, పులి, సింహం వాహనాలపై వినాయకుడు ఉన్నట్టు తయారు చేశారు. 3 అడుగుల నుండి 14 అడుగుల వరకు విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి.

ఆకర్షిస్తున్న విగ్రహాలు

ధరలు పెంచలేదన్న తయారీదారు

మట్టి విగ్రహాలు పంచుతామన్న దాత

గత ఏడాది ఉన్న ధరలకే అమ్ముతున్నామని, పెంచలేదని విగ్రహాల తయారి దారు తెలిపారు. ఎక్కడ చూసినా వినాయకుని విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఏపీజేఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరాజు సుమారు 500 మట్టి విగ్రహాలను తయారు చేయించి ఉచితంగా పంపిణీ చెయ్యబోతున్నట్టు తెలిపారు.

పారదర్శకంగా 'సోపానం' ఇంటర్వ్యూలు

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఝాన్సీరాణి


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ ఎం. ఝాన్సీరాణి తదితరులు

ఆకివీడు: స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు పారదర్శకంగా జరుగుతున్నాయని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ ఎం. ఝాన్సీరాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి మాట్లాడారు. ఈ ఏడాది ప్రత్యేక యాప్ ద్వారా పైలట్ ప్రాజెక్టు నిర్వహించామని అన్నారు. ఈ ఏడాది 9252 మందికి రుణాలు అందించాలని లక్ష్యమన్నారు. గత ఏడాది 6358 మందికి రుణాలు అందజేయగా ఇంకా 25 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వారికి కూడా ఈ ఏడాది ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాయిని శ్రీనాథ్, ఈవోపీఆర్డీ నరసింహరాజు, ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పులూరులో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన పిల్లలు.. / అధికారుల చొరవతో హాస్టల్‌కు


పిల్లలతో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు, ఐసీడీయస్ అధికారులు

ఉండి: ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలను హాస్టల్‌లో చేర్చేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. గ్రామానికి చెందిన ఏలూరి లావణ్య, ఝాన్సీ, దాస్‌లు తల్లిదండ్రులను కోల్పోయారు. దాంతో పెద్దకుమార్తె లావణ్యపై కుటుంబ భారం పడింది. ఆమె పనులకు వెళ్ళి చెల్లిని, తమ్ముడిని పోషిస్తూ చదివిస్తోంది. ఆర్థిక పరిస్థితులు బావుండక పోవడంతో చెల్లి ఝాన్సీ కూడా చదువును ఆపివేసింది. అయితే విద్యాశాఖాదికారులు ఝాన్సీని గుర్తించి 8వ తరగతిలో చేర్చారు. ఈ విషయమై పత్రికలలో వార్తలు రావడంతో అధికారులు దృష్టిపెట్టారు. ఎంపీపీ లక్ష్మీ, సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ రాంబాబు ఈ ముగ్గురు పిల్లలతో మాట్లాడారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ ఎస్. రాజ్యలక్ష్మీ, ఐసీడీయస్ ప్రాజెక్టు అధికారిణి సరస్వతి, సూపర్‌వైజర్ కరుణకుమారిలు మంగళవారం గ్రామానికి వెళ్ళి చిన్నారులతో మాట్లాడారు. తణుకు లోని బాలసదన్‌లో ఆడపిల్లలను, బాబుని హాస్టల్‌లో చేర్పించడానికి చర్యలు తీసుకున్నారు. దాంతో స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

దత్తత గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం


రేవు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్

ఉండి: దత్తత గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు సర్పంచ్, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు జుత్తిగ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఉండి మండలం మహదేవపట్నంలో పంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని దళితపేటలో ఉన్న మంచినీటి చెరువు పూడుకు పోయిందని దానిని ప్రత్యేకంగా తవ్వించి అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. చెరువులో మూడు పక్కలా ప్రజల సౌకర్యార్థం రేవులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చెరువులోని మట్టిని దళితపేటలో పల్లంగా వున్న ప్రాంతంలో వేసి మెరక చేయిస్తున్నట్టు తెలిపారు. అదే ప్రాంతంలో పార్కు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. దత్తత గ్రామంను నర్సాపురం ఎంపీ గోకరాజు గంగతాతరాజు దత్తత తీసుకుని ఎన్నో అభివృద్ధి పనులను చేయించారన్నారు. రెండో విడత సీసీ రోడ్ల నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శివరామరాజు గ్రామాభివృద్ధికి సహకరించారని తెలిపారు. అలాగే ఇంటింటికి తాగునీటి పైపులైన్ వేయించనున్నట్టు తెలిపారు. ఉప సర్పంచ్ నరసింహమూర్తి, సభ్యులు బర్రె విజయలక్ష్మీ వెంకన్న, ప్రేమ్ కుమార్, శ్రీను, పంచాయతీసభ్యులు పాల్గొన్నారు.


పాలకోడేరు సొసైటీ బ్యాంకు వద్ద తూర్పుగోదావరి జిల్లా నుంచి వచ్చిన ఎల్ఎస్‌సిఎస్, వల్లూరు పీఏసీఎస్ అధ్యక్షులు, రైతులు

పాలకోడేరు బ్యాంకు సందర్శన

పాలకోడేరు: రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ, వారి సూచనలు పాటిస్తూ ముందుకెళ్ళినప్పుడు ఏ బ్యాంకు అయినా అభివృద్ధి చెందుతుందని, తాము కూడా అదే చేశామని పాలకోడేరు సొసైటీ బ్యాంకు అధ్యక్షులు భూపతిరాజు సత్యనారాయణరాజు అన్నారు. పాలకోడేరులోని సొసైటీ బ్యాంకును తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఆయా సొసైటీల అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ బ్యాంకు అభివృద్ధిపై వారు సిబ్బందిని, బ్యాంకు అధ్యక్షుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణరాజు, భీమవరం డీఆర్ మురళీకృష్ణ, ఎస్‌డీఎల్‌సీవో సత్యనారాయణ, సీఈవో అప్పలరాజు తదితరులు పాలకోడేరు సహకార బ్యాంకు అభివృద్ధిపై వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉన్న తూర్పుగోదావరి జిల్లా నుంచి వచ్చిన అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.


మట్టితో వినాయకుని విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు

పర్యావరణానికి చేటు తేవద్దు

మట్టి వినాయకులను తయారుచేసిన విద్యార్థులు

సిద్ధాపురం (ఆకివీడు రూరల్): దేవుడి పేరుతో పర్యావరణానికి చేటు తేవద్దని సిద్ధాపురంలోని దామోదరం సంజీవయ్య జడ్పీ పాఠశాల విద్యార్థులు కోరారు. మంగళ వారం పాఠశాల వద్ద మట్టితో వినాయకుడి విగ్రహాలను తయారు చేశారు. వినాయక చవితికి మట్టి వినాయకుని విగ్రహాలకు మాత్రమే పూజ చేయాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో పర్యావరణానికి ముప్పు అన్నారు. మట్టి విగ్రహాలను పంచి పెడతామన్నారు. వీరికి ఉపాధ్యాయులు సహకారం అందించారు.

కోర్టుకు హాజరుకాని నిందితుడి అరెస్టు

ఉంగుటూరు: చేబ్రోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో 2014వ సంవత్సరం రోడ్డు ప్రమాదం కేసుకు సంబంధించి కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని మంగళవారం అరెస్ట్‌చేశారు. ఉండ్రాజవరం గ్రామానికి చెందిన నల్లిమధుబాబు కొంతకాలం నుంచి కోర్టుకు హాజరుకాకుండా గైర్హాజరయ్యాడు. దీంతో అతనిపై తాడేపల్లిగూడెం కోర్టు అరెస్ట్‌వారెంట్ జారీచేసింది. దీంతో చేబ్రోలు పోలీసులు వారెంట్‌ను అమలుచేసి కోర్టుకు హాజరుపరచగా తాడేపల్లిగూడెం మొదటి అదనపు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎన్.పద్మజ నిందితుడు మధుబాబుకు రిమాండ్ విధించినట్లు చేబ్రోలు యస్సై తాడి నాగవెంకట్రాజు తెలిపారు.

పల్లపు ప్రాంతాలు జలమయం

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేని వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మండలంలోని డెల్టా గ్రామాలతో పాటు ఉంగుటూరు, నారాయణపురం, చేబ్రోలు, కైకరం గ్రామాల్లోని పల్లపుప్రాంతాలు నీట మునిగాయి. కైకరం అల్లువారి వీధిలో సీసీ రహదారి ఎత్తుగా ఉండి గృహాలు పల్లంగా ఉండడంతో పలు ఇళ్ళలోకి నీరు ప్రవేశించింది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలు వదిలే సమయానికి వర్షం కురవడంతో విద్యార్థులు ఇంటికి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


కైకరంలో పడుతున్న భారీ వర్షం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మధుమేహ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు

గణపవరం: పేద ప్రజలకు లయన్స్‌క్లబ్ అందిస్తున్న వైద్యసదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కిలారి రవిబాబు కోరారు. సరిపల్లె లయన్స్ ఆడిటోరియంలో మంగళవారం ఉచిత మధుమేహ వ్యాధి శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ పి.సతీష్‌కుమార్ వర్మ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి కాకర్ల వినాయక్, నారాయణ శ్రీనివాస్, వంకాయల పంచముఖి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



పిల్లలకు రుబెల్లా వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలి

డాక్టర్ హరీష్, పీహెచ్‌సీ

"తట్టు, పొంగు వంటి ప్రాణాంతక వ్యాధులు దరిచేరకుండా రుబెల్లా వ్యాక్సిన్‌ను *15* సంవత్సరాల్లోపు వయస్సు వారు వేయించుకోవాలి. రుబెల్లావ్యాక్సిన్ ద్వారా దీర్ఘకాలికవ్యాధులు అరికట్టవచ్చు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నిర్మూలన కోసం కాచిచల్లార్చిన నీరు తాగాలి. దోమల నివారణకు పరిసరాల శుభ్రత పాటించాలి. నీరు నిల్వలేకుండా చూడాలి. ప్రతీ గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకోవాలి."

నిడమర్రు


వెండి పడగ అందిస్తున్న దాతలు

సుబ్రహ్మణ్య స్వామికి వెండి పడగ అందజేత

ఉంగుటూరు: కైకరంలో వల్లీదేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి భక్తులు 1200 గ్రాముల వెండి పడగను అందజేశారు. తణుకు పట్టణానికి చెందిన రమ్య డ్రెసెస్ అధినేత అప్పన రామనాథం రూ.50వేలు విలువైన ఈ వెండి పడగను ఆలయ కమిటీ సభ్యులు కోనా శ్రీనివాసరావు, మాతు కిషోర్, కైకరం ఉపసర్పంచ్ సీతారామ్‌కుమార్‌లకు అందజేశారు.


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మానవతా ఆవిర్భావ దినోత్సవం

నిడమర్రు: సామాజిక సేవా కార్యక్రమాల్లో మానవతా సభ్యులు ముందుండాలని మానవతా రీజియన్ ఛైర్మన్ సాగిరాజు జానకిరామరాజు పిలుపునిచ్చారు. మంగళవారం పెదనిండ్రకొలను ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మానవతా వ్యవస్థాపకదినోత్సవం సందర్భంగా రోగులకు దుప్పట్లు పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో మానవతా సభ్యులు కాకర్ల వినాయక్, పెరుమాళ్ళ ఆంజనేయులు, సంస్థ నిడమర్రు మండలాధ్యక్షులు గాజుల మురళీ పాల్గొన్నారు. తొలుత మానవతా సభ్యులు శాంతిర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రాథమికారోగ్యకేంద్రం వైద్యఅధికారి హరీష్, మానవతా అధ్యక్షులు గంటా అన్నవరం తదితరులు పాల్గొన్నారు.


బస్‌పాస్‌లను అందజేస్తున్న నోచర్ల శ్రీనివాసరావు

బస్ పాస్‌లు పంపిణీ

భీమడోలు : దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు ఆర్టీసీ అందజేస్తున్న బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నోచర్ల శ్రీనివాసరావు అన్నారు. పూళ్ళ గ్రామంలో మంగళవారం ఆర్‌టిసి ఉచిత బప్‌పాస్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 60 మంది వికలాంగులకు 10 మందికి వనితాకార్డులను అందజేశారు..

బ్యాంకులు మూత

గణపవరం: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బ్యాకులన్నీ మూతపడ్డాయి. మంగళవారం గణపవరంలోని ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులన్నీ మూసివేసి ఉద్యోగులంతా సమ్మెలో పాల్గొన్నారు. దీనివల్ల లావాదేవీలు స్తంభించాయి. ఆక్వా, ధాన్యం రంగాలకు గణపవరం ప్రాంతం మంచి గుర్తింపు ఉంది. దీనివల్ల పెద్దఎత్తున లావాదేవీలు నిలిచిపోవడంతో వ్యాపారులు,వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


సభలో మాట్లాడుతున్న వాసుబాబు

నవరత్నాలపై ప్రజలకు వివరించాలి

వైసీపీ కన్వీనర్ వాసుబాబు

గణపవరం: ఆంధ్రప్రదేశ్ ప్రజల ఉజ్వల భవిష్యత్‌కు వైసీపీ రూపొందించిన నవరత్నాల పథకం దోహదపడుతుందని ఉంగుటూరు నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ పుప్పాల వాసుబాబు అన్నారు. మండలంలోని వెలగపల్లిలోని రామరాజ కళ్యాణమండపంలో గణపవరం, నిడమర్రు మండలాల వైసీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం రాత్రి జరిగింది. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి రూపొందించిన 9 నవరత్నాల పథకాలు రాష్ట్ర ప్రజల సౌభాగ్యానికి, సంక్షేమానికి ఉపయోగపడతాయని వాసుబాబు అన్నారు. ఈ పథకాలను కార్యకర్తలంతా ఇంటింటికి పర్యటించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపవరం, నిడమర్రు మండలాల వైసీపీ అధ్యక్షులు దండు రామకృష్ణంరాజు (రాము), సంకు సత్యకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

26న గాలికుంటు వ్యాధికి టీకాలు

ఉంగుటూరు: ఉంగుటూరు మండలం బొమ్మిడి పశువైద్యశాల ఆధ్వర్యంలో గ్రామాల్లోని పశువులకు ఈనెల 26న గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయనున్నట్లు బొమ్మిడి జూనియర్ వెటర్నరీ అధికారి మల్లిపూడి చిన్నబాబురావు తెలిపారు. సీజనల్‌వ్యాధుల నివారణలో భాగంగా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు సహకరించాలని కోరారు.

ఉత్సవ కమిటీలతో ఎస్‌ఐ సమావేశం

ఉంగుటూరు: చేబ్రోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో వినాయకచవితి ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి అనుమతులు తీసుకోవడంతో పాటు చట్టప్రకారం నడుచుకోవాలని చేబ్రోలు యస్సై తాడినాగవెంకట్రాజు అన్నారు. మంగళవారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని వినాయకచవితి కమిటీ సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టప్రకారం మైక్ శబ్ధాలు లేకుండా చూడాలని, ఉత్సవాల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.


దరఖాస్తుదారులతో స్క్రీనింగ్ కమిటీ సభ్యులు

ప్రారంభమైన సోపానం ఇంటర్వ్యూలు

భీమడోలు : భీమడోలు మండలంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధి సోపానం రుణాలకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉదయం పోలసానిపల్లి, సూరప్పగూడెం గ్రామాలకు, మధ్యాహ్నం గుండుగొలను గ్రామానికి చెందిన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు జరిగాయి. కార్యక్రమంలో స్క్రీనింగ్ సభ్యులు ఎంపీపీ రామతులసమ్మ, జడ్పీటీసీ పెద్దిరాజు, ఏఎంసీ ఛైర్మన్ పుల్లయ్యానాయుడు, ఎంపీడీవో విజయలక్ష్మి, ఇవోఆర్‌డి భీమేష్, పాల్గొన్నారు.


ఎలుకల మందు పంపిణీ చేస్తున్న ఏవో పార్ధసారథి

రైతులు ఎలుకలు నిర్మూలించాలి

గణపవరం: ప్రభుత్వం అందిస్తున్న ఎలుకల ఎరను రైతులంతా సామూహికంగా వినియోగించుకుంటే మంచి ఫలితాలు దక్కుతాయని వ్యవసాయశాఖాధికారి కానూరి పార్ధసారథి అన్నారు. మంగళవారం ముప్పర్తిపాడులో ఎలుకల మందును పంపిణీ చేశారు. రైతులంతా ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఎరను తీసుకుని వరిచేలల్లో గట్లపై ఉన్న బొరియల్లో పెట్టి ఎలుకలు నిర్మూలించాలన్నారు.

నిడమర్రు: బ్రోమోడయోలిన్ మాత్రల ద్వారా రైతులంతా ఎలుకల నిర్మూలను సమర్ధవంతంగా నిర్వహించాలని తాడేపల్లిగూడెం వ్యవసాయశాఖ ఏడీ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం అడవికొలను గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన సందర్భంగా బ్రోమోడయోలిన్ మందు పంపిణీ చేశారు. చంద్రన్న వ్యవసాయక్షేత్రాలకు ఎంపికైన అడవికొలను, ఎనికేపల్లి,చానమిల్లి గ్రామాలను అధికారులు పరిశీలించారు.


మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాల వేస్తున్న చిరంజీవి అభిమానులు

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

భీమడోలు : మెగాస్టార్ జన్మదిన వేడుకలు భీమడోలు గ్రామంలో జరిగాయి. చిరంజీవి అభిమానులు గ్రామంలోని ఆరోగ్యమాత జనరల్ ఆసుపత్రి సమీపంలో ఉన్న మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిరంజీవి జన్మదిన కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం స్థానిక వైద్యకేంద్రంలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిరంజీవి అభిమానసంఘం అధ్యక్షులు యెగ్గిన కమలాకర్, పసుపులేటి సత్యనారాయణ, రామకుర్తి నాగేశ్వరరావు, సవలం నాని, దౌలూరి సుబ్బారావు, రంగా, ఈతకోట బాబి, ఆర్.పోసియ్య, పెద్దిరాజు, తాటిమళ్ళ రామ్మూర్తి పాల్గొన్నారు.

గొల్లగూడెంలో చంద్రన్న క్షేత్రం

ఉంగుటూరు: గొల్లగూడెం గ్రామంలో చంద్రన్నక్షేత్ర పరిశీలన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయఅధికారి ఆర్‌ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని గొల్లగూడెం, ఉప్పాకపాడు,రావులపర్రు గ్రామాల్లో ఒక్కొక్క గ్రామంలో పది హెక్టార్లు చొప్పున ఈ చంద్రన్న క్షేత్రం ఎంపికైందన్నారు. ఎంపికైన రైతులకు నూరుశాతం రాయితీపై జింక్‌సల్ఫేట్‌ను అందజేశామన్నారు. అలాగే ఆయా క్షేత్రాలకు సంబంధించి భూసార పరీక్షల పంట ప్రకారం ఎరువులు,పురుగుమందుల వాడకం తగ్గించేందుకు పంట సస్యరక్షణ సంబంధించి సూచనలు అందజేస్తున్నామన్నారు. పాము పొడ తెగులు రాకుండా నివారణ కోసం పలు సూచనలు ఇచ్చామని ఆయన తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :	
మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	నేనే రాజు నేనే మంత్రి
భీమడోలు :	
శ్రీనివాస	జయ జానకి నాయక